మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :192 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 14-10-2026 పేజీలు 15 వేల 5/-

ఆమ్రపాలి క్యాడర్ వివాదంపై

విచారణ పూర్తి

తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు



హైద్రాబాద్, అక్టోబర్ 13 :మీడియా టుడే

సీనియర్ ఐఏఎస్ కాట ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపు వివాదంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఉమ్మడి ఏపీ విభజన నేపథ్యంలో తలెత్తిన ఈ క్యాడర్ వివాదానికి సంబంధించిన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. తనను తెలంగాణ క్యాడర్‌కే కేటాయించాలంటూ ఆమ్రపాలి గతంలో క్యాట్‌ను ఆశ్రయించగా, ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే, క్యాట్ ఇచ్చిన ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డీవోపీటీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. క్యాట్ ఆదేశాలపై గతంలో స్టే విధించింది. స్టేను ఎత్తివేయాలన్న ఆమ్రపాలి పిటిషన్‌పై.. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ భట్టాచార్య, జస్టిస్ రేణుక ధర్మాసనం తాజాగా తీర్పును రిజర్వు చేసింది.

ప్రజాస్వామ్యానికి భారత్ మాతృభూమి!

ప్రభుత్వం తన అధికారాన్ని ఎలా వినియోగిస్తోందన్నది అత్యంత కీలకం

ప్రపంచస్థాయి ఆర్థిక శక్తిగా దేశం మారుతోంది

ఎవరికీ నష్టం కలిగించకుండా ఎదుగుతున్నాం

ప్రమాదంలో ప్రపంచీకరణ: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్టోబరు 13: మీడియా టుడే

ప్రజాస్వామ్యానికి.. భారత్ మాతృభూమి వంటిదని, ఏ విషయంపైనైనా దేశ ప్రజలు స్వేచ్ఛగా చర్చిస్తారని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ దాని లక్ష్యం.. పౌరులను వ్యవస్థలపై ఆధారపడేలా చేయడం కాదని తెలిపారు. బ్లూంబర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్ సదస్సులో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "దేశంలో 100కు పైగా భాషలు మాట్లాడేవారు ఉన్నారు. సుమారు 80 వేల రిజిస్టర్డ్ వార్తా పత్రికలు, పబ్లికేషన్లు ఉన్నాయి. వెయ్యికిపైగా శాటిలైట్ టెలివిజన్ చానెళ్లు కూడా ఉన్నాయి. ఇదొక్కటే కాదు.. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో 50 కోట్ల మంది యూట్యూబ్ వినియోగదారులు, మరో 50 కోట్ల మంది ఇన్‌స్టా వినియోగదారులు ఉన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పేందుకు, చర్చించేందుకు డిజిటల్ వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి." అని పేర్కొన్నారు. జ్ఞానం, సంపద, అధికారం ఎవరి వద్ద ఉన్నా.. వాటిని ఎలా వినియోగిస్తారన్నది అత్యంత కీలకమని, అదే నిజమైన విలువలను ప్రభోధిస్తుందని వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన నిరసనలపై పోలీసులు ఉక్కుపాదం మోపిన మరుసటి రోజు ప్రధాని 'స్వేచ్ఛ' వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నిరసనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరు అంతర్జాతీయ మీడియాలో హెడ్‌లైన్స్‌లో వచ్చింది. సుప్రీంకోర్టు న్యాయవాదులు, జర్నలిస్టులు, ఐక్యరాజ్యసమితి సైతం పోలీసుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రపంచస్థాయి ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని, ఈ క్రమంలో ఎవరికీ నష్టం కలిగించకుండా ప్రపంచ దేశాలతో కలిసి పనిచేస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఇతర దేశాలకు నష్టం కలిగించకుండా, అవి కూడా అభివృద్ధి చెందాలని కోరుకునే దేశంగా భారత్ ఉందన్నారు. "ప్రపంచం కోసం.. ప్రపంచంతో కలిసి ఎదుగుతాం" అని ప్రధాని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న కొన్ని పరిస్థితులు ప్రపంచీకరణను ప్రమాదంలోకి నెడుతున్నాయని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది.. ప్రపంచ దేశాలను వ్యూహాత్మక బలహీనతకు గురి చేస్తోందని హెచ్చరించారు. "సరఫరా వ్యవస్థలు, ఇంధనం,



కీలక ఖనిజాలు, చెల్లింపుల వ్యవస్థ, సాంకేతికత వంటివి భౌగోళిక రాజకీయ ఒత్తిడి సాధనాలుగా మారుతున్నాయి. ఇది ప్రపంచీకరణను, ఆయా దేశాలను వ్యూహాత్మక బలహీనతలకు గురిచేస్తోంది. ఒకప్పుడు ప్రపంచ దేశాలను కలిపిన అంశాలనే.. ఇప్పుడు ఆయుధాలుగా మారుస్తున్నారు." అని ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళా జర్నలిస్టును

రాహుల్ తోసేశారు

ప్రతిపక్షాల ర్యాలీలో గర్భిణినినెట్టివేయడంతో ఆమె కింద పడ్డారు

ఇదేనా మహిళలపై మీ గౌరవం?: బీజేపీ



న్యూఢిల్లీ, అక్టోబరు 13: మీడియా టుడే

ఢిల్లీలో సోమవారం సుప్రీంకోర్టుకు ప్రతిపక్షాల మార్చ్ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గర్భిణి అయిన ఓ మహిళా జర్నలిస్టును తోసివేశారని, ఆమె పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారని బీజేపీ మంగళవారం ఆరోపించింది. రాహుల్ ఆ మహిళా జర్నలిస్టును నెట్టడంతో కింద పడ్డారని ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి అన్నారు. ఆమెకు గాయాలయ్యాయి. మహిళా హక్కులు, గౌరవం గురించి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి ఇదేనా అని బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ తనను నెట్టివేశారని పన్ ఇండియా అనే న్యూస్ వెబ్‌సైట్‌లో పనిచేసే జర్నలిస్టు రిచా పరాశర్ చెప్పిన వీడియో వైరల్‌గా మారింది. రాహుల్‌ను తాను ఏ ప్రశ్నలూ అడగలేదని, తనను నెట్టివేయడంతో మెట్లపై నుంచి కింద పడిపోయానని ఆమె ఆరోపించారు. ఈ క్రమంలో తన కెమెరా పర్సన్ కూడా తనపై పడ్డారని, తాను నేలపై బోర్లా పడ్డానని, తన పొట్టకు చేతులను అడ్డుగా పెట్టుకొని బిడ్డను కాపాడుకున్నానని పేర్కొన్నారు. మరోవైపు, 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో కర్ణాటక సీఎం శివకుమార్ చొక్కా పట్టుకుని రాహుల్ గాంధీ వెనక్కి లాగిన వీడియో వైరల్ అయింది. "ఇది 7కోట్లమంది కన్నడిగులకు జరిగిన అవమానం" అని బీజేపీ 'ఎక్స్'లో ఆగ్రహం వ్యక్తం చేసింది.

నీటిని పొదుపుగా వినియోగించండి: సీఎస్



హైదరాబాద్, అక్టోబరు 13 మీడియా టుడే

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా హైదరాబాద్ కోర్ ఏరియాలో ముందస్తు చర్యలు చేపట్టామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ... ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధుల్లో తాగునీటి సరఫరా సన్నద్ధతపై మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో రిజర్వాయర్లలో నీటి లభ్యత తగ్గినప్పటికీ... అందుబాటులోని నీటి వనరులను సమర్థంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నదుల నుంచి ప్రస్తుతం 560 ఎంజీడీల నీటి లభ్యత ఉందని వివరించారు.

రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు!

జనాభా పెరిగినా పరిమితి తప్పదు: కర్ణాటక హైకోర్టు



బెంగళూరు, అక్టోబరు 13: మీడియా టుడే

ఎస్సీ, ఎస్టీ సహా అన్ని వర్గాల రిజర్వేషన్లు 50శాతానికి మించరాదని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. రిజర్వేషన్లను 56 శాతానికి పెంచుతూ 2023 నాటి ప్రభుత్వం తెచ్చిన 'కర్ణాటక ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్' చట్టాన్ని రద్దుచేసింది. ఆ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. రాష్ట్ర విద్యాసంస్థల్లో సీట్లు, ఉద్యోగాల విషయంలో ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 17 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్లను 3 శాతం నుంచి 7 శాతానికి పెంచుతూ 2023, జనవరి 12న అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం చట్టం చేసింది. ఈ మేరకు రిజర్వేషన్లను 50 నుంచి 56 శాతానికి పెంచుతూ గెజిట్ జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ అంబేద్కర్ ఎస్సీ కులాల సమాఖ్య అధ్యక్షుడు మహేంద్రకుమార్ సహా పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లన్నింటికీ కలిపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ కేఎస్ హేమలేఖతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. సుప్రీంకోర్టులో ఇంద్రా సాహ్నీ, ఎం. నాగరాజ్ కేసు తీర్పులను హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తాత్కాలిక మార్గదర్శకం కాదని, సమానత్వాన్ని కాపాడేందుకు పెట్టిన కీలక నిబంధన అని ధర్మాసనం పేర్కొంది. రిజర్వేషన్ అనేది వెనుకబడిన కులాల అభ్యున్నతికి మార్గదర్శకం కావాలని, కానీ ఇది 50 శాతానికి మించితే సాధారణవర్గాల అభ్యర్థుల పట్ల తారతమ్యం చూపినట్లు అవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఇండియా కూటమి నేతలపై

నాలుగు ఎఫ్ఐఆర్‌లు



న్యూఢిల్లీ, అక్టోబరు 13 :

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమా ర్ రాజీనామా కోరుతూ ఇండియా కూటమి నేతలు సోమవారం ఢిల్లీలో చేపట్టిన నిరసన ప్రదర్శనలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు సోమవారం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఢిల్లీలోని కనాట్ ప్లేస్, సుప్రీంకోర్టుల పరిసరాల్లో బీఎన్ఎస్ సెక్షన్ 163 కింద విధించిన నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఈ కేసులు నమోదు చేశారు. వీటిని ఉల్లంఘించినందుకు తిలక్ మార్గ్ పోలీసుస్టేషన్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు, మందిర్ మార్గ్, బరకాంబ రోడ్డు పోలీసుస్టేషన్లలో ఒక్కో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

హైదరాబాద్‌లో కొత్తగా

70వేల మంది ఓటర్లు!

ఓటర్ నమోదుకు 2.18 లక్షల దరఖాస్తులు

వాటిల్లో 70 వేలు ఆమోదం, 14,267 తిరస్కరణ



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 మీడియా టుడే

హైదరాబాద్‌లో మరో 70 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా 70 వేల ఫారం-6 దరఖాస్తులను అధికారులు ఆమోదించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటరు నమోదుకు మొత్తం 2.18 లక్షల ఫారం-6 దరఖాస్తులు జీహెచ్ఎంసీకి అందాయి. ఇందులో అత్యధికంగా బహదూర్‌పురా నియోజకవర్గం నుంచి 33,026, అత్యల్పంగా సనత్‌నగర్‌లో 5,781 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం దరఖాస్తుల్లో 70వేలు ఆమోదం పొందగా, 1.33 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 14,267 దరఖాస్తులను తిరస్కరించారు. ప్రవాస భారతీయ ఓటర్లకు సంబంధించి 4,589 దరఖాస్తులు రాగా 529 అమోదించారు. ఇక, చిరునామా మార్పు/సవరణ కోసం 1.62 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటిల్లో 1.19 లక్షలు ఆమోదించామని, 17,986 దరఖాస్తులను తిరస్కరించామని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వివరించారు. ముసాయిదా జాబితా ప్రకారం 27.95 లక్షల మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 12.54 లక్షల మందికి నో మ్యాపింగ్, ఎనామలిస్ పేరిట నోటిసులిచ్చారు. వీరిలో 11.01 లక్షల మంది విచారణ (హియరింగ్)కు హాజరైనట్లు తెలిపారు. 1.39 లక్షల ఓటర్ల విచారణ పెండింగ్‌లో ఉందన్నారు. సర్ షెడ్యూల్ ప్రకారం ఓటరు తుది జాబితా నవంబరు 9న ప్రకటించనున్నారు.

దసరాకు 7వేల ప్రత్యేక బస్సులు

రంగారెడ్డి రీజియన్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి



హైదరాబాద్ సిటీ: మీడియా టుడే

బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు రంగారెడ్డి రీజియన్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. దసరా ప్రత్యేక ఆపరేషన్లపై ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పారిశుధ్యంపై మంగళవారం మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. అక్టోబరు 9 నుంచి 20 వరకు 7 వేల ప్రత్యేక బస్సులు నడిపేలా ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు. గ్రేటర్ నుంచి ఏపీ, తెలంగాణ జిల్లాలకు అక్టోబరు 16న 1,354, 17న 1,211 బస్సులు నడుపనున్నట్లు తెలిపారు. ప్రధాన ట్రాఫిక్ కూడళ్లు, ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, బస్‌స్టేషన్ల వద్ద పోలీస్ సిబ్బందిని, షీటీమ్స్‌ను అదనంగా నియమించాలని పోలీస్‌శాఖను కోరారు. ఎంజీబీఎస్ పరిసరాల్లో దోమలనివారణకు ఫాగింగ్ యంత్రాలతో చర్యలు చేపట్టాలని, వీధి కుక్కల సమస్యను నియంత్రించాలని సూచించారు. ప్రయాణికులను తరలించే వైట్ నంబర్ ప్లేట్ కార్లను అరికటేకట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డీటీసీ సదానందంను కోరారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, డీటీసీ సదానందం, సికింద్రాబాద్ జోన్ ఏసీపీ శ్రీనివాస్, చార్మినార్ ఏసీపీ లక్ష్మణ్, ట్రాఫిక్ సీఐలు పాల్గొన్నారు.

పదవులు, పురస్కారాలతో

తాయిలాలు!

కాంగ్రెస్ తీరుపై గోయల్ ధ్వజం

న్యూఢిల్లీ, అక్టోబరు 13: మీడియా టుడే

ఎన్నికల సంఘం(ఈసీ) విశ్వసనీయతపై ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తుతున్న కాంగ్రెస్ పార్టీ.. గతంలో వ్యవహరించిన తీరును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఎండగట్టారు. ఈసీపై విమర్శలు చేసే ముందు ఆ పార్టీ తన గత చరిత్రను పరిశీలించుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నికల సంఘంలో కీలక పదవులు నిర్వహించిన వారికి రాజకీయ అవకాశాలు, ప్రభుత్వ పదవులు, పురస్కారాలు ఇచ్చారని ఆరోపించారు. ఓ మాజీ సీఈసీకి పద్మ విభూషణ్ పురస్కారాన్ని కూడా ఇచ్చారని ప్రస్తావించారు. 1990-1996 వరకు సీఈసీగా పనిచేసిన టీఎన్ శేషన్‌కు కాంగ్రెస్ పార్టీ 1999 లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లోని గాంధీనగర్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో ఆయన ఆడ్వాణీ చేతిలో ఓటమి పాలయ్యారు. మాజీ సీఈసీ ఎంఎస్ గిల్ వ్యవహారంపైనా గోయల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఈసీగా ఉన్న సమయంలోనే గిల్‌కు పద్మ విభూషణ్ పురస్కారం ఇచ్చారని.. అది కాంగ్రెస్ పట్ల ఆయన విధేయతకు దక్కిన ప్రతిఫలమని ఆరోపించారు. అనంతరం గిల్ కాంగట?ప్రలో చేరి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పనిచేసిన వారికి ఆ తర్వాత రాజకీయ ప్రయోజనాలు కల్పించడం ద్వారా ఎన్నికల సంఘం స్వతంత్రతపై సందేహాలు తలెత్తే పరిస్థితి ఏర్పడిందని గోయల్ పేర్కొన్నారు. మరో మాజీ సీఈసీ ఆర్‌కే ద్వివేదీకి పదవీ విరమణ చేసిన రెండు నెలలకే గుజరాత్ గవర్నర్ పదవి దక్కిందని గుర్తుచేశారు. మరో మాజీ సీఈసీ నవీన్ చావ్లా నియామకాన్ని కూడా గోయల్ ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్‌గా ఉన్న నవీన్ చావ్లాను తొలగించాలని అప్పటి సీఈసీ గోపాలస్వామి సిఫారసు చేస్తే.. నాటి కాంగ్రెస్ సర్కారు ఆయన్ను ఏకంగా సీఈసీని చేసిందని విమర్శించారు. కేరళ ప్రధాన ఎన్నికల అధికారి రత్నా కేల్కర్ ఉదంతాన్ని సైతం



గోయల్ ప్రస్తావించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే అక్కడి సీఎం ఆయన్ను ప్రధాన సలహాదారుగా నియమించారని పేర్కొన్నారు. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో గోయల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

విపక్షాల ఆందోళనల పట్ల

ఢిల్లీ పోలీస్ తీరు భేష్

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13 : మీడియా టుడే



కాంగ్రెస్ వైఖరికి భిన్నమైన స్వరం వినిపించే ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ 'జంతర్‌మంతర్' ఆందోళనల విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియను నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇవ్వాలంటూ సోమవారం సుప్రీంకోర్టు వరకు కాంగ్రెస్ నాయకత్వం తీసిన భారీ ర్యాలీ విషయంలో ఢిల్లీ పోలీసులు, కేంద్ర ప్రభుత్వం పూర్తి పరిపక్వతతో వ్యవహరించిందంటూ శశిథరూర్ కొనియాడారు. 'జంతర్ మంతర్' ఆందోళనల విషయంలో గతంలో చేసినట్టు, కాంగ్రెస్ ప్రదర్శన మీదకు పోలీసులను ప్రయోగించకుండా కేంద్ర ప్రభుత్వం మంచి పని చేసిందన్నారు. "సర్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో తీసిన ర్యాలీకి గొప్ప మద్దతు లభించిందని కాంగ్రెస్ నాయకత్వం భావించింది. అది నిజం. కాంగ్రెస్ మద్దతుదారులతోపాటు సామాన్య ప్రజలు కూడా పెద్దఎత్తున ఆ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రదర్శన ఆసాంతం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. అదే సమయంలో అంతమంది రోడ్ల మీదకు వచ్చినప్పుడు పోలీసులు అడ్డగించి, లాఠీలకు పని చెబుతారేమోననే భయాందోళనలు కూడా మరోవైపు నెలకొన్నాయి. క్రాకోచ్‌లు, ఇతరుల పట్ల శనివారం, ఆదివారం పోలీసుల అదే పని చేశారు. అయితే, దానికి భిన్నంగా పోలీసులు, కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడంతో ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది." అని థరూర్ తెలిపారు.

మీడియా టుడే
బుధవారం, అక్టోబర్ 14 2026

జర్నలిస్టులు, స్ట్రింగర్లు, యూట్యూబర్లు, ఎమ్మెల్యేల వ్యక్తిగత ఫొటోగ్రాఫర్లకు

ప్రభుత్వ భూముల కేటాయింపులపై రాష్ట్రవ్యాప్త విచారణ జరపాలి

- న్యాయవాది వి. రవికృష్ణ - సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర విచారణ జరపాలి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 13: గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరిగిన ఇళ్ల స్థలాల కేటాయి ంపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి -- సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన పత్రాల్లో ఎమ్మెల్యేల సిఫార్సులతో స్థలాల పంపిణీ జరిగినట్లు వెల్లడి.తెలంగాణలో గత టీఆర్ఎస్/బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జర్నలిస్టులు, స్ట్రింగర్లు, యూట్యూబర్లు, స్థానిక ఎమ్మెల్యేల వ్యక్తిగత ఫొటోగ్రాఫర్లు, ఇతర మీడియా సంబంధిత వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులకు విలువైన ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాల పేరుతో కేటాయించిన వ్యవహారంపై రాష్ట్రవ్యాప్తంగా స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించాలని న్యాయవాది, సామాజిక కార్యకర్త వి. రవికృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జర్నలిస్టుల సంఘాలు ఉచిత ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న డిమాండ్లపై స్పందిస్తూ, సమాజంలోని ఇతర వర్గాల కంటే జర్నలిస్టులకు మాత్రమే ప్రభుత్వ భూముల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

"జర్నలిస్టులకే ఎందుకు?

పారిశుద్ధ్య కార్మికులకు ఎందుకు ఇవ్వరు? నర్సులకు ఎందుకు ఇవ్వరు? వీధి వ్యాపారులకు, వాచ్‌మెన్లకు, భవన నిర్మాణ కార్మికులకు, రోజువారీ కూలీలకు, నిరాశ్రయులకు ఎందుకు ఇవ్వరు? సమాజానికి వారి సేవలు తక్కువా? వారి కష్టాలు తక్కువా?" అని ప్రశ్నించారు.

ఇది కేవలం పటాన్‌చెరు నియోజకవర్గానికి పరిమితమైన వ్యవహారం కాదు

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సుల ఆధారంగా ఎంపిక చేసిన మీడియా వ్యక్తులకు, వారి భార్యలు లేదా కుటుంబ సభ్యుల పేర్లపై ప్రభుత్వ భూములు కేటాయించినట్లు తనకు ఫిర్యాదులు, సమాచారం అందాయని రవికృష్ణ పేర్కొన్నారు.కొంతమంది లబ్ధిదారులకు పదేళ్ల కాలంలో మూడు పర్యాయాల వరకు స్థలాలు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయని, ఇప్పటికే ఇళ్లు లేదా స్థలాలు కలిగినవారికి కూడా భూములు కేటాయించారా అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యేల అక్రమ కార్యకలాపాలు, అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగం వంటి అంశాలపై ప్రతికూల వార్తలు ప్రచురించకుండా ఉండేందుకు ప్రభుత్వ భూములను ప్రలోభాలుగా ఉపయోగించారనే తీవ్రమైన అనుమానాలను తాను గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు."ప్రజల ఆస్తులైన ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులకు అనుకూలంగా వార్తలు రాయించుకోవడానికి లేదా ప్రతికూల వార్తలు రాకుండా అడ్డుకోవడానికి ఉపయోగించినట్లు తేలితే, అది కేవలం భూ కేటాయింపుల అక్రమాలకు మాత్రమే పరిమితం కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, పత్రికా స్వేచ్ఛకు, ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతకు సంబంధించిన తీవ్రమైన అంశం అవుతుంది" అని పేర్కొన్నారు.అయితే ఈ ఆరోపణల నిజానిజాలను స్వతంత్ర విచారణ ద్వారా నిర్ధారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

ఆర్టీఐ పత్రాల్లో వెల్లడైన కీలక విషయాలు

సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన ప్రభుత్వ పత్రాలను ప్రస్తావిస్తూ, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు తహసీల్దార్ లేఖ నం. ఇ/583/2023, తేదీ 22-09-2023లో నమోదైన వివరాలను రవికృష్ణ వెల్లడించారు.

ఆ పత్రాల ప్రకారం:

(1): పటాన్‌చెరు మండలం పోచారం గ్రామం సర్వే నం. 62/పార్ట్‌లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని జర్నలిస్టులు, రిపోర్టర్లకు ఇళ్ల స్థలాలుగా కేటాయించేందుకు గుర్తించారు.(2): ఒక్కొక్కటి 120 చదరపు గజాల చొప్పున 45 ప్లాట్లతో లేఅవుట్ రూపొందించారు.(3): స్థానిక ఎమ్మెల్యే 14-09-2023న 34 మంది జర్నలిస్టులు, రిపోర్టర్ల జాబితాను సిఫార్సు చేసినట్లు తహసీల్దార్ నివేదికలో పేర్కొన్నారు.(4): జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి నుంచి టెలిఫోన్ ద్వారా ఆదేశాలు అందినట్లు సంబంధిత నివేదికలో నమోదైంది.(5): జర్నలిస్టులు, రిపోర్టర్ల భార్యల పేర్లపై పట్టాలు సిద్ధం చేసి, 21-09-2023న స్థానిక ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.(6): అనంతరం ఆ కేటాయింపులను ఆమోదించాలని, లేఅవుట్‌కు అనుమతి ఇవ్వాలని తహసీల్దార్ జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు రికార్డుల్లో ఉంది."ముందుగా చట్టబద్ధమైన అనుమతులు తీసుకుని పట్టాలు పంపిణీ చేశారా? లేక ముందుగా పంపిణీ చేసి తరువాత ఆమోదం కోరారా? కేవలం ఎమ్మెల్యే సిఫార్సు ఆధారంగా ప్రభుత్వ భూములను కేటాయించడానికి ఏ చట్టం, ఏ జీవో అనుమతించింది?" అని రవికృష్ణ ప్రశ్నించారు. అదేవిధంగా అమీన్‌పూర్ గ్రామం సర్వే నం. 462లో జరిగిన ఇళ్ల స్థలాల కేటాయింపులకు సంబంధించిన పత్రాలు, 65 మంది ప్రెస్ రిపోర్టర్లకు సంబంధించిన పట్టాల పంపిణీ వివరాలు కూడా తన వద్ద ఉన్నాయని, వాటినీ విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు.

ఏ జీవో ప్రకారం ఈ కేటాయింపులు జరిగాయి

ప్రభుత్వ భూములను కేటాయించడానికి కేవలం స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు సరిపోతుందా అని రవికృష్ణ ప్రశ్నించారు."ప్రభుత్వ భూమి అనేది ఎమ్మెల్యే వ్యక్తిగత ఆస్తి కాదు. ప్రజలకు చెందిన ఆస్తి. దానిని కేటాయించాలంటే చట్టబద్ధమైన అధికారం, ప్రభుత్వ ఉత్తర్వులు, స్పష్టమైన అర్హత ప్రమాణాలు, పారదర్శకమైన ఎంపిక విధానం తప్పనిసరి. రాజకీయ సిఫార్సు చట్టానికి ప్రత్యామ్నాయం కాలేదు" అని పేర్కొన్నారు.ఈ కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం అమలు చేసిన జీవోలు, మార్గదర్శకాలు, అనుమతి ఉత్తర్వులు, లబ్ధిదారుల ఎంపిక ప్రమాణాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన భూమిలేని నిరుపేదల అర్హత ప్రమాణాలను నిజంగా పరిశీలించారా? లబ్ధిదారులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఇప్పటికే ఇళ్లు, స్థలాలు ఉన్నాయా? గతంలో ప్రభుత్వ భూములు పొందారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలన్నారు.

2024లోనే ప్రభుత్వానికి ఫిర్యాదులు

ఈ వ్యవహారంపై తాను 2024 జూన్ 3, సెప్టెంబర్ 15, అక్టోబర్ 5 తేదీల్లో ఎన్నికల సంఘం, ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ, అవినీతి నిరోధక శాఖ తదితర అధికారులకు ఫిర్యాదులు, ఆధార పత్రాలు పంపించినట్లు రవికృష్ణ తెలిపారు.కొంతమంది లబ్ధిదారులు ఒకటి కంటే ఎక్కువసార్లు స్థలాలు పొందారనే ఆరోపణలు, అనర్హులకు కేటాయింపులు జరిగాయనే అనుమానాలు, కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించి మూడో వ్యక్తులకు విక్రయించారనే ఆరోపణలను కూడా ఆ ఫిర్యాదుల్లో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు."రెండేళ్ల క్రితమే ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పుడు ప్రభుత్వం ఏం చేసింది? ఎవరిపై విచారణ జరిపింది? ఎంత ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది? బాధ్యులైన అధికారులపై ఏ చర్యలు తీసుకుంది?" అని ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకోవాలి

Government of Telangana v. Rao V.B.J. Chelikani కేసులో గౌరవ సుప్రీంకోర్టు 25 నవంబర్ 2024న ఇచ్చిన తీర్పును రవికృష్ణ ప్రస్తావించారు.ఆ కేసులో ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, ప్రభుత్వ అధికారులు, జర్నలిస్టులు తదితర వర్గాలకు తక్కువ ప్రాథమిక ధరలకు ప్రభుత్వ భూముల ప్రత్యేక కేటాయింపులకు సంబంధించిన నిర్దిష్ట ప్రభుత్వ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వం సూత్రానికి విరుద్ధమని నిర్ధారించిందని తెలిపారు.అలాగే జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్లను 21 ఏప్రిల్ 2026న సుప్రీంకోర్టు తిరస్కరించిన విషయాన్ని ప్రస్తావించారు.అయితే 2023లో జరిగిన ప్రతి కేటాయింపు ఈ తీర్పుతో స్వయం చాలకంగా రద్దయిందని భావించరాదని, వాటి చట్టబద్ధతను సంబంధిత జీవోలు, భూ కేటాయింపు నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగా విడిగా పరిశీలించాలని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర విచారణ జరపాలి

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు జోక్యం చేసుకుని గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరిగిన ఇలాంటి భూ కేటాయింపులపై రాష్ట్రవ్యాప్త విచారణకు ఆదేశించాలని రవికృష్ణ కోరారు.ప్రధానంగా ఈ అంశాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు:(1): గత పదేళ్లలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులు, స్ట్రింగర్లు, యూట్యూబర్లు, ఫొటోగ్రాఫర్లు, వారి కుటుంబ సభ్యులకు కేటాయించిన ప్రభుత్వ భూముల పూర్తి వివరాలను నియోజకవర్గాలవారీగా, సంవత్సరాలవారీగా సేకరించాలి.(2): ప్రతి కేటాయింపునకు సంబంధించిన జీవోలు, ప్రభుత్వ అనుమతులు, రెవెన్యూ ఉత్తర్వులు, లేఅవుట్ ఆమోదాలను పరిశీలించాలి.(3): స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులు, లబ్ధిదారుల ఎంపికలో వారి పాత్రను పరిశీలించాలి.(4): ఒకే వ్యక్తికి లేదా ఒకే కుటుంబానికి ఒకటి కంటే ఎక్కువసార్లు స్థలాలు కేటాయించారా అనేది నిర్ధారించాలి.(5): లబ్ధిదారుల ఆర్థిక స్థితి, గతంలో ఉన్న ఆస్తులు, ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన ప్రయోజనాలను పరిశీలించాలి.(6): స్థానిక ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే కారణంతో అర్హులైన జర్నలిస్టులను పక్కన పెట్టారనే ఆరోపణలను, ఈ అంశంపై దాఖలైన హైకోర్టు కేసులు ఏవైనా ఉంటే వాటిని పరిశీలించాలి.(7): కేటాయించిన స్థలాలను ఇతరులకు విక్రయించారా, బదిలీ చేశారా, నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించారా అనేది పరిశీలించాలి.8): అర్హతలు పరిశీలించకుండా కేటాయింపులు జరిపిన అధికారులు, రాజకీయ సిఫార్సులతో నిబంధనలు ఉల్లంఘించినవారు ఎవరైనా ఉన్నారా అనేది నిర్ధారించాలి.(9): మీడియా కథనాలను ప్రభావితం చేయడానికి ప్రభుత్వ భూములను ప్రలోభాలుగా ఉపయోగించారనే ఆరోపణలపై ఆధారపూర్వక విచారణ జరపాలి.(10): అక్రమ కేటాయింపులు నిర్ధారణ అయితే చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంతోపాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూములు ప్రజలందరివి - కొందరి ప్రత్యేక హక్కు కాదు.లితన అభ్యంతరం జర్నలిస్టుల వృత్తికి లేదా మొత్తం జర్నలిస్టు సమాజానికి వ్యతిరేకం కాదని రవికృష్ణ స్పష్టం చేశారు"ప్రజాస్వామ్యంలో జర్నలిజం అత్యంత ముఖ్యమైన వృత్తి. జర్నలిస్టులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, బీమా, సామాజిక రక్షణ, నిజంగా అవసరమైన వారికి గృహ సదుపాయాలు కల్పించడాన్ని ఎవరూ వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. కానీ జర్నలిస్టులకు ఉన్న హక్కులే పారిశుద్ధ్య కార్మికులకు, నర్సులకు, కూలీలకు, నిరాశ్రయులకు కూడా ఉండాలి" అని అన్నారు.ప్రభుత్వ భూములను రాజకీయ పలుకుబడి, వృత్తిపరమైన ప్రాధాన్యం లేదా వ్యక్తిగత సిఫార్సుల ఆధారంగా కాకుండా, చట్టబద్ధమైన మరియు పారదర్శకమైన అర్హత ప్రమాణాల ప్రకారం ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు."ప్రభుత్వ భూమి ఏ రాజకీయ పార్టీ సొత్తు కాదు. ఏ ఎమ్మెల్యే వ్యక్తిగత ఆస్తి కాదు. ఏ అధికారికీ, ఏ వృత్తి సంఘానికీ ప్రత్యేకంగా చెందింది కాదు. అది తెలంగాణ ప్రజలందరి ఉమ్మడి సంపద. ఆ సంపదను కేటాయించే ప్రతి నిర్ణయం రాజ్యాంగానికి, చట్టానికి, సమానత్వ సూత్రానికి లోబడి ఉండాలి."వి. రవికృష్ణన్యాయవాది ఢ సామాజిక కార్యకర్తతెలంగాణ

ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 13:రామన్నపేట,ప్రతినిధి

ఎం ఎల్ సి ఎన్నికల్లో విజయం సాధించడానికి ఓటరు నమోదు అత్యంత కీలకం.ఓటర్లను నమోదు చేయడంతోపాటు వారి వివరాలను సురక్షితంగా భద్రపరచడం కూడా చాలా ముఖ్యం.ప్రతి నియోజకవర్గంలో 1 ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.ప్రతి కేంద్రంలో ఒక ఎం ఎల్ సి ఓటరు నమోదు సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్) ఏర్పాటు చేసి,అర్హులైన పట్టభద్రులు/ఉపాధ్యాయులకు దరఖాస్తు ప్రక్రియలో పూర్తి సహాయం అందించాలి.బూత్ ఏజెంట్లు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించి,వారి నుంచి అవసరమైన పత్రాలను సేకరించాలి:- డిగ్రీ/విద్యార్హత ధ్రువపత్రాల ప్రతులు- ఫొటోలు- ఆధార్ కార్డు- ఓటరు గుర్తింపు కార్డు- చిరునామా ధ్రువీకరణ పత్రం- మొబైల్ నంబర్- అవసరమైన ఇతర పత్రాలుప్రతి దరఖాస్తుదారుడి వివరాలను గూగుల్ షీట్‌లో నమోదు చేసి, కేంద్రం, నియోజకవర్గం, మండలం ,డివిజన్/గ్రామం, బూత్ మరియు నమోదు చేయించిన నాయకుడు లేదా కార్యకర్త పేరు ఆధారంగా క్రమబద్ధంగా భద్రపరచాలి.ఎవరి ద్వారా ఎంతమంది ఓటర్లు నమోదు అయ్యారు? దరఖాస్తు సమర్పించారా? ఆమోదం పొందిందా? ఓటరు జాబితాలో పేరు



చేరిందా? అనే వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఇప్పుడు మనం పద్ధతిగా నమోదు చేసి, పత్రాలు మరియు వివరాలను భద్రపరిస్తే ఎన్నికల సమయంలో ప్రతి ఓటరును సులభంగా సంప్రదించవచ్చు. అందువల్ల నాయకులు, కార్పొరేటర్లు, బూత్ ఏజెంట్లు,పార్టీ కార్యకర్తలు అందరూ ఎం ఎల్ సి ఓటరు నమోదును అత్యంత ప్రాధాన్యమైన బాధ్యతగా తీసుకొని వెంటనే పని ప్రారంభిం చాలని.మహమ్మద్ జమీరొద్దీన్ పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ తెలిపారు.

17% హెచ్‌ఆర్‌ఏ కోసం నగర మేయర్‌తో కేంద్ర మంత్రిని కలిసిన

తపస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలని వినతి




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 13

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారి ఉత్తర్వు ద్వారా 2025 సంవత్సరంలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధి విస్తరించినందున నగర సరిహద్దు నుండి ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో గల 23 గ్రామాలకు 17% హెచ్‌ఆర్‌ఏ పెంపుదల కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ 2025 సెప్టెంబర్ లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రాతినిధ్యం చేసిన దరిమిలా అప్పటి జిల్లాకలెక్టర్,పంచాయతీరాజ్ మరియు రోడ్లు భవనాల శాఖల ఎస్ ఈ లు మరియు మున్సిపల్ కమిషనర్ సర్వేచేసి డిస్టెన్స్ సర్టిఫికెట్ తోపాటుమ్యాం,సమర్పించ వలసినదిగా ఆదేశాలిచ్చి వారిద్వారా తెప్పించుకున్న తర్వాత ప్రస్తుత కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసే సమయానికి రాష్ట్ర ఆర్థిక శాఖ వారు ఈ మధ్యన జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర శాఖ ఆదేశాలు లేనిదే హెచ్‌ఆర్‌ఏ పెంపుదల చేసే అధికారం లేదని ఉత్తర్వులు జారీ చేసినందున రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా హెచ్‌ఆర్‌ఏ పెంపుదల ఉత్తర్వులు ఇప్పించవలసినదిగా కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, 50 వ డివిజన్ కార్పోరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు తో కలిసి తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుఅన్నమనేని తిరుపతిరావు, కరీంనగర్ మండల అధ్యక్షుడు బుర్ర నాగరాజు ఈరోజు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రంం మర్పించనైనది.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వ శాఖవారికి లేఖరాయడంతో పాటు ఆర్థికమంత్రి తో మాట్లాడి అతి త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీ ఇచ్చినారు. అందుకుగాను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఉపాధ్యాయ ఉద్యోగుల తరపున కేంద్రమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించిన గుమ్మడి ప్రసాద్ రావు- శ్రీ కనకదుర్గ దంపతులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక మెయిన్ రోడ్డు ఆవరణలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద మంగళవారం గుమ్మడి ప్రసాద్ రావు- శ్రీ కనకదుర్గ దంపతులు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి మీనా కుమారి, మోహన్ కృష్ణ, బెదిరబోయిన వెంకటేష్, దుర్గామాత కమిటీ అధ్యక్షులు బొంకూరి మల్లయ్య, సభ్యులు అబ్బగోని సుధాకర్, మిట్టపల్లి పాండు,ఎర్ర బాలరాజు,పార్వతి లింగమూర్తి, నలవాల మహేష్, చాడ ప్రశాంత్ రెడ్డి, జూకంటి శ్రీనివాస్, మడిపల్లి రమేష్, నీల



మునిరాజ్,కోలా క్రాంతికుమార్, కొంగరి వెంకటేష్, శ్రీరాముల కరుణాకర్, కూరపాటి సంపత్, చిరబోయిన అరవింద్, మామిడాల సురేష్, మడిపల్లి సురేష్, పోన్నబోయిన రవి, దూడల సాయిలు, నలవాల నరసింహులు, ఇమ్రాన్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో యశోద ఆసుపత్రి ముందుంది

ప్రతి నెల రెండవ మంగళవారం జగిత్యాల లో అందుబాటులో ఉంటాం..

రోబోటిక్ సర్జరీ ద్వారా చికిత్స చేయడం జరుగుతుంది..

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 13




యశోద ఆసుపత్రి వైద్యులు జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు...ఈ సందర్భంగా ప్రముఖ ఆర్తో (కీళ్ల ఎముకల) వైద్యులు విక్రమ్ బైరి మాట్లాడుతూఆరోగ్యానికి సంబంధించిన విషయం లో సాంకేతికత ఉపయోగించడం లో యశోద ఆసుపత్రి యజమాన్యం ముందు ఉంటుంది అని అన్నారు..ఎముకల అరుగుదలతో బాధపడుతున్న వారికి ఎంతో మందికి సాంకేతికతను ఉపయోగించి రోబోటిక్ చికిత్స ద్వారా నయం చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా నుండి చాలామంది తమ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవడం జరిగింది.. అయితే ఆర్థిక ఇబ్బందుల వలన హైదరాబాద్ వరకు రాలేని వారి కోసంప్రతి నెల రెండవ మంగళవారం జగిత్యాల కు వస్తున్న. పట్టణంలోని కనెక్ట్ ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం జరుగుతుంది. కావున జగిత్యాల వాసులే కాకుండా చుట్టుపక్కల వారు ప్రతి నెల రెండవ మంగళవారం కనెక్ట్ ఆసుపత్రిలో సంప్రదించవచ్చు.. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలిజాయింట్ ఎముకలకు ఇబ్బంది ఉన్నవారికి రాబోటిక్ సర్జరీ ద్వారా నయం చేయడం జరుగుతుంది..రోగి ఇబ్బంది జరగకుండా సర్జరీ చేయబడును..త్వరగా రోగి కోలుకుంటారు..ప్రభుత్వ ఉద్యోగుల కొరకుమ ఆసుపత్రి లో జునూ సౌకర్యం కలదు...

జలమండలి పేరుతో ప్రచారంలో ఉన్న సందేశం అవాస్తవం

నవంబర్ చివరికి రిజర్వాయర్లు ఎండిపోతాయన్న వాదనకు అధికారిక ఆధారం లేదు


బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 13:



ఎల్‌నినో ప్రభావం, రాబోయే కరవు కారణంగా నవంబర్ చివరి నాటికి రిజర్వాయర్లు ఎండిపోతాయని, హైదరాబాద్‌లో నీటి సరఫరా పరిమితం అవుతుందని లేదా నిలిచిపోతుందని పేర్కొంటూ వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న సందేశాన్ని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) జారీ చేయలేదు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, సరఫరా పరిస్థితులపై ఆ సందేశంలో పేర్కొన్న సమాచారం అధికారికం కాదు. జలమండలి పేరుతో వచ్చే నిర్ధారణలేని సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. నీటి సరఫరా, పొదుపుపై సూచనలు జలమండలి అధికారిక ప్రకటనలు, సమాచార మార్గాల ద్వారానే తెలుసుకోవాలి.నీటిని బాధ్యతగా వినియోగించి పొదుపు చేయాలని జలమండలి ప్రజలను కోరుతోంది.

పురుషుల పొదుపు సమితి సభ్యుడు మరణించిన కుటుంబాలకు సంఘం అండగా నిలిచింది

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 13



సైదాపూర్ మండలంలో వెన్కేపల్లి గ్రామం పురుషుల పొదుపు సమితి పరిధిలోని వెన్కేపల్లి పురుషుల పొదుపు సంఘం లో సభ్యుడైన సభ్యుడు బత్తుల రమేష్ ఇటీవల మరణించినందున వారి పొదుపులో9.800 బోనస్ ద్వారా 1452 రూపాయలు మొత్తం రు:91.252 నామిని కుమారుడు అయినా బత్తుల శివ, ఎలీమల సమ్మయ్య ఇటీవల మరణించిన పొదుపు11,700 బోనస్ ద్వారా2849 రూపాయలు మొత్తం రు:94549 వారి నామిని అయినా వారి భార్య శోభారాణి, సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ గౌడ్ సంగం అధ్యక్షులు ఆలేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు తోటి శ్రీనాథ్, పాలకవర్గం సభ్యులు, మునిపాల తిరుపతి, లంక సిరి రాజు, అందే మహేందర్, పల్లె మీది రవికుమార్, దొంత కిరణ్ రాజ్, అయినాల రాజు, దొంత శ్రీనివాస్, అంతడుపుల విజేందర్, మద్ది శ్రీనివాస్, సమితి గనకులు అనగోని వీరన్న, గుర్రం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజం కోసం పోరాడిన మహా మనిషి గుండా మల్లేష్

సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 13):




అంతరాలు లేని సమాజ స్థాపన కోసం తన జీవితమంతా శ్రమించి పోరాడినటువంటి మహా మనిషి సిపిఐ అగ్ర నాయకులు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండా మల్లేష్ అని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి కొనియాడారు. మంగళవారం బుద్ధ ఉంటది సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుండా మల్లేష్ ఆరో వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశలు ఎమ్మెల్యేగా గెలిచిన ఒక చిన్న మచ్చ కూడా లేని నిజాయితీ కలిగిన వ్యక్తి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యునిగా, దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షునిగా, ఇలా అనేక బాధ్యతలు నిర్వహించిన గుండా మల్లేష్ మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, శ్రీకృష్ణ కమిటీ ఎదుట ఇతర పార్టీలన్నీ ప్రాంతాలవారీగా రెండు వాదనలు వినిపిస్తా ఉంటే జాతీయ పార్టీ అయినా సిపిఐ నాయకునిగా ఒకే వాదన వినిపించారని,గుండా మల్లేష్ శ్రీకృష్ణ కమిటీ లో అతి కీలక పాత్ర వహించిన వ్యక్తిగా ఆయన చరిత్ర సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేశారని ఆయన తెలియజేశారు ఆయన ఆశయాలను అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పోరాడమే ఆయనకిచ్చిన నిజమైన నివాళులు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, శేఖర్, సిపిఐ నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాల్ పీర్, విష్ణు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

ఐలమ్మను 'తెలంగాణ తల్లి'గా ప్రకటించాలి

- బీజేపీ చిలుకూరు మండల అధ్యక్షులు పొరెల్లి మహేష్ డిమాండ్

చిలుకూరు,అక్టోబర్ 13మీడియా టుడే



మెదక్ పట్టణ ప్రవేశంలోని ఆటో నగర్ కూడలి వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చిలుకూరు మండల అధ్యక్షులు పొరెల్లి మహేష్ తీవ్రంగా ఖండించారు. ఈ అనాగరిక ఘటనపై ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పొరెల్లి మహేష్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవానికి, హక్కుల పోరాటానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కూల్చివేయడం అంటే ఐదు కోట్ల తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.కూడలి వద్ద సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని లోతైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ధ్వంసమైన విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్టించాలని, లేని పక్షంలో రజక సంఘాల ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మహేష్ తెలిపారు. తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు

భైంసా ప్రజావాణి రద్దు

- గురువారం యథావిధిగా నిర్వహణజిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల.



భైంసా అక్టోబర్ 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

అనివార్య కారణాల వల్ల బుధవారంభైంసా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురువారం యథావిధిగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గురువారం భైంసా క్యాంప్ కార్యాలయంలో జరిగే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.

రాష్ట్ర మంత్రితో కలిసి కేంద్ర మంత్రినీ భేటైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీనిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటుగా డిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణలో చేపట్టాల్సిన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలతో పాటు పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ

ప్రభుత్వ విప్ మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం రోజు వరంగల్ లో, భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పూజారులు ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ మరియు బిఆర్ఎస్ మహిళ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి రెండు లక్షల విరాళం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 13:

రాయికల్ పట్టణంలో సంఘమిత్ర శివాజి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 15న అన్నపూర్ణ దేవి అలంకరణలో....భక్తులకు అందజేసే మహా అన్నదానం కార్యక్రమానికి శివాజి గోనెరెడ్డి సంఘం తమ వంతుగా రెండు లక్షల నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజారెడ్డి, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి, కుర్మ రాజేందర్ రెడ్డి, సంఘమిత్ర శివాజి యూత్ అధ్యక్షుడు జిల్లాల చిన్న మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎద్దండి జితేందర్ రెడ్డి, కోశాధికారి బోర్ధం తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పడిగెల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బోర్ధం శ్రీకాంత్ రెడ్డి, కొయ్యడి జయపాల్ రెడ్డి, తురగ నవీన్ రెడ్డి, తురగ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ ఏర్పాటుకు పరిశీలన



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 13:

రాయికల్ పట్టణంలోని జన్మయ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ కట్కుట్కం రవీందర్, కమీషనర్ మనోహర్ గౌడ్ పరిశీలించారు. ఇటీవల మహిళలు ప్రజావాణిలో బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా స్పందించిన చైర్మన్, కమిషనర్ మంగళవారం చెరువు దగ్గర గ్రౌండ్ ను పరిశీలించారు. అనంతరం జన్మయ చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా సానుకూలంగా స్పందించారు. చెరువు చుట్టుపక్కల చెత్తను వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, ఆశన్న, వేణు, షాకీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు

నిర్వహించిన గుమ్మడి ప్రసాద్ రావు- శ్రీ కనకదుర్గ దంపతులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక మెయిన్ రోడ్డు ఆవరణలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద మంగళవారం గుమ్మడి ప్రసాద్ రావు- శ్రీ కనకదుర్గ దంపతులు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి మీనా కుమారి, మోహన్ కృష్ణ, బెదిరబోయిన వెంకటేష్, దుర్గామాత కమిటీ అధ్యక్షులు బొంకూరి మల్లయ్య, సభ్యులు అబ్బగోని సుధాకర్, మిట్టపల్లి పాండు,ఎర్ర బాలరాజు,పార్వతి లింగమూర్తి, నలవాల మహేష్, చాడ ప్రశాంత్ రెడ్డి, జూకంటి శ్రీనివాస్, మడిపల్లి రమేష్, నీల మునిరాజ్,కోలా క్రాంతికుమార్, కొంగరి వెంకటేష్, శ్రీరాముల కరుణాకర్, కూరపాటి సంపత్, చిరబోయిన అరవింద్, మామిడాల సురేష్, మడిపల్లి సురేష్, పోన్నబోయిన రవి, దూడల సాయిలు, నలవాల నరసింహులు, ఇమ్రాన్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మోతే మండలంలో ఎండిపోతున్న పంటలను కాపాడాలి

- తక్షణమే సాగునీరు, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి - కరువుతో గోస పడుతున్న తెలంగాణ రైతులు

రైతుల కష్టాలు గాలికొదిలేసి ఢిల్లీ వీధుల్లో రేవంత్ రెడ్డి, గాలి మోటార్లల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి చక్కర్లు

ఉన్న కాలువలకు నీళ్లు లేవు కానీ కొత్త కాలువలకు ప్రణాళికల పేరుతో కోట్ల రూపాయల లూటీ

మోతే మండల పరిధిలో సాగునీరు అందక ఎండిన వరి పంటల పరిశీలన

రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన - నీళ్లు లేక కరెంటు లేక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



మోతే,అక్టోబర్ 13 (మీడియా టుడే)-:

కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతే మండలంలో సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారశీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని లాల్ తండా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, అక్కడి లాగ్‌బుక్‌లను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. మోతే మండలంలో సాగునీరు అందక పచ్చని పంటలు కళ్ల ముందే ఎండిపోతున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ కష్టార్జితాన్ని, పెట్టుబడులను పంటలపై వెచ్చించినప్పటికీ, సరైన సమయంలో సాగునీరు అందక పంటలు చేతికందే దశలో దెబ్బతింటున్నాయని అన్నారు. అన్నదాతలు పడుతున్న ఆవేదనను, వారి కళ్లలో కనిపిస్తున్న కన్నీళ్లను చూస్తుంటే హృదయం కలచివేస్తోందని పేర్కొన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రభుత్వం స్పందించకపోవడం రైతాంగం పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి కూడా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించలేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఒకవైపు పంటలు ఎండిపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతుంటే, మరోవైపు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, రాజకీయ కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని హితవు పలికారు. మోతే మండలంలోని రైతులకు సాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై లేదా? అందుబాటులో ఉన్న కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడటానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. సాగునీటి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి రైతులకు నీరందించాల్సిన మంత్రి, పంటలు ఎండిపోతున్నా ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న సమయంలో, ఈ ప్రాంతానికి అందాల్సిన నీటి విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. మండలంలోని లాల్ తండా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా విద్యుత్ సరఫరా పరిస్థితిని, లాగ్‌బుక్‌లను పరిశీలించినట్లు బొల్లం మల్లయ్య యాదవ్ గారు తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో లోపాలు ఉన్నాయని ఆరోపిస్తూ, వ్యవసాయానికి అవసరమైన నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు చెబుతున్న నేపథ్యంలో, కోదాడ నియోజకవర్గ రైతులకు కూడా నాణ్యమైన, అంతరాయాలు లేని విద్యుత్ ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, సాగునీటి కొరత రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకోవడం కాకుండా, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టులు, కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తూ, రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల పెట్టుబడులు వృథా కాకుండా, పంటలు పూర్తిగా ఎండిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మోతే మండలంలో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్‌ను యుద్ధప్రాతిపదికన అందించాలి. రైతులు తీవ్రంగా నష్టపోయిన తర్వాత స్పందించడం కాకుండా, ఇప్పుడే చర్యలు తీసుకోవాలి. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు.

కన్యాక పరమేశ్వరి శివాలయం రామాలయం కడప పూజా ద్వారా బందాల ప్రతిస్థాపన



ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:

అత్యంత ఘనంగా హరి హర సుత వాసవి మాత ఆలయాల కడప ద్వార బంధనం ప్రతిష్ట.ఒక అద్భుతమైన ఘట్టం బోడుప్పల్ వాసవి నగర్ లో స్థలదాత మాజీ కార్పొరేటర్ పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్త నెత్రుత్వంలో మంగళవారం రోజు కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు శివాలయం,రామాలయంలకు కడప పూజా ద్వారా బందాల ప్రతిస్థాపన పండితుల సారద్యం లోవేద మంత్రాలతో అత్యంత వైభవంగా అడబిడ్డల మధ్య పసుపు కుంకుమలతో రెండు ఆలయాల కడప పూజలు ఘనంగా నిర్వహించడం వైశ్య కుటుంబ సభ్యులు ఆలయ ట్రస్ట్ సభ్యులు వివిధ కాలనీల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వారి వారి భక్తి భావన సంతోషంతో అందరితో పంచుకున్న విధానం అందరిని మంత్రాముగ్దుల్ని చేసింది. ముఖ్య అతిథులుగా వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కె సుజాత, స్వర్ణ గిరి దేవస్థానం వ్యవస్థాపకులు రామారావు గుప్తా,వైశ్య నేతలు ఉపేందర్ గుప్తా,చెంద్ర శేఖర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా,మొదలైన అనేక మంది వాసవి ట్రస్ట్ పెద్దలు వారి వారి ప్రసంగంలో స్థల దాత శోభారాణి వెంకటేష్ గుప్తాని వేనోళ్ల ప్రశాశించారు.ఈ సందర్భంగా రా చెరువు పరిరక్షణ సమితి వ్యవస్థపక అధ్యక్షులు డా లక్ష్మివీరమల్లు మాట్లాడుతూ రా చెరువు ప్రాంతంలోని సుమారుగా 15 కాలనీలకు ఈ దేవాలయం ఒక భక్తితో కూడిన సంపూర్ణ మానసికొల్లాసం అధించిన ఘనత పొద్దుటూరి శోభరాణి వెంకటేష్ గుప్తాకి దక్కింది అని ఆ దేవ దేవుళ్ళ ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలి అని అన్ని కాలనీల కుటుంబ సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు.అలాగే దాతలు కూడా ముందుకు రావాలి అని కోరారు. మల్లయ్య నగర్ అధ్యక్షులు చెంద్ర శేఖర్ మాట్లాడుతూ ఇంత చక్కని నిర్ణయం తీసుకొని దేవాలయం నిర్మిస్తున్న వేంకటేష్ గుప్తా ఎందరికో ఆదర్శంగా నిలిచారు అని మేము అంతా మెన్ రోడ్డు దాటే అవసరం లేకుండా కుటుంబ సభ్యులకు దైవ దర్శనం లభించే అవకాశం కల్పించిన వేంకటేష్ గుప్తాకి ఎల్ల వేళల కృతజ్ఞతలు తెలియస్తూ ఉంటాం అని తెలియచేసారు. స్థల దాత శోభారాణి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ మీ అందరి సంతోషం మాసంతోషం అని దైవ కార్యక్రమంలో అందరి పాత్ర ఉండాలనీ కోరుకుంటూ మా వైశ్య కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులకు కమిటీ సభ్యులకు రా చెరువు ప్రాంతం లోని అన్ని కాలనీల ప్రజలకు ధన్యవాదములు తెలియ చేసారు.ముఖ్య అతిథితులను ఘనంగా సత్కరించుకున్నారు.

ట్రాక్టర్ లెక్కలకు డిజిటల్ బాట

-"ట్రాక్టర్ ఖాతా" యాప్ రూపొందించిన ఇటిక్యాల వాసి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 13:

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బేతి రాజు తొమ్మిదో తరగతి వరకు చదివినప్పటికీ...పట్టుదలతో సాంకేతికతను నేర్చుకొని ట్రాక్టర్ యజమానుల కోసం "ట్రాక్టర్ ఖాతా" అనే మొబైల్ యాప్‌ను రూపొందించారు. ట్రాక్టర్ యజమానులు రైతులకు చేసిన పనులు, గంటలు, ఎకరాలు, ట్రిప్పులు, లోడ్లు, చెల్లింపులు, బాకీల వివరాలను పుస్తకాల్లో రాసుకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన రాజు వాటికి సులభమైన డిజిటల్ పరిష్కారంగా ఈ యాప్‌ను రూపొందించారు.



మొబైల్ పోయినా లెక్కలు పోవు

"ట్రాక్టర్ ఖాతా" యాప్‌లో నమోదు చేసిన రైతుల వివరాలు, పనుల లెక్కలు, చెల్లింపులు, బాకీలు, డీజిల్ మరియు ఇతర ఖర్చుల సమాచారం క్లౌడ్‌లో భద్రపడుతుంది. మొబైల్ పోయినా పాడైనా లేదా కొత్త మొబైల్ తీసుకున్నా అదే ఫోన్ నంబర్‌తో లాగిన్ అయితే క్లౌడ్‌కు సింక్ అయిన పాత రికార్డులను తిరిగి పొందవచ్చు. ఇంటర్నెట్ అందుబాటులో లేని సమయంలోనూ యాప్‌లో లెక్కలు నమోదు చేసుకోవచ్చు. ఇంటర్నెట్ వచ్చిన తరువాత ఆ వివరాలను క్లౌడ్‌తో సింక్ చేసుకోవచ్చు. దీనివల్ల పుస్తకాలు పోవడం, పేజీలు చిరిగిపోవడం, పాత లెక్కలు మర్చిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ట్రాక్టర్ యజమానులు లెక్కల కోసం పుస్తకాలపై ఆధారపడకుండా, తమ మొబైల్‌లోనే పూర్తి ఖాతాను భద్రంగా నిర్వహించుకోవాలన్నదే లక్ష్యమని మొబైల్ మారినా వారి విలువైన రికార్డులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో క్లౌడ్ సదుపాయాన్ని అందించమని రాజు తెలిపారు. ఉన్నత చదువులు, సాంకేతిక విద్య లేకపోయినా సమస్యను గుర్తించి దానికి ఉపయోగకరమైన పరిష్కారం రూపొందించిన రాజు కృషిని స్థానికులు అభినందించారు.

తడిసిన వెంకట్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు

అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి తండ్రి వెంకట రెడ్డి అనారోగ్య కారణాల వల్ల మృతిచెందారు. వారి మృతి పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. మంగళవారం రోజు ఊట్కూరి అశోక్ గౌడ్,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పుల్లాయగూడెంలోని తడిసిన మల్లారెడ్డి స్వగృహానికి చేరుకొని స్వర్గీయ వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శోకసప్తప్తులైన మల్లారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహారావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సుధాగాని ఉదయ్ కుమార్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం పార్టీ అధ్యక్షులు భాషబోయిన లింగయ్య యాదవ్,పుల్లాయగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్, భూత్ అధ్యక్షులు కొప్పుల నర్సిరెడ్డి,బిజెపి నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

దేశాన్ని ముందుకు నడిపిందాం

టీపీసీసీ ఓబీసీ జనగాం జిల్లా ఇంచార్జ్ అబ్జర్వర్ మేకల బాలు యాదవ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:



ప్రజాస్వామ్యంలో నిరసన హక్కు ప్రజా సంక్షేమమే రాజకీయాల పరమార్థం .ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలు, ప్రభుత్వాల ఏర్పాటు మాత్రమే కాదు. అది ప్రజల గొంతుకకు ఇచ్చే గౌరవం, ప్రతి ఒక్కరి హక్కుల పరిరక్షణ. ప్రస్తుతం జరుగుతున్న ధర్నాలు, ఆందోళనలు కేవలం సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కాకుండా, మన ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలుగా భావించాలి.రాజకీయ పార్టీలు వేర్వేరు కావచ్చు, ఎవరి సిద్ధాంతాలు వారివి కావచ్చు, కానీ అంతిమంగా అందరి లక్ష్యం ఒక్కటే కావాలి,అదే "ప్రజల సంక్షేమం మరియు దేశ అభివృద్ధి" నాయకులు వేదికలు మారొచ్చు, జెండాలు మారొచ్చు, కానీ ప్రజా సంక్షేమం అనే మూల సూత్రం మాత్రం ఎప్పటికీ మారకూడదు.ఎవరి అభిప్రాయాలు వ్యక్తపరిచేటప్పుడు, ప్రభుత్వాలను ప్రశ్నించేటప్పుడు శాంతియుత మార్గాలను ఎంచుకోవడం ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష. అధికారంలో ఉన్నవారైనా, ప్రతిపక్షంలో ఉన్నవారైనా, వివిధ పోరాటాలు చేస్తున్న యువజన సంఘాలైనా అందరూ గుర్తుంచుకోవాల్సింది ఒక్కటే,"ప్రజల నమ్మకమే ఈ వ్యవస్థకు పునాది.సమస్యలపై చర్చలు జరగాలి,చట్టబద్ధమైన డిమాండ్లు నెరవేరాలి, అదే సమయంలో దేశ శాంతిభద్రతలకు, ప్రజాస్వామ్య విలువలకు ఎటువంటి భంగం కలగకుండా అందరూ సంయమనం పాటించాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ, మన రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ఒకరినొకరు గౌరవించుకుందాం."పార్టీలు వేరైనా లక్ష్యం ప్రజా సేవయే కావాలి!" "ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం దేశాన్ని ముందుకు నడిపిందాం!" అంటున్న టీపీసీసీ ఓబీసీ జనగాం జిల్లా ఇంచార్జీ అబ్జర్వర్ మేకల బాలు యాదవ్.

ఘనంగా మాజీ స్పీకర్ సిరికొండ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి నియోజకవర్గవ్యాప్తంగా మిన్నంటిన సంబురాలు

ఘనంగా మాజీ స్పీకర్ సిరికొండ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్ల పంపిణీ -జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ, అన్నదానం

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే అక్టోబర్13
తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, సిరికొండ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. భూపాలపల్లి అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్రను నాయకులు కొనియాడారు.జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ, అన్నదానంజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు షేక్ ఖలీద్ ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక సిరికొండ క్యాంప్ కార్యాలయం నుంచి వందలాది మంది కార్యకర్తలతో గణేష్ చౌక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకోవడంతో పాటు పేదలకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, సిరికొండ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపురంలో...గణపురం మండల కేంద్రంలో సిరికొండ యువసేన ఆధ్వర్యంలో మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్పీకర్‌గా నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, రత్నం రవి, కసిరెడ్డి వెంకన్న, తంగెళ్లపెల్లి వెంకట్, ఆకుల తిరుపతి, పాసికంటి రామకృష్ణ, బొబ్బాల సాంబయ్య, వీర్ల సారయ్య, పులిగిల్ల సమ్మయ్య, కొత్తపల్లి కుమారస్వామి, అంబేద్కర్, మాటేటి రమేష్, మహబూబ్ పాషా, నగావత్ కిషన్, పోశాల రాజు, బానాల చంద్రమౌళి, యాకూబ్ పాషా, మందారపు సమ్మయ్య, మంజము విష్ణు, కొలపాక శ్రీనివాస్, బుర్రి నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. చెల్పూరులో...చెల్పూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలు జరిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదనరావు, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మోతె కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్‌తో పాటు నాయకులు సాంబారెడ్డి, హన్మంతరావు, రేపాక రాజేందర్, అల్లూరి శ్రీనివాస్, పున్నం రమేష్, రజియా, ప్రమీల, దొగ్గెల దేవేందర్, రాజేశ్వర్‌రావు, నగేష్, బాబు, సుధాకర్, రాజయ్య, కోల మోహన్, శ్రీనివాస్, మధూకర్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవ.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 13): నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల రవాణా సౌకర్యాలు, రహదారి భద్రతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాన్యశ్రీ డాక్టర్ మల్లు రవి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావుతోకలిసి కీలక అభివృద్ధి అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు.నాగర్‌కర్నూలు పార్లమెంట్ పరిధిలోని చీఎ-765 జాతీయ రహదారిపై ప్రతిపాదిత మన్ననూర్--శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్ ఆమోదం, అటవీ, వన్యప్రాణి అనుమతులు, అవసరమైన నిధుల కేటాయింపును వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడమే కాకుండా, శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు ప్రయాణం మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుతుంది. అలాగే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఇతర పెండింగ్ అభివృద్ధి ప్రతిపాదనలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా అవసరాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ముందుకు సాగుతున్న డాక్టర్ మల్లు రవి చొరవ అభినందనీయమని పలువురు ప్రశంసించారుఎ

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కీలక సమీక్షా సమావేశం

సమావేశంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కాంగ్రెస్ నేతలకు సీఎం దిశానిర్దేశం


బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 13:
దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొన్నారు. ఇటీవల ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన మార్చ్ విజయవంతం కావడంతో, పార్టీ నాయకుల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి పలువురు గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, సీడీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పార్టీ నాయకులతో సుదీర్ఘంగా చర్చించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు, మార్గదర్శకాలు చేసినట్లు సమాచారం.ఇటీవల ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించిన నిరసన మార్చ్‌లో పార్టీ శ్రేణులు, నాయకులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై సమావేశంలో సమీక్షించినట్లు తెలిసింది. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులకు సూచించినట్లు సమాచారం.అలాగే రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, వారి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని నాయకత్వం దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.ఈ ప్రత్యేక సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా




సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై పార్టీ నాయకత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి నాయకత్వం అందించిన సూచనలు, మార్గదర్శకాలతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలనే లక్ష్యంతో సమావేశం కొనసాగింది.

బౌద్ధక్షేత్రాన్నిఅంతర్జాతీయస్థాయిలోవారసత్వపర్యాటక కేంద్రంగాఅభివృద్ధి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





నేలకొండపల్లి సెప్టెంబర్13 మీడియా టుడే ప్రతినిధి
నేలకొండపల్లిలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణపై బౌద్ధ బిక్షువుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేలకొండపల్లి తెలంగాణలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని తెలిపారు. నేలకొండపల్లిలో గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు.పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయన్నారు, ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతోపాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు.కేవలం ఒక భవన నిర్మాణంలా కాకుండా, బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా, దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు. జీవనంలో మోహాలు, మాయలు వీడి, గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని, అటువంటి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని టాప్-3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు. హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు. రూ. 1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం, సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు అన్నారు. పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేపట్టనున్నట్లు హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ తెలిపారు. కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై ప్రత్యేక ఆసక్తి వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై కార్యక్రమంలో ప్రత్యేక చర్చలు జరిగాయి. ఇట్టి చర్చల్లో హెరిటేజ్ తెలంగాణ శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు, పర్యాటక రంగ నిపుణులు, కన్సల్టెంట్లతోపాటు ఆంజనేయరెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సలహాలు, సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై చర్చించారు. ఈ ప్రణాళికలో మహాస్తూపం పరిరక్షణ, బౌద్ధ విహారాల పునరుద్ధరణ, పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, సందర్శకుల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, బౌద్ధ చరిత్రను వివరించే సమాచార వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, హెరిటేజ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్లు డా పి నాగరాజు, ఎన్ నరసింగ్, సూపరింటెండెంట్ ఎ రాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి రవిబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, హైదరాబాద్ ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఇ శివనాగిరెడ్డి, స్థానిక సిద్ధార్థ యోగాశ్రమం వ్యవస్థాపకులు డాక్టర్ రామచంద్రరావు,తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు,వెన్నపూసల సీతారాములు,నాయకులు శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య, వేగినాటి లక్ష్మీ నరసయ్య,బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న,సర్పంచులు బోయినవేణు,శివాజీ, కట్టెకోల నాగార్జున. ధీరావత్ రాధాకృష్ణ. రాయపూడి నవీన్,దోసపాటి చంద్రశేఖర్,జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, ప్రేమ్ కుమార్, కడియాల నరేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, పురావస్తు పరిశోధకులు, పర్యాటక రంగ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



జిల్లెలగూడ సాయి నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్



దీుశ్రీఖజూబతీ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 13
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచనలతో జిల్లెలగూడ 60వ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గజ్జల రామచందర్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గజ్జల రామచందర్ మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సాధికారతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు జి. కవిత, ఎస్. హైమావతి, కె. పద్మ, డ్వాక్రా సంఘాల అధ్యక్షురాళు ఎస్. గంగమ్మ, ఎస్. శోభారాణి, సంఘ సభ్యులు ఎస్. పుష్పమ్మ, కె. లావణ్యతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి తరానికి బతుకమ్మ ఇచ్చే సందేశం...!!

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 13:రామన్నపేట,ప్రతినిధి
చెట్టుకు పువ్వందం మనిషికి నవ్వు అందం 9 రోజుల బతుకమ్మ పండుగ అమ్మవారి పూజలు అందరికీ ఆనందం..నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతికత ఎంత పెరిగినా,మన మూలాలను మర్చిపోకూడదు.మన సంప్రదాయాలను అర్థం చేసుకుని,వాటిలోని మంచి విలువలను తరువాతి తరాలకు అందించాలి...బతుకమ్మ మనకు చెప్పే జీవిత పాఠాలు ఇవి:-పూలలా నవ్వుతూ, ఇతరుల జీవితాల్లో ఆనందాన్ని పంచాలి.కుటుంబ బంధాలను ప్రేమతో కాపాడుకోవాలి.మహిళలను గౌరవించాలి; వారి కృషిని గుర్తించాలి.ప్రకృతిని ప్రేమించి, పర్యావరణాన్ని పరిరక్షించాలి.కష్టాలు ఎదురైనా జీవితంపై ఆశను కోల్పోకూడదు.మన భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను గర్వంగా నిలబెట్టుకోవాలి.ఒక పువ్వు ఒంటరిగా ఉన్నప్పుడు చిన్నదిగా కనిపించవచ్చు.కానీ అనేక పూలు కలిసి బతుకమ్మగా రూపుదిద్దుకున్నప్పుడు అద్భుతమైన అందాన్ని సృష్టిస్తాయి.అలాగే మనుషులందరూ ప్రేమతో,ఐక్యతతో కలిసి జీవించినప్పుడు సమాజం అందంగా మారుతుంది.
బతుకమ్మ పండుగ 4వ రోజు నాన బియ్యం బతుకమ్మమంగళ వారం రోజు నాన బియ్యం బతుకమ్మ 4వ రోజు నాన బియ్యం అంటే... ఏమిటి?నాన్ బియ్యం అంటే నానబెట్టిన బియ్యం. బియ్యాన్ని నీటిలో నానబెట్టి తడి బియ్యంతో నైవేద్యం తయారు చేస్తారు.అందుకే దీనిని నాన బియ్యం బతుకమ్మ అంటారు.ఈరోజు నైవేద్యం:-నానబెట్టిన బియ్యం,పాలు,బెల్లం కలిపి చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. కొన్ని ప్రాంతాల్లో నాన బియ్యంతో పాటు నువ్వులు,బెల్లం కూడా కలుపుతారు.ప్రత్యేకత ఏమిటి:-ఈ నైవేద్యం చాలా స్వచ్ఛమైనది సాత్వికమైనదిగా భావిస్తారు.వర్షాకాలం తర్వాత వచ్చే పంటకు కృతజ్ఞతగా ఈ నైవేద్యం పెడతారు.పిల్లలకు జ్ఞానం, చదువు బాగా రావాలని ఈరోజు అమ్మవారిని మొక్కుకుంటారు. పూలు మరియు ఆట:-ఈరోజు కూడా తంగేడు, గునుగు,కట్ల బంతి, చేమంతి పూలతో బతుకమ్మను ఎత్తుగా అందంగా పేరుస్తారు. మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.."నాన బియ్యం బతుకమ్మ ఉయ్యాలో...నాలుగు దిక్కుల బతుకమ్మ ఉయ్యాలో.." అని పాటలు పాడుతూ ఆడుతారు.ఆచారం:- తర్వాత బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేసి,ఆ నానబియ్యం ప్రసాదాన్ని అందరికీ పంచుతారు.ఇది ఐక్యత,పవిత్రతకు చిహ్నం.. అలు పెరగకుండా మహిళలు మహారాణులు ఆడపిల్లలు, అందరూ ఆనందోత్సాహాలతో సాంప్రదాయబద్ధంగా అలసిపోకుండా ఆడుకునే పవిత్రమైన బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతికి నిదర్శనం అని పౌరోహితుడు కె.వి. సుధాకర్ రాజు తెలియజేశారు.

విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

ట్రూ అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి : సిపిఎం డిమాండ్




మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 13
విద్యుత్ కోతలను ఎత్తివేసి 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని,రాష్ట్ర ప్రభుత్వం పెంచాలనుకునే ట్రూ-అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం రోజున సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ 18 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం 6 నుంచి 8 గంటల లోపు మాత్రమే అందిస్తుందని అది కూడా సక్రమంగా అందించడం లేదని దీంతో అటు రైతాంగం తో పాటు ప్రజలందరూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కరెంటు కోతలను నివారించి నాణ్యమైన విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో విద్యుత్ సరఫరా చేసినప్పుడు విద్యుత్ సంస్థలు అంచనా వేసిన ఖర్చులకు, వాస్తవంగా అయిన ఖర్చులకు మధ్య ఉన్న తేడాను తర్వాత లెక్కించి సర్దుబాటు చేయడం కోసం పడే భారాన్ని మొత్తం వినియోగదారుల నుంచి వసూలు చేయడానికి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ఇటీవల డిస్కమ్‌లకు రూ. 7,635 కోట్లు ట్రూ-అప్ చార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఇందులో గృహ/వాణిజ్య వినియోగదారులపై రూ. 5,420 కోట్ల భారం పడనుండగా, మిగిలిన రూ. 2,215 కోట్ల వ్యవసాయ విద్యుత్ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. ప్రధానంగా పేద మధ్యతరగతికి చెందిన ప్రజలకు ఈ ధరలు భారంగా మారుతాయి దీంతో నవంబర్ (2026) బిల్లు నుండి యూనిట్‌కు 30 పైసలు అదనంగా వసూలు చేస్తారు.డిసెంబర్ (2026) బిల్లు నుండి: యూనిట్‌కు 50 పైసలు అదనంగా పెంచుతారని గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలకు విదేశీ బొగ్గు, ఇంధన ధరల వల్ల నష్టపోయిన మొత్తాన్ని ఇప్పుడు ప్రజలపై బలవంతంగా రుద్దడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు సీపీఎం ఈ విధానాన్ని వ్యతిరేకిస్తుందని ప్రజలపై అదనపు విద్యుత్ బిల్లుల భారాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అందుబాటులో ఉన్న లైన్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, కూర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ,గ్రామ శాఖ కార్యదర్శులు గూడూరు బుచ్చిరెడ్డి, పలుసం లింగం, ఆకుల రాజు, కొమ్ము స్వామి, నాయకులు మద్దెల మారయ్య, చేగూరి నరసింహ, వేముల నాగరాజు, ద్యానబోయిన యాదగిరి, సల్ల ఐలయ్య, తుమ్మల నర్సిరెడ్డి, మంగ బాలయ్య, కొండూరు సత్తయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, బొడ్డు రాములు, వడ్డేమాని మధు, కందగట్ల సాయి రెడ్డి, చెరుకు ఉపేందర్, దొడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చొరవ తో నడిగూడెం సబ్ స్టేషన్ కు పెద్ద 8 ఎఱు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.

సమస్యను మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన మార్కెట్ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్.

నడిగూడెం,అక్టోబర్13 మీడియా టుడే:



గత కొద్ది రోజుల నుండి ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి గ్రామంలో మండలంలో రైతులకు ప్రజలకు విద్యుత్ సమస్య ఏర్పడిందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మంత్రి ఎమ్మెల్యేలు మాట్లాడి సమస్యను తెలుసుకొని 8ఎఱు (మెగా ఓల్డ్ ఆంపియర్) పవర్ ట్రాన్స్ఫార్మర్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారించడంతో ఈరోజు మంగళవారం 8 ఎఱు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటంతో మండలంలో విద్యుత్ సమస్య పరిష్కారమైంది ట్రాన్స్ఫర్ ఏర్పాటు పనులను చైర్మన్ పరిశీలించారు వారి వెంట స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డ్ మెంబర్లు దున్న శ్రీకాంత్ దున్న లింగయ్య నాగవరపు సరస్వతి రాము గుండు మహేందర్ కాసాని మాదవి గోపీనాథ్ నాజీయా రియాజ్ నాయకులు కాసాని వెంకన్న గుండు శ్రీనివాస్ రుణబోతు శ్రీనివాస్ రెడ్డి శేఖర్ రెడ్డి పందిరి శ్రీనివాస్ రెడ్డి తంగేళ్ల లింగయ్య దనచారి విజయ్ గోపాల్ విద్యుత్ శాఖ అధికారి +జ గణేష్.. ్లా శ్రీనివాస్ వేణుగోపాల్ రెడ్డి గురుస్వామి శేఖర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

డిసెంబర్ నెలాఖరులోగా రీ సర్వే పూర్తి చేయాలి

రీ సర్వేకు 19 ప్రత్యేక బృందాలు - ములుగు జిల్లాలో 21 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

మిగిలిన పనుల్లో వేగం పెంచాలి - జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



ములుగు జిల్లా అక్టోబర్13(మీడియా టుడే)

ములుగు జిల్లాలో రీ సర్వే నిర్వహణకు 19 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, మిగిలిన గ్రామాల్లో పనులను వేగవంతం చేసి డిసెంబర్ 2026 నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ఆదేశించారు.మంగళవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన రీ సర్వే బృందాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రీ సర్వే విధివిధానాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులు, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, బృందాల మధ్య సమన్వయంపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత రీ సర్వే కోసం 70 గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు 21 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 49 గ్రామాల్లో పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు, మంగపేట, కన్నాయిగూడెం మండలాలకు రెండేసి బృందాలు, మల్లంపల్లి మండలానికి ఒక బృందాన్ని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి మండలంలో ఒకేసారి రెండు గ్రామాల్లో రీ సర్వే పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాలన్నింటిలో సర్వే పూర్తయ్యే వరకు బృందాలు నిరంతరంగా పనిచేయాలని ఆదేశించారు.రీ సర్వే బృందాల్లోని రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, కార్యాలయ సహాయకులు, గ్రామ పాలన అధికారులు సమన్వయంతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. సంబంధిత తహసీల్దార్లు, మండల సర్వేయర్లు బృందాలకు అవసరమైన రెవెన్యూ రికార్డులు, సర్వే రికార్డులు, పటాలు, ఇతర సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.క్షేత్రస్థాయి నమోదు పుస్తకాల తయారీ, రికార్డుల నమోదు, పత్రాల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామాల వారీగా రీ సర్వే పురోగతిని పర్యవేక్షిస్తూ, మిగిలిన పనుల్లో వేగం పెంచి డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్‌కుమార్, పర్యవేక్షకుడు మహేశ్, డివిజనల్ సర్వే పరిశీలకుడు సతీష్ చంద్ర, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, నాయబ్ తహసీల్దార్లు మల్లేశ్, నితీశ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ పరిశీలకులు, సీనియర్ సహాయకులు, కనిష్ఠ సహాయకులు, గ్రామ పాలన అధికారులు, సర్వేయర్లు, అనుమతి పొందిన సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ 13వ వార్షికోత్సవాలు

మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ.. భక్తులకు మహా అన్నదానం

ములుగు జిల్లా బండారుపల్లి అక్టోబర్13(మీడియా టుడే)

ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి 13వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

భక్తిశ్రద్ధలతో మహా అన్నదానం

అమ్మవారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి బండారుపల్లి గ్రామానికి చెందిన బుద్దె వెంకటేశ్వర్లు--రేవతి దంపతులు సహకారం అందించారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు అన్నప్రసాదం అందించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణఈ ఉత్సవాలకు ప్రధాన అర్చకులుగా బుసిగొండ సందీపాచార్యులు, ప్రశాంతాచార్యులు వ్యవహరి స్తున్నారు. శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముద్దసాని మహేందర్, ఉపాధ్యక్షులు కేతే సురేష్, కేశెట్టి నవీన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు, పూజా కార్యక్రమాలు కొనసాగుతు



న్నాయి.గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో శ్రీ కనకదుర్గ అమ్మవారి 13వ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి హామీ ఉద్యోగులకు దసరా కానుక

3,800 మంది ఎఫ్‌టీఈ ఉద్యోగులకు గ్రాట్యుటీతో ఆర్థిక భరోసా.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా అక్టోబర్13(మీడియా టుడే)



ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఉపాధి హామీ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 3,800 మంది ఎఫ్‌టీఈ ఉద్యోగులకు గ్రాట్యుటీ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, గ్రాట్యుటీ కోసం ఉద్యోగులు సాగించిన 20 ఏళ్ల పోరాటానికి ఫలితం లభించిందని పేర్కొన్నారు. దసరా పండుగ వేళ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.పదవీ విరమణ సమయంలో ఉద్యోగులకు కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీ లభిస్తుందని, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉద్యోగుల సేవలను గౌరవిస్తూ, వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.గ్రాట్యుటీ మంజూరుతో తమ 20 ఏళ్ల కల సాకారమైందని ఉద్యోగుల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రాట్యుటీ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావం , తీవ్ర నీటి కొరతతో ఎండిపోతున్న వరిచేలకు

18 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి

విద్యుత్ చార్జీల పెంపుదాలను ఉపసంహరించుకోవాలి సీపీఎం డిమాండ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:

రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం, కరెంట్ కోతల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే నాణ్యమైన 18 గంటల కరెంటును రైతాంగానికి అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము వెంటనే విరమించుకోవాలని సూచించారు. మంగళవారం సీపీఎం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం ముగింపు దశకు వస్తున్నా వర్షాభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి సాగు నీరు అందక వరిచేలు కళ్లముందే ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలవాల్సింది పోయి అప్రకటిత కరెంట్ కోతలతో ప్రభుత్వం రైతులను మరింత గోస పెడుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి 18 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎల్‌నినో దెబ్బకు నీటి వనరులు లేక, కరెంట్ లేక రైతులు అల్లాడుతుంటే ఇంకో వైపు ప్రజలపై చార్జీల భారం మోపడం దుర్మార్గమన్నారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ఇటీవల డిస్కమ్‌లకు రూ. 7,635 కోట్లు ట్రూ-అప్ చార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ విద్యుత్ భారమైన రూ. 2,215 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నప్పటికీ, మిగిలిన రూ. 5,420 కోట్ల అదనపు భారాన్ని గృహ, వాణిజ్య వినియోగదారులపై నెట్టడం దారుణమన్నారు. విద్యుత్ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విదేశీ బొగ్గు, ఇంధన ధరల వల్ల నష్టపోయిన మొత్తాన్ని ఇప్పుడు సామాన్య ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని మండిపడ్డారు. ఈ చార్జీల పెంపు వల్ల ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని, రాబోయే బిల్లుల నుంచే ఈ భారం పడనుందని తెలిపారు. నవంబర్ బిల్లులో యూనిట్‌కు 30 పైసలు అదనంగా వసూలు చేయనున్నారని, డిసెంబర్ బిల్లు నుండి యూనిట్‌కు మరో 50 పైసలు అదనంగా పెంచనున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వంఎల్‌నినో సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, కరెంట్ కోతలను అరికట్టి సాగునీటి కొరత లేకుండా చూస్తూ, విద్యుత్ చార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా




ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు లావుడియా రాజు, సీపీఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు బండెల ఎల్లయ్య , వసం రాజు , అన్నంపట్ల కృష్ణ , కొండమడుగు నాగమణి, పట్టణ, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నరసింహ, బొల్లెపల్లి లీల, వల్దాసు అంజయ్య, చింతల శివ, నాయకులు జిట్ట అంజిరెడ్డి, నరాల చంద్రయ్య, ఈర్ల రాములు, గుండెబోయిన దానయ్య, మన్నె రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 13 న్యూస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని ఢిల్లీలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాల ప్రాధాన్యతను చాటిచెప్పారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలనే లక్ష్యంతో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముందుకు సాగుతున్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం పట్ల తన గౌరవాన్ని చాటుతూ, కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాల సాధనకు తన వంతు కృషి కొనసాగిస్తాననే సందేశాన్ని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అందించారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో

ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆలేరు ఆర్సీ,అక్టోబరు13/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను విద్యార్థులు, అధ్యాపకులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నట్లు తెలిపారు. విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సోమచంద్రుడు, పి. గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సరిత, ఏవో సునీత రెడ్డి, కళాశాల ఆచార్య బృందం మోహిని, రాజీవ్, ఇస్మాయిల్, అమర్నాథ్, నాగరాజు, బాలరాజు, మహేష్, అహ్మద్, శైలజ, ప్రియాంక, ఉమా, అనిత, శ్రీలత, సుజాత, రవీందర్, కృష్ణ, మల్లేష్, లక్ష్మీ, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కవిత వెంకటేష్ గౌడ్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు13/మీడియా టుడే:



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆమె విమర్శించారు.రాజకీయంగా విమర్శలు చేయడంలో తప్పు లేదని, అయితే వ్యక్తిగతంగా లేదా నిరాధారంగా ఆరోపణలు చేయడం సరికాదని కవిత వెంకటేష్ గౌడ్ అన్నారు.ప్రజల్లో అయోమయం సృష్టించేలా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని అన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై ఇలాంటి అసత్య ఆరోపణలు పునరావృతం చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన విధంగా స్పందిస్తాయని ఆమె హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ విమర్శలు వచ్చినా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలకు స్వస్తి పలికి, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఆరోపణలు పురావృతం చేస్తే నియోజకవర్గం తిరగనివ్వమని హెచ్చరించారు.

గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి మీడియా టుడే,అక్టోబర్ 13:రామన్నపేట,ప్రతినిధి



దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి,శిల్ప దంపతులు అమ్మవారిని కోరుకున్నారు. మంగళవారం నాడు గ్రామంలోని మార్కండేయ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకుని ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించి భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని తెలిపారు.నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి విశేష అలంకరణ, కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భవాని దీక్షలో ఉన్న భక్తులు, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా యోగా తరగతులు

నర్సంపేటలో 'ఓం సాయి రామ్ యోగా హెల్త్ సెంటర్' ఆధ్వర్యంలో యోగా క్లాసులు

ఓం సాయి రామ్ యోగా హెల్త్ సెంటర్ ప్రొప్రైటర్, యోగా గురువు సరిత

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 13 (మీడియా టుడే న్యూస్)




మహిళల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గించేందుకు ఓం సాయి రామ్ యోగా హెల్త్ సెంటర్ ప్రొప్రైటర్, యోగా గురువు సరిత ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యోగా సాధన ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు, సంతోషకరమైన జీవనశైలిని పొందవచ్చని సరిత పేర్కొన్నారు. మహిళల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పర్సనల్ యోగా క్లాసులు, గ్రూప్ క్లాసులతో పాటు ఆన్‌లైన్ తరగతులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తరగతుల సమయాలురెగ్యులర్ గ్రూప్ క్లాస్: ఉదయం 5:30 నుంచి 6:30 వరకు పర్సనల్ క్లాసులు: ఉదయం 4:30 నుంచి 8:00 వరకుసాయంత్రం: 4:00 నుంచి 8:00 వరకుఆన్‌లైన్ యోగా క్లాసులు: అందుబాటులో ఉన్నాయిఆసక్తి ఉన్న మహిళలు తమకు అనుకూలమైన సమయాన్ని ఎంపిక చేసుకుని ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున ముందుగానే నమోదు చేసుకోవాలని కోరారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 6281489315.

సీఎస్ఐఆర్--ఎన్జీఆర్ఐ 66వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

- వాతావరణ మార్పుల అంచనాలో భూభౌతిక పరిశోధనలు కీలకం

మీడియా టుడే, హబ్సిగూడ, అక్టోబర్ 12:



హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని, సీఎస్ఐఆర్ 85వ వ్యవస్థాపక దినోత్సవంతో కలిపి అక్టోబర్ 11న ఘనంగా నిర్వహించింది.సంస్థ సంచాలకుడు డాక్టర్ ప్రకాష్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ వేడుకల్లో సంస్థ శాస్త్రీయ విజయాలు, పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధిని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల అంచనా, కీలక ఖనిజాల అన్వేషణ, భూఉష్ణ శక్తి, కార్బన్ సంగ్రహణ, వినియోగం, నిల్వ వంటి కీలక రంగాలపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ అనిల్ కుమార్ గుప్తా.. వాతావరణ పరిశోధనలో ప్రకృతి ఆధారాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. సముద్ర, సరస్సు అవక్షేపాలు, గుహ నిర్మాణాలు, చెట్ల వలయాలు, మంచు పొరల ఆధారంగా గత వాతావరణ పరిస్థితులను అంచనా వేయవచ్చని వివరించారు. ఎల్‌నినో, హిందూ మహాసముద్ర ద్విధ్రువం భారత రుతుపవనాలపై చూపే ప్రభావాన్ని వివరించారు.ఈ సందర్భంగా సీఎస్ఐఆర్‌లో 25 ఏళ్ల సేవ పూర్తి చేసిన ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారిని సత్కరించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలకు ప్రోత్సాహక ట్రోఫెండ్లు అందించారు. మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బంది పరిశోధనలను వివరించే సంకలనాన్ని విడుదల చేశారు. క్యాంటీన్ నిర్వహణను సులభతరం చేసే డిజిటైట్ అప్లికేషన్‌ను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా భూవిజ్ఞానం, శక్తి, వాతావరణ మార్పులపై పరిశోధనలను మరింత బలోపేతం చేయాలనే సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

బతుకమ్మ కుంట వద్ద సీసీ రోడ్డు, మెట్ల నిర్మాణం పూర్తి.. మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్



నారాయణఖేడ్, అక్టోబర్ 13:

మహిళలకు ఇచ్చిన హామీ మేరకు బతుకమ్మ కుంట వద్ద సీసీ రోడ్డు, మెట్ల నిర్మాణం చేపట్టిన ఘనత నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి దక్కుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బతుకమ్మ కుంట వద్ద నిర్మించిన సీసీ రోడ్డు, మెట్లను ఆయన కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో నారాయణఖేడ్ పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. మహిళల అవసరాలను గుర్తించి, వారి సౌకర్యార్థం బతుకమ్మ కుంట వద్ద సీసీ రోడ్డు, మెట్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. మహిళల పట్ల ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధికి ఈ అభివృద్ధి పనులే నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్ర మహేష్ చవాన్, మాజీ ఎంపీటీసీ పండల్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

అక్టోబర్ 21 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు

విద్యార్థులు, యువతకు వ్యాసరచన, షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 13)

దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన వీర పోలీసులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు వెల్లడించారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు గుర్తుచేస్తూ, పోలీసుల సేవలు, బాధ్యతలు, ప్రజా భద్రతలో వారి పాత్రను విస్తృతంగా తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అక్టోబర్ 21న ప్రారంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన అక్టోబర్ 31 వరకు కొనసాగనున్నాయి.పోలీసుల విధులు, ప్రజా రక్షణలో వారి సేవలు, నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించడంతో పాటు అమరవీరుల కుటుంబాలను పరామర్శించి, వారి త్యాగాలను స్మరించుకోనున్నారు. పోలీస్ అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా జిల్లాలోని ప్రధాన కూడళ్ల వద్ద సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అక్టోబర్ 21 నుంచి 31 వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను వివరించే పాటల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

విద్యార్థులు, పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు :

యువతలో సామాజిక బాధ్యత, దేశభక్తి, సైబర్ భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పెంపొందించేందుకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు "సైబర్ నేరాల నివారణలో పోలీసుల--పౌరుల పాత్ర" లేదా "డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండగలరు?" అనే అంశాల్లో ఒకదానిపై వ్యాసం రాయవచ్చు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులు "సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర" లేదా "తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" అనే అంశాల్లో పాల్గొనవచ్చు.పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ప్రత్యేక విభాగాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు పనిచేస్తున్న సిబ్బంది "ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు" లేదా "పోలీస్ అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర -- దాని దుర్వినియోగాన్ని నివారిస్తూ వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలకు సద్వినియోగం చేసుకోవడం ఎలా?" అనే అంశాల్లో ఒకదానిపై వ్యాసం రాయవచ్చు. ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులు "పౌరుల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయవలసిన కృషి" లేదా "క్షేత్రస్థాయిలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడం ఎలా?" అనే అంశాల్లో పాల్గొనవచ్చు. వ్యాసాలు 500 పదాలకు మించకుండా ఉండాలి. ప్రతి విభాగంలో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ పోటీల్లో పాల్గొనే వారందరూ కూడా తాము రాసే ఎస్సే రైటింగ్ ని తప్పని సరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలకు యువతకు ఆహ్వానం:

పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సామాజిక సమస్యలపై సృజనాత్మకత ద్వారా అవగాహన కల్పించేందుకు జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నారు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాల నిర్మూలన, సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీస్ శాఖ ప్రతిష్ఠను ప్రతిబింబించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలు రూపొందించవచ్చు. షార్ట్ ఫిల్మ్‌లు మూడు నిమిషాలకు మించకుండా ఉండాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు, వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలని ఎస్పీ సూచించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు కేవలం నివాళులకే పరిమితం కాకుండా, ప్రజల్లో పోలీసుల త్యాగాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను బలోపేతం చేసే వేదికలుగా నిలవనున్నాయి విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి త్యాగాలు పోలీస్ శాఖకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంస్మరణ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 13:
రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు గాదె అనిత ఇంద్రయ్య,మెంటే అండాలు కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మంజూరి అయ్యిన చెక్కులను స్థానిక బొడ్రాయి వద్ద లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు యాదాసు యాదయ్య , ప్రధానకార్యదర్శి కంభంపాటి రమేష్,వార్డు సభ్యులు కట్ట అరుణ్ కుమార్,జమాలొద్దీన్ , బాదే బిక్షం,భాషపాక యాదయ్య,రచ్చ రమేష్, నోముల అశోక్ రెడ్డి, మేకల ముత్యాలు,బత్తిని అంజయ్య,యండి జఫర్, గాదె ప్రభాకర్,కునూరు భాస్కర్,చింత మునేష్, శ్రీధర్ చారి,మేకల జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ యోధుడు దొమ్మాటి కిరణ్ కుమార్‌కు ఘన సన్మానం

అట్టహాసంగా జన్మదిన వేడుకలు! - తెలంగాణ రాష్ట్ర సాధనలో కిరణ్ కుమార్ కీలక పాత్ర: ప్రొఫెసర్ కోదండరాం

- స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కోదండరాం



మీడియా టుడే, తార్నాక, అక్టోబర్ 13:

తెలంగాణ జేఏసీ మాజీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం కిరణ్ కుమార్ రావును ఘనంగా సన్మానించి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన ఉద్యమంలో దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, వంటావార్పు తదితర ఆందోళన కార్యక్రమాల్లో ఆయన మరుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివిధ నిరసన కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామని, ప్రజల పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కోదండరాం గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కీర్తి శ్రీనివాస్, దాసారం శ్రీనివాస్, వెంకటాపురం రవి, సురేష్ ఇడపాక, నర్రా శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, ఎరువ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ఆదేశించారు.

వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 13

మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, పర్యాటక శాఖ ఎండీ వల్లూరు క్రాంతి జిల్లా అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, బతుకమ్మ వేడుకల నిర్వహణపై పలు సూచనలు చేశారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్టోబర్ 14న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, అక్టోబర్ 15న జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, అక్టోబర్ 16న జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన తేదీల్లో వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్



తెలిపారు తెలిపారు జడ్పీ సీఈఓ యాదయ్య, డీపీఆర్వో సీతారాం, డీ వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, డీ డబ్ల్యూ ఓ సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ ఆయురారోగ్యాల కోసం కాచిగూడలో 'రుద్ర హోమం'

హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 13

కాచిగూడ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ కాచిగూడలో ప్రత్యేక రుద్ర హోమం వైభవంగా జరిగింది .దేవీనవరాత్రులను పురస్కరించుకుని, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి. సందకిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తన సతీమణి కావ్య రెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులమంత్రోచ్చారణల నడుమ రుద్ర హోమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిరోజూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. దేశాన్ని పురోగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా ఆయన తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ దేవీ నవరాత్రుల పవిత్ర సందర్భంలో అమ్మవారి ఆశీస్సులతో నరేంద్ర మోడీకి మరింత శక్తి సామర్థ్యాలు లభించాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే ఆయురారోగ్యాలను అమ్మవారు ప్రసాదించాలని ప్రార్థించినట్లు చెప్పారు.ప్రధాని మోడీ ఆరోగ్యంగా ఉండాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే శక్తిని అమ్మవారు ఇవ్వాలని నందకిషోర్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొనిఅమ్మవారితీర్థప్రసాదాలు స్వీకరించారు.

గీతంలో డిజైన్ థింకింగ్ పై ఎండీపీ

మూడు రోజుల కార్యక్రమంలో సంస్థాగత సవాళ్ల పరిష్కారానికి శిక్షణ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 13 :

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) లోని వ్యాపార భాగస్వామ్య కేంద్రం (సీబీఈ) ఆధ్వర్యంలో 'సంస్థాగత ఆవిష్కరణ కోసం డిజైన్ థింకింగ్: భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సంస్థల కోసం మానవ-కేంద్రీకృత సమస్య పరిష్కారం' పేరిట మూడు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ)ని నవంబరు 26 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమం, డిజైన్ థింకింగ్ లోని ఐదు దశలైన-సహానుభూతి (ఎంపథైజ్), నిర్వచించడం (డిఫైన్), ఆలోచనలు చేయడం (ఐడియేట్), నమూనా తయారు చేయడం (ప్రోటోటైఫ్), పరీక్షించడం (టెస్ట్) ద్వారా సంస్థాగత సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన మానవ-కేంద్రీకృత విధానంతో ఇందులో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇందులో సహానుభూతి మ్యాపింగ్, కస్టమర్ జర్నీ మ్యాపింగ్, సమస్యను గుర్తించడం, పున:రూపకల్పన చేయడం, సృజనాత్మక ఆలోచనలు చేయడం, వేగవంతమైన నమూనా తయారీ, వినియోగదారు పరీక్ష, ఆవిష్కరణ సంస్కృతి, అంతర్గత వ్యవస్థాపకత వంటి కీలక అంశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాప్ స్టోన్ టీమ్ ఛాలెంజ్, ఆచరణాత్మక కార్యాలయ అనువర్తనాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు డిజైన్ థింకింగ్ ను ఉపయోగించి సంస్థాగత సవాళ్లను పరిష్కరించడం, వినియోగదారు, వాటాదారుల అవసరాలను అర్థం చేసుకోవడం, వినూత్నమైన, ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించడం, నమూనాలను అభివృద్ధి చేసి పరీక్షించడం, వివిధ విభాగాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, సంస్థాగత ఆవిష్కరణ, మార్పును ప్రోత్సహిం చడం, తమ సంస్థల కోసం ఆచరణీ యమైన ఆవిష్కరణ ప్రణాళికలను రూపొందిం చడం వంటివి చేయ గలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని ఎంటర్ ప్రెన్యూర్ షిప్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, ఏరియా చైర్ డాక్టర్ సుభేందు కుమార్ మిశ్రా, ఆర్గనైజేషనల్ డెవలప్ మెంట్ అండ్ హెచ్ఆర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తపస్ బంధా సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము వంటి వివరాల కోసం 96500 89575ను సంప్రదించాలని లేదా ఎఎవ ఏస్త్రఱుఎ .వసబ కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

బీసీల సంక్షేమానికి రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: దిడ్డి రాంబాబు

బర్కత్‌పురలో నాయీ బ్రాహ్మణ సంఘ ఆత్మీయ కలయిక

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 13



హైదరాబాద్, రాష్ట్రంలో బీసీ కులాలు, ఉప కులాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తెలిపారు. బర్కత్‌పురలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని దిడ్డి రాంబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 'చేయూత' పింఛన్లు మరియు స్వయం ఉపాధి రుణాలు అందిస్తూ అండగా నిలుస్తోందన్నారు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి మరియు అభివృద్ధికి ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి తగిన న్యాయం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకానికైనా దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, నేరుగా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు బి. మాణిక్ రావు, గడ్డం కృష్ణ, రఘు, రాము, జి. శ్రీనివాస్, ఆంజనేయులు, దాస్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్ణీత కాల వ్యవధిలో

పూర్తి చేయాలని ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సర్వేయర్ లను ఆదేశించారు



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 13

మంగళవారం పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామం, ఘనపూర్ మండలములోని మల్కాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. మల్కాపూర్ సర్వే మరో వారం రోజుల్లో పూర్తి అవుతుందని, వీరయపల్లి గ్రామం విస్తీర్ణం సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రేపటి నుండి పట్టా భూములలో ఎంజాయ్మెంట్ సర్వే జరుగుతుందన్నారు. గ్రామస్తులు, రైతులతో మాట్లాడిన ఆర్డీఓ రీసర్వే ద్వారా ప్రస్తుతం ఉన్న భూ సమస్యలు అదేవిధంగా రానున్న కాలంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు. అందువల్ల రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డిఓ వెంబడి తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

దేవి నవరాత్రుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు

- ఉప్పల్, రామంతాపూర్‌లో అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 13 :
దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లలో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు.



నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 13, 2026
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 189 మంది వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాలలో చేరడం వల్ల చేకూరే ఆర్థిక, సామాజిక ప్రయోజనాలపై ఈ సందర్భంగా వారికి సమగ్రమైన అవగాహన కల్పించారు.వయోవృద్ధులలో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక స్వావలంబన సాధించడం, సంఘాల ద్వారా పరస్పర సహకార ప్రాముఖ్యతను వివరించారు. వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే రకరకాల ప్రయోజనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు.వయోవృద్ధులతో బతుకమ్మలను స్వయంగా తయారు చేయించి, వారితో బతుకమ్మ ఆటపాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే-మహాభాగ్యం

గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 13 రామన్నపేట,ప్రతినిధి
కామినేని హాస్పిటల్(ఎల్బీనగర్) వారు గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం భినందనీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో కామినేని హాస్పిటల్స్ ఎల్బీనగర్ వారి సహకారంతో వెల్లంకి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి విచ్చేసి వైద్య సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కామినేని హాస్పిటల్స్ వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంఎంతో అభినందనీయమని,పేద ప్రజలకు ఇలాంటి వైద్య సేవలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మంగళంపల్లి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో బీపీ,షుగర్, కంటి పరీక్షలు,జ్వరం, జలుబు,నీరసం మరియు నొప్పులకు సంబంధించిన మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: తానూర్ మండలం (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 13, 2026
భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకానగర్ క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధికి రూ.25 లక్షల నిధులు

- మందముల పరమేశ్వర్ రెడ్డి కృషితో నిధుల మంజూరు

- కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, క్రైస్తవ మత పెద్దలు



ముదిరాజ్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బి.ఎం. కిరణ్, రాంచర్ల బలరాం, కూరెల్లి యాదగిరి, జెర్రిపోతుల చంద్రయ్య, కొండ్ర రాములు, పగడం రామ నరసయ్య, రెబల్ భాస్కర్, మహిళా నాయకురాలు శోభ, యువజన అధ్యక్షుడు నవకాంత్ రెడ్డి, తిజ్జు థామస్, మహేందర్, ఓర్సు రాజు, ఆసిఫ్, గుగ్గిల రాములు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే, చిలుకానగర్, అక్టోబర్ 13:
చిలుకానగర్ డివిజన్ పరిధిలోని క్రైస్తవ స్మశాన వాటికలో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కృషి, సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.ఈ నిధులతో స్మశాన వాటికలో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చిలుకానగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఇప్పటికే డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, తాజాగా క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, క్రైస్తవ సమాజానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సహకరించిన పరమేశ్వర్ రెడ్డికి డివిజన్ ప్రజల తరఫున, క్రైస్తవ మత పెద్దల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఆయనకు మద్దతుగా నిలిచి, ఐకమత్యంతో డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో పాల్గొన్నవారు: చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు స్వర్ణలత రూపోస్, జనరల్ సెక్రటరీ మారపాక నాగయ్య పాల్, పాస్టర్లు జేమ్స్ రాజ్, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు మారపాక సాయిలు, ఫ్రాన్సిస్, గాంధీ, మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి బాలరాజ్, చిలుకానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్

రైతులకు న్యాయమైన 24 గంటల విద్యుత్ అందించాలి

చెల్పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా -రైతులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

రైతులకు న్యాయమైన 24 గంటల విద్యుత్ అందించాలి -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 13
రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జాతీయ రహదారి 353 పై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల రైతులు నిర్వహించిన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై రైతులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూరాష్ట్రంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలు, లో వోల్టేజీ కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని, పంట పొలాలకు సరిపడా నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి తక్షణమే 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వరి పంట చివరి దశలో ఉందని, మిర్చి పంటకు కూడా నీటి అవసరం అధికంగా ఉందని పేర్కొన్నారు. అక్టోబర్ నెలలో పంటలకు నీరు అత్యవసరమని, మరో నెల రోజుల తర్వాత నీటి అవసరం తగ్గే అవకాశం ఉన్నందున ఈ కీలక సమయంలో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందించలేని పరిస్థితిలో కనీసం 15 నుంచి 16 గంటలైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ, మధ్యలో పలుమార్లు కోతలు విధిస్తున్నారని విమర్శించారు. లో వోల్టేజీ కారణంగా విద్యుత్ మోటార్లుదెబ్బ తింటున్నాయని, రైతులకు అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ధర్నా చేస్తామని రైతులు ప్రకటించిన తర్వాత రాత్రిపూట విద్యుత్ సరఫరా చేసినప్పుడు, సాధారణ రోజుల్లో అదే విధంగా ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఎన్పీడీసీఎల్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని గండ్ర కోరారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక విద్యుత్ అధికారులు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.అవసరమైతే గృహ, పారిశ్రామిక విద్యుత్ వినియోగంలో తగిన సర్దుబాట్లు చేసైనా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ అందించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న యాప్ విధానం కారణంగా యూరియా, డీఏపీ వంటి ఎరువులు పొందడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కొందరు వ్యాపారులు ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్, ఎరువుల సమస్యలతో రైతులు సతమతమవుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని ప్రస్తుత ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు.రైతుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే తాము రోడ్డుపైకి రావాల్సి వచ్చిందని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈ కీలక సమయంలో సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

24 గంటల విద్యుత్ అందించలేని అసమర్థ ప్రభుత్వం అంటూ విమర్శించారు.

బాసర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

గోదావరి పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖల ఈఈలు సుభాష్, అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా: బాసర:
(మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 13, 2026
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.మంగళవారం బాసరలో పర్యటించిన కలెక్టర్, ముందుగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని సూచించారు. ఆలయ నిర్మాణ పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి నది తీరంలోని పుష్కర ఘాట్లను పరిశీలించి, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని నిరంతరం

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా: తానూర్ మండలం (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 13, 2026
భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాలెం సోలార్ ప్లాంట్‌లో వరుస చోరీలు

రూ.10 లక్షల విలువైన కేబుల్స్ అపహరణ

వరుస చోరీలతో నిర్వాహకులు ఆందోళన పోలీసులకు ఫిర్యాదు

మీడియా టుడే ఎర్రుపాలెం:
ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలోని మణితేజ--లక్ష్మి 2.4 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌లో మరోసారి కేబుల్స్ చోరీ ఘటన కలకలం రేపింది. సుమారు రూ.10 లక్షల విలువైన కేబుల్స్ అపహరణకు గురైనట్లు ప్రాజెక్టు నిర్వాహకులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ప్లాంట్‌లోని 200 మీటర్ల ఆర్ఎస్485 కేబుల్‌తో పాటు 2,000 మీటర్ల పాలిక్యాప్6 ఎస్ క్యూ. ఎం ఎం డి సి కేబుల్స్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. గతంలోనూ



ఇదే ప్లాంట్‌లో సుమారు ఆరు నెలల క్రితం రూ.5 లక్షల విలువైన డిసి కేబుల్స్ చోరీకి గురయ్యాయని తెలిపారు. అప్పట్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ, ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతోనే మరోసారి చోరీ జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరుస చోరీలతో తీవ్రంగా నష్టపోతున్నాం స్పచ్ఛమైన, పర్యావరణహితమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సమాజానికి అందించాలనే లక్ష్యంతో సోలార్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నామని బాధితులు తెలిపారు .అయితే, వరుస చోరీల కారణంగా భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేబుల్స్ అపహరణతో విద్యుత్ ఉత్పత్తికి కూడా అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు.ఈ ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించి, క్షేత్రస్థాయిలోసమగ్ర విచారణ జరిపి చోరీకి పాల్పడిన వారిని గుర్తించాలని బాధితులు కోరారు. చోరీకి గురైన కేబుల్స్‌ను రికవరీ చేసి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్లాంట్‌కు తగిన భద్రత కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

తక్కెళ్ళపాడు లో మెగా ఉచిత వైద్య శిబిరం



ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో డాక్టర్ ప్రశాంత్, మరియు అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనుభవ జ్ఞులైన వైద్యులచే బనిగిం డ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రశాంత ్ఆధ్వర్యంలో జలుబు, దగ్గు, తలనొప్పి, జ్వరం, బిపి ,షుగర్ వంటి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా రోగాలకు సంబంధించిన మందులను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ దినచర్యలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమాలను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలోస్థానిక సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, హెచ్ఇఓ భాస్కరరావు, సూపర్వైజర్ లంక కొండయ్య, హెల్త్ అసిస్టెంట్ గోపాల్ రావు, పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు మాణిక్యం, రాణి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

సోమశిలలో టూరిజం చాలా బాగుంది

పోలవరం(జనసేన) ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 13):
టూరిజం అభివృద్ధి గురించి వివరించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ. సంగమేశ్వరం ఆలయాన్ని నదిలో నుంచే విక్షించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిల క్షేత్రాన్ని నేడు ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలరాజు దంపతులు మంగళవారం సందర్శించారు. టూరిజం బోటింగ్ లో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహతో కలిసి కృష్ణనది లో ఉన్న సంగమేశ్వర ఆలయాన్ని విక్షించి ఆలయ చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు.టూరిజం పరంగా సోమశిల గ్రామం చాలా అభివృద్ధి చెందింది అని వారు అన్నారు.అనంతరం ఏకో పార్క్ నుంచి వాచ్ టవర్ దగ్గరికి వారిని తీసుకెళ్లి అక్కడి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం అభివృద్ధి గురించి వారికి వివరించారు.

రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు భీమవరం విద్యార్థులు

మీడియా టుడే ఎర్రుపాలెం:



రాష్ట్ర స్థాయిలో45వ జూనియర్ ఖో ఖో పోటీలకు భీమవరం విద్యార్థులు ఐదుగురు సెలెక్ట్ అయ్యారని పిడి నరాల సాంబశివరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన ఖమ్మం జిల్లా కల్లూరు మినీ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ ఖోఖో జట్ల ఎంపికకు ఉమ్మడి జిల్లా నుంచి 70 మంది విద్యార్థులు పోటీపడ్డారన్నారు. అందులోప్రతిభ కనపర్చిన వారిని ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.ఈనెల 15 తేదీ నుండి 17వ తేదీ వరకు హైదరాబాదులోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరం విద్యార్థులు శీలం తేజశ్రీ ,గండు రాధిక, తలపరెడ్డి సంజన, శీలం శ్రావణి,వేమిరెడ్డి మౌనిక ఖమ్మం జిల్లా జట్టు తరపున తమ విద్యార్థులు ఆడనున్నారని ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేంద్ర తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన చిన్నారులను భీమవరం గ్రామ సర్పంచ్ వంగల నాగేశ్వరరావు ఏపిపిసి చైర్మన్ తులసమ్మ, పాఠశాల సిబ్బంది అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా విజయకేతనం ఎగరవేసి గ్రామానికి ,పాఠశాలకు,మండలానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆకాంక్షించారు

మీడియా టుడే
బుధవారం, అక్టోబర్ 14 2026

మహిళల కోరిక మేరకు నూతన బతుకమ్మ కుంట ఏర్పాటు

చప్టా సర్పంచ్ మేత్రి సునీతమ్మ చొరవపై గ్రామస్తుల ప్రశంసలు



నారాయణఖేడ్: మహిళల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కోసం నూతన కుంటను ఏర్పాటు చేసిన చప్టా గ్రామ సర్పంచ్ మేత్రి సునీతమ్మపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. గ్రామ మహిళల కోరిక మేరకు ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో సోమవారం నూతన బతుకమ్మ కుంటను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా, సౌకర్యవంతంగా జరుపుకునేందుకు సర్పంచ్ తీసుకున్న చొరవ పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేయడంతోపాటు ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పారిశెట్టి బసవరాజ్, మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి, వార్డు సభ్యులు పండరెడ్డి, దత్తు శిరీష, రవి కిరణ్, ప్రతాప్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరం

వెంటనే తరలించాలి-బీజేపీ నాయకుల డిమాండ్..

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 13



పట్టణంలోని తాసిల్ చౌరస్తా సమీపంలో పెట్రోల్ బంక్ పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వెంటనే తొలగించాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి లింగంపేట శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణం తహసీల్ చౌరస్తాలోని ఎంఆర్ఓ కార్యాలయం వద్ద పురాతన కట్టడాన్ని తొలగించి,నూతనంగా 'ఇండియన్ పెట్రోల్ బంక్' నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇచ్చారు అన్నారు అయితే, ఈ నిర్మాణ పనుల సమీపంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న డ్రైనేజీపైనే ప్రమాదకర రీతిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం పట్ల స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు ఉత్తమవుతున్నాయని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఈ ప్రధాన రహదారిని వెడల్పు చేసే సమయంలో డ్రైనేజీపై ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వాహనదారులకు,కాలినడకన వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా మురుగునీటి కాలువపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం భద్రత పరంగా కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు .ప్రజల ఇబ్బందులను,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే అక్కడి నుంచి తొలగించి సురక్షితమైన ప్రదేశానికి తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకులు ఆంకర్ సుధాకర్,చిట్టి శేఖర్ రావు,సతీష్,కిషోర్ సింగ్,బుర్ర ప్రమోద్ గౌడ్,గోడిసెల నాగరాజ్, షేర్ల మహేష్,మారంపల్లి రాకేష్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడ్ల రెగడి తాండ లో జ్వాలా ముఖి (జగదంబ)జాతర

జరుపుకున్నా మథురా లంబాడిలు



కంగ్టి :కంగ్టి మండలం లోని ఎడ్లరెగడి తాండ లో మంగళవారం నాడు జ్వలముఖి జగదంబమాత, కాళుబాబా, రాం సింగ్ బాబా,మాన్ సింగ్ మహారాజ్ ల జాతర ను మథురా (లబానా) వారు ఘనంగా జరుపుకున్నారు. ఈజాతరను ఈ చెందిన వారు మూడు రోజులుగా జరుపుకుంటారు, ఈ జాతర ను ఆయా జిల్లాల నుండి అనగా నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, సంగారెడ్డి కీ చెందిన మథురా లంబాడిలు పాల్గొని, తమ సప్నకృత్య నాట్యం అయినా ఖేల్.... కుద్ టీం ను ఎంపిక చేసి వారికీ ఫోటిని నిర్వహించడం జరుగుతుంది, ఈ గొప్ప కార్యక్రమం ను ఆలయ పిటాది పతి మంగళచంద్ మహారాజ్, ఆలయ పూజారి జోహార్ సింగ్ మహారాజ్, తాండ వాసులు ఘనంగా జరుపుతారు. మూడు రోజులు గా నిత్యం అన్నదాన మహాప్రసాదం వితరణ చేస్తారు.

రైతులకు కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలి

సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 13):



రైతులకు ప్రభుత్వం 24 గంటల కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు వేసిన పంట పూర్తిగా ఎండిపోతున్నదని, ముఖ్యంగా వరి, వేరుశనగ, మినుము, పంటలు వేశారని అవి పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా కరెంట్ పై ఆధారపడి జీవిస్తున్న ల్యాండ్రీ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, పూర్తిగా మూసి వేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని అంతరాయం లేకుండా కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 13:



శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. కథక్ మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. అర్చన మిశ్ర శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, గురువందనా, జగత్ జనని, దుర్గ స్తుతి, కాళీ ద్రుపద్, చతురంగ అంశాలను కళాకారులూ మోనిశిత, వంశీ కృష్ణ, అనూష, రితిక, ఇషని, ఆకాంక్ష, పాయల్, నిత్యా, దృశ్య, వీరాజైన్ మొదలైన వారు ప్రదశించారు. ప్రవల్లిక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పూర్వ రంగం, అంబే జగదాంబ, సూర్యాష్టకం, అమ్మ నీరాజనం, మామవతు సరస్వతి, తారంగం, జతిస్వరం మొదలైన అంశాలను నక్షత్ర, సహస్ర, హంసిని, యుక్త, ఆరాధ్య, అవర్ణిక, ధరణి, చిన్మయి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

రూ.5.91 కోట్ల బస్ డిపో నిర్మాణంలో నాణ్యత ఏదీ

పనుల తీరుపై ఆరోపణలు.. నిర్మాణాల నాణ్యతపై అనుమానాలు!

ప్లింత్ బీమ్స్ జాయింట్లు, కాంక్రీట్ పనులపై స్థానికుల ఆందోళన

ఉన్నతాధికారులు స్పందించి నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్

మీడియా టుడే, ఏటూరునాగారం:



ములుగు జిల్లా ఏటూరునాగారంలో రూ. 5 కోట్ల 91 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నూతన బస్ డిపో నిర్మాణ పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు కేటాయిస్తుండగా, ఆ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

కోట్లాది రూపాయలతో నిర్మాణం.. నాణ్యతపై ప్రశ్నలు!

ఏటూరునాగారం ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు చేపట్టిన నూతన బస్ డిపో నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉపయోగకరంగా ఉండనుంది. అయితే, నిర్మాణ పనుల తీరుపై స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంలోని కీలకమైన కాంక్రీట్ పు

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు పిల్లలకు నిర్దేశిత వయసులో తప్పనిసరి బయోమెట్రిక్ అప్ డేట్లు చేయాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 13:

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తిచేయడంతో పాటు, పిల్లలకు నిర్దేశిత వయస్సులో తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఆధార్ నమోదు పురోగతి, ఆధార్ సేవల విస్తరణ, బయోమెట్రిక్ అప్‌డేట్లు, ఆధార్‌కు సంబంధించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని వయస్సుల వారికి ఆధార్ నమోదు పూర్తయిందా లేదా అనే అంశాన్ని పరిశీలించి, ఇంకా నమోదు కాని అర్హులైన వ్యక్తులను గుర్తించి ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. చర్చించనున్నారు. పిల్లలకు నిర్దేశిత వయస్సులో తప్పనిసరిగా చేయాల్సిన మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ల పురోగతిని సమీక్షించి, అర్హులైన పిల్లలందరికీ ఈ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారుల ఆధార్ జనరేషన్ స్థితిని సమీక్షించి, ఇంకా ఆధార్ నమోదు కాని చిన్నారులను గుర్తించి నమోదు ప్రక్రియను పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఆధార్ కొత్త నమోదు, ఆధార్ వివరాల సవరణలు, అప్‌డేట్లకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఆధార్ నమోదు మరియు అప్‌డేట్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పోలీస్, ఖ×ణూ× హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ ప్రాజెక్ట్ మేనేజర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా సి ఎస్ సి ఈ-గవర్నెన్స్ కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం కమిటీ నూతన కార్యవర్గం

ముస్లింల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కమిటీ సభ్యులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 13:



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పట్టణ ముస్లిం కమిటీ నూతన కార్యవర్గం మంగళవారం మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పలు అంశాలపై చర్చించారు. మహేశ్వరం గ్రామంలోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా చర్చించారు. గ్రామంలో ముస్లిం సమాజానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, సమాజ అభివృద్ధి కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జావిద్, షేక్ అస్లాం బావజీర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ సత్తార్, వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ కలేక్, సహాయ కార్యదర్శులు షేక్ అహ్మద్, మహమ్మద్ మోయిన్ ఖాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, జామా మసీదు మౌజన్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి, మస్జిద్-ఏ-మన్నాన్ ఇమామ్ మహమ్మద్ సజ్జద్ అన్వర్, గ్రామ యువకులు సయ్యద్ జావిద్ అలీ, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ అబ్దుల్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవీ అవతారంలో అమ్మవారి దర్శనం

-పూజలో పాల్గొన్న బెల్దే నరేష్ సౌజన్య దంపతులు

మర్కుక్ అక్టోబర్ 13 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు బెల్దే నరేష్ సౌజన్య దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని, అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు. ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా అన్నపూర్ణ దేవి అవతారంలో అలంకరణ

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 13



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం హరిహర త్రిశక్తి ఆలయంలో వెలసిన మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి ముగ్గుర మ్మలు వెలసిన ఆలయ ఆవరణలో శరన్న వరాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతారం అలంకరణలో ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం చతుషష్టి పూజా పల్లకి సేవ నిర్వహించబడినది గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్నారు. ఆలయ నిర్వాహకులు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్ శర్మ, అనురాధమనోహరి, శ్రీనివాస గుప్తా అర్చకులు దత్తాత్రేయ శర్మ ప్రమోద్ కుమార్ రాకేష్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో 15 రోజుల్లో కారుణ్య నియామకాలు: -భట్టి విక్రమార్క

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 13 :



సింగరేణి కార్మికులకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని, మారుపేర్ల సమస్యకు అదే గడువులో పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కరోనా సమయంలో విధులకు హాజరుకాక డిస్మిస్ అయిన వారికి వన్‌టైమ్ ఆప్షన్ కింద తిరిగి ఉద్యోగం కల్పిస్తామన్నారు. 1,250 ఎకరాల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి, నెహ్రూ హౌసింగ్ కాలనీ నిర్మిస్తామని చెప్పారు. ఏరియా ఆస్పత్రులను అభివృద్ధి చేసి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

మొహమ్మద్ అహ్మద్ హాకీఖా వేడుకలకు హాజరైన షేక్ హాజీ బాబా

చేగూరు గ్రామంలో ఘనంగా హాకీఖా వేడుకలు.. చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) ,అక్టోబర్ 12 న్యూస్ :



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం చేగూరు గ్రామంలో సోమవారం రాత్రి మొహమ్మద్ యూసుఫ్ కుమారులు మొహమ్మద్, అహ్మద్‌ల హాకీఖా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా హాజరై చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న షేక్ హాజీ బాబా చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వేడుకల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బంధువులు షేక్ గౌస్, సయ్యద్ వాజిద్, సయ్యద్ ఉమర్, షేక్ జహంగీర్, షేక్ మూస, షేక్ దావూద్, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి.

ఐదు పైసల నాణాలతో అరచేతిలో ఆరు అంగుళాల బతుకమ్మ

కనుమరుగైన ఐదు పైసలతో కనువిందు చేసిన

రామకోటి రామరాజు వినూతన కళాసృష్టి అద్భుతం

52 సంవత్సరాల క్రితం నాటి నాణాలు



గజ్వేల్ అక్టోబర్ 13మీడియా టూ డే

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతి ఆరాధనకు పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా ఓ వినూత్న కళారూపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పూలతో బతుకమ్మను పేర్చడం మన సాంప్రదాయమైతే దశాబ్దాల క్రితం చలామణిలో ఉన్న ఐదు పైసల నాణాలతో బతుకమ్మను తీర్చిదిద్దడం ఓ అరుదైన సృజనాత్మక ప్రయోగం. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ వినూత్న కళారూపాన్ని మంగళవారం రూపొందించి అందరినీ అబ్బురపరిచారు. నేటి తరానికి అరుదుగా కనిపించే 52 సంవత్సరాల క్రితం నాణాలు 1974 నాటి ఐదు పైసల నాణాలతో అరచేతిలో ఇమిడిపోయేలా ఆరు అంగుళాల ఎత్తులో బతుకమ్మను రూపొందించడం రామకోటి రామరాజు ఏకాగ్రత ఓర్పు, కళాత్మక ఆలోచన స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత 30 ఏళ్లుగా ఎన్నో విభిన్న చిత్రాలు, వినూత్న కళారూపాలను రూపొందిస్తూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న రామకోటి రామరాజు ఈ నాణాల బతుకమ్మతో మరోసారి తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భక్తి సంప్రదాయం సృజనాత్మకత కలగలిసిన ఈ ప్రయత్నం బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేక కళాత్మక శోభను జోడిస్తోంది.

భూముల రీ బి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 13



:భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూముల రీ-సర్వే, 22-ఏ, జి.ఓ. నెం. 59 తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే పనులు చేపట్టాలని, ఇందుకోసం రెండు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి సమాంతరంగా సర్వేప్రక్రియనుకొనసాగించాలని సూచించారు. మండల స్థాయిలో తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్, లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రీ-సర్వే పనులను పర్యవేక్షించాలన్నారు. నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం సర్వే పనులు సజావుగా జరిగేలా చూడటంతో పాటు, ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. 22-ఏ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించేటప్పుడు సంబంధిత రికార్డులు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జి.ఓ. నెం. 59 కింద అందిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సింగరేణి భూముల క్రమబద్ధీకరణతో పాటు జి.ఓ. 59 దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ మెమోలు, మార్గదర్శకాలు, నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు, చేపట్టిన పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమకుమారి, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

రైతులకు మరో మూడు గంటల విద్యుత్ సరఫరాపై పరిశీలన చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్

నారాయణఖేడ్, అక్టోబర్ 13:



తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి తాగునీటి అవసరాలు అధికమయ్యే అవకాశాల నేపథ్యంలో ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రానున్న వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు నీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

రైతులకు అదనంగా మూడు గంటల విద్యుత్

వ్యవసాయ రంగంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అందిస్తున్న విద్యుత్ సరఫరా సమయానికి అదనంగా మరో మూడు గంటలు పెంచే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కోరారు. వేసవిలో పంటలకు నీరందించేందుకు విద్యుత్ ఎంతో కీలకమని, రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపైనా చర్చ

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపైనా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో నాయకులు చర్చించారు. ఎన్నికల నిర్వహణ, పార్టీ పరమైన సమన్వయం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల తాగునీటి అవసరాలు, రైతుల విద్యుత్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రానున్న పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న గాలిపల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 13
గాలిపల్లి గ్రామం లోని నవదుర్గ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లిగ్రామ ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ అమ్మవారిని దర్శించుకోని మంగళవారం రోజు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కోసం 2 రైస్ బ్యాగ్ లు తో పాటు 2,000 ఇచ్చినారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పర్శరాంగారి శ్రీనివాస్ రెడ్డి , అన్నాడి నిర్మల - సంపత్ రెడ్డి, బోలుమాల వరలక్ష్మి - అర్జున్, కొట్టపెల్లి పద్మ - బాబు, సుధగోని శ్రీకాంత్, కర్రవుల శ్రీకాంత్ ఉత్సవ కమిటి సభ్యులు కొట్టపెల్లి రాములు, కొట్టపెల్లి ఆంజనేయులు, బోలుమల జలంధర్, బట్టు అజయ్, పారునంది ప్రదీప్, బట్టు జగన్, అందే ముకేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నూతన పర్యాటక విధానాన్ని రూపొందించాలి

పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

శ్రీమతి వాణి ప్రసాద్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 13:
రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రాష్ట్రానికి ప్రత్యేకగుర్తింపునిచ్చే పండుగలు,సంప్రదాయాలు, జానపద కళలు, ప్రాచీన పాటలు, స్థానిక ఆహారపు అలవాట్లను పర్యాటకులతో పరిచయం చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి వాణీ ప్రసాద్ సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి పర్యాటక రంగం అభివృద్ధి, బతుకమ్మ పండుగ నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపర్యాటక రంగ అభివృద్ధి అంటే కేవలం పెద్ద హోటళ్లు, రిసార్టుల ఏర్పాటుకే పరిమితం కాకూడదని, చిన్న హోటళ్లు, హోమ్‌స్టేలు కూడా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. కేరళ వంటి రాష్ట్రాల్లో హోమ్‌స్టేల ద్వారా పర్యాటక రంగం గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు పర్యాటకులు వచ్చేలా ప్రోత్సహించి, అక్కడి స్థానిక జీవనశైలి, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ప్రత్యేకమైన ఆహార రుచులను ఆస్వాదించే అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా హోమ్‌స్టేల ఏర్పాటును ప్రోత్సహించడంతో పాటు, వాటిని పర్యాటక శాఖ ద్వారా అధికారికంగా నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.హోమ్‌స్టేల ఏర్పాటుకు ఆసక్తి చూపే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోగా పరిశీలన పూర్తి చేసి అనుమతులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హోమ్‌స్టేలను వాటి సదుపాయాలు, ప్రమాణాల ఆధారంగా సిల్వర్, గోల్డ్ అనే రెండు కేటగిరీలుగా విభజించనున్నారు.హోమ్‌స్టేల పరిశీలన, నమోదు, అనుమతుల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పర్యాటక అధికారి, సంబంధిత పంచాయతీ లేదా మున్సిపల్ అధికారి, స్థానిక పోలీసు అధికారితో కూడిన బృందం ద్వారా పరిశీలన చేపట్టాలని నిర్ణయించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, పర్యాటక శాఖ అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు హోమ్‌స్టేల ప్రోత్సాహం, రిజిస్ట్రేషన్ విధానం, గ్రామీణ పర్యాటక అభివృద్ధి, స్థానిక సంస్కృతి పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలు, సహజ పర్యాటక ప్రాంతాలు,గ్రామీణ జీవనశైలి, పండుగలు, కళలు, సంప్రదాయాలను సమగ్రంగా అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ఆమె పేర్కొన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ ఆకాంక్షించారు.ఈ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ నెల 16న ఐడిఓసి కార్యాలయంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా యువజన,పర్యాటక అధికారి రఘు,డిఆర్డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పొందిన లబ్ధిదారుల జాబితా పై సమగ్ర విచారణ జరిపించాలి

సబ్సిడీ వేరుశెనగలు,,,, వంట నూనెల కేనా??

బీజేవైఎం నాయకులు కర్ణకంటి నరేష్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేవైఎం నాయకులు కర్ణకంటి నరేష్ మాట్లాడుతూ,, పంట పొలాల్లో ఉండాల్సిన వేరుశనగ సబ్సిడీ విత్తనాలు కొందరు గృహ అవసరాలకు వినియోగిస్తున్నారని, మరికొందరు సబ్సిడీ విత్తనాలను వంటనూనెగా మారుస్తూ, మరికొందరు బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ అర్హులైన రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలను పక్కదారి పట్టిస్తున్నారని నరేష్ అన్నారు, ఈ వ్యవహారం అంతా అధికారుల కనుసనల్లో నడవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని వారు అన్నారు, కొందరు అనర్హులైన రైతులకు సబ్సిడీ విత్తనాలను అందించడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా సఫలమయ్యారని నరేష్ అన్నారు,, సబ్సిడీ వేరుశనగ విత్తనాలు తీసుకున్న లబ్ధిదారుల జాబితాను బహిర్గతం చేయాలని ఎవరెవరు ఎన్ని బ్యాగులు తీసుకున్నారు ఎన్ని ఎకరాలలో వారు పంట సాగు చేస్తున్నారు అధికారులు పూర్తిస్థాయిలో పంట సర్వే నిర్వహించాలని నరేష్ అన్నారు, అనర్హులకు సబ్సిడీ విత్తనాలు అందించిన అధికారులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కర్ణకంటి నరేష్ డిమాండ్ చేశారు,, సబ్సిడీ విత్తనాలు పొందిన లబ్ధిదారుల జాబితాపై వ్యవసాయ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని రైతు సంక్షేమమే ధ్యేయమని చెప్పుకునే ప్రజాపాలనలో క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నరేష్ అన్నారు, అర్హులైన రైతులకు సబ్సిడీ విత్తనాలు అందక సకాలంలో సాగు చేయలేక రైతులు లబోదిబో అంటుంటే ,పక్కదారి పడుతున్న విత్తనాలను అరికట్టాల్సిన అధికారులే చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు,,, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కొందరు అనర్హులు ఈ సబ్సిడీ విత్తనాలను బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని వారన్నారు,, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అర్హులైన రైతులకు సబ్సిడీ విత్తనాలు అందే వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నరేష్ హెచ్చరించారు ఇట్టి విషయం పైన జిల్లా పాలనాధికారికి అర్హులైన రైతులతో కలిసి ఫిర్యాదు చేయనన్నట్టు వారు ప్రకటనలో తెలిపారు

జాతీయ వేదికపై దామరకుంట విద్యార్థిని సింధూజ ప్రతిభ

రైతుకు పది పనులుఒకే పరికరం

బహుళార్థక వ్యవసాయ పరికరానికి జ్యూరీ సభ్యుల ప్రశంసలు

విద్యార్థినికి మార్గదర్శకుడిగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్య



మార్కుక్ అక్టోబరు 13 మీడియా టూ డే
రైతుకు శ్రమ తగ్గించి, సమయం ఆదా చేసి, వ్యవసాయ పనులను సులభతరం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన వినూత్న ప్రాజెక్టుతో దామరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బోయిన సింధూజ జాతీయస్థాయిలో తన ప్రతిభను చాటుతోంది. బహుళార్థక వ్యవసాయ పరికరాన్ని రూపొందించి, 12వ జాతీయస్థాయి ఇన్‌స్పైర్ మానక్ ప్రదర్శనలో జ్యూరీ సభ్యుల ప్రశంసలు అందుకుంది. గ్రామీణ సమస్యకు శాస్త్రీయ పరిష్కారాన్ని చూపుతూ సింధూజ ప్రదర్శించిన ఆలోచన పలువురి దృష్టిని ఆకర్షించింది.

ఒకే పరికరంతో పది రకాల పనులు!
సాధారణంగా వ్యవసాయంలో పురుగుమందులు, ద్రవ ఎరువులు పిచికారీ చేయడానికి ప్రత్యేక పరికరాలను ఉపయోగిస్తుంటారు. ఇతర పనుల కోసం వేర్వేరు సాధనాలు అవసరమవుతాయి. దీనివల్ల రైతులకు అదనపు ఖర్చుతో పాటు సమయం, శ్రమ కూడా ఎక్కువగా వెచ్చించాల్సి వస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం చూపాలనే ఆలోచనతో సింధూజ 'బహుళార్థక పురుగుమందుల పిచికారీ యంత్రం -- బహుళ ప్రయోజన వ్యవసాయ పరికరం' అనే ప్రాజెక్టును రూపొందించింది.ఈ పరికరం కేవలం ద్రవాలను పిచికారీ చేయడానికే పరిమితం కాకుండా, కలుపు తీసే యంత్రం, గ్రాస్ కట్టర్, మినీ డోజర్, ఇలా , ఇలా పది రకాల వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా రూపొందించడం దీని ప్రత్యేకత. ఒకే పరికరంలో విభిన్న పనులకు అనువైన సదుపాయాలను సమన్వయం చేయడం ద్వారా రైతులకు ఉపయోగకరమైన ప్రత్యామ్నాయాన్ని అందించాలన్నది విద్యార్థిని లక్ష్యం.

శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో సమస్యకు పరిష్కారం
ఈ ప్రాజెక్టు రూపకల్పనలో శాస్త్రీయ ఆలోచన, వనరుల సమర్థ వినియోగం, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా పరికరాల అనుసంధానం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. పిచికారీ వ్యవస్థ ద్వారా ద్రవాలను పంటలకు అందించడం, ఒకే పరికరాన్ని వివిధ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకునేలా రూపొందించడం దీని ప్రధాన ఉద్దేశం.వ్యవసాయ పనుల్లో ఉపయోగించే పరికరాలను సమన్వయం చేయడం వల్ల వాటి నిర్వహణలో సౌలభ్యం కలగడంతో పాటు, అవసరాన్ని బట్టి వేర్వేరు సాధనాలపై పెట్టే ఖర్చును తగ్గించే అవకాశం ఉంటుంది. అయితే, పరికరం వాస్తవంగా ఎంతమేర ఖర్చును తగ్గిస్తుంది, పిచికారీ సామర్థ్యం ఎంత, వివిధ పనుల్లో దాని పనితీరు ఎలా ఉంటుందనే అంశాలను క్షేత్రస్థాయి పరీక్షల ద్వారా నిర్ధారించాల్సి ఉంటుంది.

రైతుకు సమయం.. డబ్బు ఆదా చేయడమే లక్ష్యం
ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో సాగు ఖర్చులు తగ్గించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించడం రైతులకు ఎంతో అవసరం. చిన్న, సన్నకారు రైతులకు అందుబాటు ధరలో బహుళ ప్రయోజనాలు అందించే పరికరాలు ఉపయోగకరంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సింధూజ రూపొందించిన ప్రాజెక్టు వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఎలా అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించగలరో చాటిచెబుతోంది.ఈ పరికరాన్ని మరింత అభివృద్ధి చేసి, క్షేత్రస్థాయిలో పరీక్షించి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నది విద్యార్థిని ఆకాంక్ష. తన ఆలోచన మరింతమంది రైతులకు చేరితే వ్యవసాయ పనులను సులభతరం చేయడంలో తోడ్పడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది.

ప్రగతి మైదాన్‌లో జాతీయస్థాయి ప్రదర్శన
న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఉన్న ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ (ఐటీపీఓ) హాల్ నంబర్ 5లో అక్టోబరు 12న ప్రారంభమైన 12వ జాతీయస్థాయి ఇన్‌స్పైర్ మానక్ ప్రదర్శన, ప్రాజెక్టు పోటీలు అక్టోబరు 14 వరకు మూడు రోజులపాటు కొనసాగనున్నాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలపై ఆసక్తి, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.ఈ జాతీయస్థాయి వేదికపై తెలంగాణ రాష్ట్రం నుంచి 52 ప్రాజెక్టులు ప్రదర్శనకు ఎంపిక కాగా, సిద్దిపేట జిల్లా నుంచి నాలుగు ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో దామరకుంట విద్యార్థిని సింధూజ తన ప్రాజెక్టుతో పాల్గొనడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలుస్తోంది.

ఉపాధ్యాయుడి మార్గదర్శకత్వంలో వినూత్న ఆవిష్కరణ
దామరకుంట ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యరమాల చిన్న బ్రహ్మయ్య మార్గదర్శకత్వంలో సింధూజ ఈ ప్రాజెక్టును రూపొందించింది. విద్యార్థుల్లో పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు, దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను శాస్త్రీయంగా పరిశీలించి పరిష్కారాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.
ప్రయోగాత్మక అభ్యసనం, సృజనాత్మక ఆలోచన, సమస్య ఆధారిత అభ్యసనం ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయగలరని ఈ ప్రాజెక్టు మరోసారి నిరూపిస్తోంది.

విద్యార్థినికి అభినందనల వెల్లువ
జాతీయస్థాయి ప్రదర్శనలో సింధూజ ప్రాజెక్టుకు జ్యూరీ సభ్యుల నుంచి ప్రశంసలు లభించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి శ్రీ ఏ. వెంకట రాములు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పి. బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పత్తి నరసింహులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కవిత వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని బోయిన సింధూజతో పాటు మార్గదర్శక ఉపాధ్యాయుడు యరమాల చిన్న బ్రహ్మయ్యను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి వినూత్న ప్రాజెక్టులను రూపొందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.గ్రామీణ సమస్య నుంచి జాతీయస్థాయి ఆలోచన వరకు సాగిన సింధూజ ప్రయాణం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. పాఠ్యపుస్తకాల్లోని శాస్త్రాన్ని ప్రయోగాత్మకంగా అన్వయించి, సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించడమే నిజమైన శాస్త్రీయ విద్యకు నిదర్శనం.

చెన్నకేశవపురంలో నిమ్మ తోటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



నడిగూడెం, అక్టోబర్ 13. మీడియా టుడే:
సూర్యాపేట జిల్లా: నడిగూడెం మండలం, చెన్నకేశవపురం గ్రామంలో రైతు శ్ తంగెళ్ల చంద్రయ్య గారి నిమ్మ తోటలో శ్ర సిరిఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం (ఖఌఖ), గడ్డిపల్లి, ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిమ్మ తోటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ గోసుల రాజేష్ అధ్యక్షత వహించగా, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీ టీ. నాగయ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ మల్సూర్, ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి అనిత, ఉద్యాన విస్తరణ అధికారి శ్రీ అనిల్, సిరి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ ఎం. గోపి, కేవీకే శాస్త్రవేత్తలు శ్రీ సీహెచ్. నరేష్, శ్రీ ఎ. కిరణ్, రైతులు శ్రీ అర్జున్ రావు, శ్రీ మేకల గోవర్ధన్, శ్రీ మేకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ సీహెచ్. నరేష్ మాట్లాడుతూ, నిమ్మ తోటల్లో అధిక దిగుబడులు, నాణ్యమైన పండ్లు పొందాలంటే సమతుల్య ఎరువుల యాజమాన్యం, సరైన నీటి యాజమాన్యం, సకాలంలో కొమ్మల కత్తిరింపు, కలుపు నివారణ, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. మొక్కల వయస్సు, నేల స్వభావం, పంట స్థితిని బట్టి ఎరువులు, సూక్ష్మపోషకాలను సిఫార్సుల మేరకు అందించాలని వివరించారు.కేవీకే శాస్త్రవేత్త శ్రీ ఎ. కిరణ్ మాట్లాడుతూ, నిమ్మలో సిట్రస్ లీఫ్ మైనర్, సిట్రస్ సిల్లా, పండు తొలుచు ఈగలు, పొలుసు పురుగులు, పేనుబంక వంటి పురుగులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఆకులపై మచ్చలు, కొమ్మలు ఎండిపోవడం, పండ్లపై గాయాలు, ఆకులు ముడుచుకోవడం వంటి లక్షణాలను గుర్తించి, సమస్య తీవ్రతను బట్టి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గుమ్మటపు తెగులు, కొమ్మ ఎండు తెగులు, వేరుకుళ్లు వంటి సమస్యల నివారణకు తోటలో నీరు నిల్వ ఉండకుండా చూడటం, ఎండిన కొమ్మలను తొలగించడం, పనిముట్లను శుభ్రపరచడం, తోట పరిశుభ్రత పాటించడం ముఖ్యమని వివరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, తోటలో నీరు నిల్వ ఉండకుండా తగిన మురుగు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని, నేలలో తేమను బట్టి నీటిని అందించాలని, మొక్కల మొదళ్ల వద్ద అధిక తేమ పేరుకుపోకుండా చూడాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎండిన, వ్యాధి సోకిన కొమ్మలను తొలగించి తోట బయట నాశనం చేయాలని, కలుపు మొక్కలను నియంత్రించాలని, పురుగులు మరియు తెగుళ్ల లక్షణాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు.అదేవిధంగా, నిమ్మలో అరగుల యాజమాన్యం (పంట కొమ్మల నిర్వహణ, కత్తిరింపు మరియు తోట ఆకృతి నిర్వహణ) సక్రమంగా చేపట్టడం ద్వారా గాలి, సూర్యరశ్మి ప్రసరణ మెరుగుపడి, మొక్కల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. పంటకు అవసరమైన పోషకాలను నేల పరీక్ష ఆధారంగా అందించాలని, పూత, కాయ అభివృద్ధి దశల్లో నీటి ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పురుగుమందులు, శిలీంద్రనాశకాలను సమస్యను నిర్ధారించిన తర్వాత మాత్రమే, సిఫార్సు చేసిన మోతాదుల్లో, లేబుల్ సూచనలు మరియు భద్రతా జాగ్రత్తలను పాటిస్తూ వినియోగించాలని తెలిపారు.నంతరం శాస్త్రవేత్తలు రైతులతో కలిసి నిమ్మ తోటను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పురుగులు, తెగుళ్లు, పోషక లోపాలు, మొక్కల పెరుగుదలకు సంబంధించిన సమస్యలను చర్చించారు. రైతుల సందేహాలను నివృత్తి చేసి, తోట పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సూచనలు అందించారు.ఈ కార్యక్రమం ద్వారా నిమ్మ సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, పురుగులు, తెగుళ్ల వల్ల కలిగే నష్టాలను తగ్గించడం, నాణ్యమైన దిగుబడులు సాధించడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఎస్.ఐ.ఆర్ రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

నల్గొండ నాగయ్య, డి రవి పివైఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు.



కోదాడ, అక్టోబర్ 13 (మీడియా టుడే)-:
ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో 15న జరిగే ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, డి రవి పిలుపునిచ్చారు. స్థానిక లాల్ బంగ్లాలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఙజ×) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ౌజూవఎఔఖశ్రీ ×త్వఅంఙజవ =వఙఅంఅశీఅ - ౌ×=) జరుగుతోంది. మూడో విడత ౌ×= ముసాయిదా ఓటరు జాబితాలు విడుదలయ్యే నాటికి దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా ప్రజల పేర్లు ఓటరు జాబితాల నుంచి తొలగించబడ్డట్లు తెలిసిన విషయమే తెలంగాణ రాష్ట్రంలో కూడా సుమారు 73 లక్షల 39 వేల ఓట్లను తొలగించినట్టు గణాంకాలు తెలియజేస్తున్నాయి. బిజెపి యేతర రాష్ట్రాలలో ఓట్లను తొలగించడం జరుగుతుందని అన్నారు. తొలగించిన ఓట్లకు బాధ్యత వహిస్తూ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా గత నెల రోజులుగా విద్యార్థి,యువత రోడ్లపై కొచ్చి ఉద్యమాలు నిర్వహిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. అక్టోబర్ 10 వ తారీఖున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి సిద్ధమైన ఉద్యమకారులను అణిచివేయడం కోసం దేశ నగరమైన ఢిల్లీలో ఉన్న సుమారు 45 మెట్రో రైల్వే స్టేషన్లను మూసివేస్తూ నిత్యవసర రవాణాలను కూడా నిలిపివేసి ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని మరోసారి దేశానికి తెలియజేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే 237 రైళ్ల రాకపోకలను నిలిపివేయడం అంటే ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే ఓటు హక్కును కాలరయటమంటే భారత రాజ్యాంగంపై పరోక్షంగా కేంద్ర ప్రభుత్వం దాడి నిర్వహిస్తుందని మండిపడ్డారు. ఓట్లను కోల్పోయిన జాబితాలో ముఖ్యంగా ఆదివాసులు, దళితులు, మైనార్టీలు, మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న వారి యొక్క ఓట్లనే తొలగించడం అంటే ప్రభుత్వం ఈ వర్గాల ప్రజల ఓటు హక్కును కుట్రపూరితంగా తొలగించిందని అన్నారు. చనిపోయిన వారిని మినహాయించి తొలగించిన ఓట్లన్నీ పునరుద్ధరించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తున్న ఎన్నికల విధానాన్ని సంస్కరించాలి, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత ఉండాలి, ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలని, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాన్ని ముట్టడి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ముట్టడికి విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి వి రమేష్, జిల్లా కోశాధికారి బండి రవి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, మున్నా అశోక్, పొన్నం బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- సంప్రదాయ పాటలు, ఆటపాటలతో పండుగ శోభ.. వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 13(మీడియా టుడే):
దసరా పండుగను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐడీఓసీ సిబ్బంది, రెవెన్యూ, పౌరసరఫరాలు, వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలతో ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, డీపీఓ అనూష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

ఆర్.ఎస్.ఎస్ ప్రారంభిక వర్గ శిక్షణ శిబిరం.



మహబూబ్ నగర్, అక్టోబర్ 13(మీడియా టుడే):-
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కోస్గి ఖండ ఆధ్వర్యంలో గండీడ్ మండల కేంద్రంలోని విశ్వభారతి జూనియర్ కళాశాలలో మూడు రోజుల పాటు ప్రారంభిక వర్గ శిక్షణ శిబిరం నిర్వహించారు.
15 సంవత్సరాలు పూర్తయిన విద్యార్థులకు శారీరక, మానసిక శిక్షణ ఇచ్చేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశారు. కోస్గి, గుండుమల్, గండీడ్, మహమ్మదాబాద్ మండలాల నుండి 100 మందికి పైగా స్వయంసేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.వర్గ అధికారి చాపల శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవా భావనను ఆర్.ఎస్.ఎస్ నేర్పిస్తుందన్నారు. స్వయంసేవకులు దేశం కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముఖ్ స్వయం ప్రకాష్, ఖండ కార్యవాహ్ యాదయ్య బాలకృష్ణ గౌడ్, ఖండ ధర్మ జాగరణ ప్రచార ప్రముఖ్ అనేమోని కృష్ణయ్య, బాలకృష్ణ, గాజుల రాములు, కృష్ణ, మధు గౌడ్, మహిపాల్ గౌడ్, కుమ్మరి శ్రీనివాస్, రాంబాబు, శ్రీనివాస్, దబ్బుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోల్గూర్ లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి

గజ్వేల్ అక్టోబర్ 13మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. దేవీ నవరాత్రుల సందర్భంగా గ్రామంలోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన పూజల్లో గ్రామ సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు,ఈ సందర్భంగా సర్పంచ్ గొడుగు జ్యోతి స్వామి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో కోల్గూర్ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులను కోరారు. ఈ పూజా కార్యక్రమంలో కొండల్ రెడ్డి,కిషన్ గౌడ్,నరేష్, డిరోజ్ గౌడ్,సాయి, పుష్కర, సాగర్,కోల్గురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి దయాకర్ రావు ఆస్తులపై బహిరంగ చర్చకు రావాలి

ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు దాచారంటూ తీవ్ర ఆరోపణ.

దయాకర్ రావు కలెక్టర్‌ను కలిసి డబుల్ బెడ్రూమ్ స్థలాలు నావే అనడం విడ్డూరం.

బీజేపీ రాష్ట్ర నాయకులు పాకానాటి దామోదర్ రెడ్డి.

వచ్చే సోమవారం రాజీవ్ చౌరస్తాలో చర్చకు రావాలని సవాల్.

పాలకుర్తి,అక్టోబర్ 13,
మీడియా టుడే:-



పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి ?ఎర్రబెల్లి దయాకర్ రావు ఆస్తులపై బహిరంగ చర్చకు రావాలని, ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు దాచారంటూబీజేపీ రాష్ట్ర నాయకులు పాకానాటి దామోదర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు పాకానాటి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు.?మాజీ మంత్రి తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను పూర్తిగా చూపలేదని దామోదర్ రెడ్డి ఆరోపించారు.గుర్తూరు ప్రాంతంలో 106 ఎకరాల భూమి ఉంటే,అఫిడవిట్‌లో కేవలం 26 ఎకరాలు మాత్రమే చూపించారని, మిగతా భూమి అంతా బినామీల పేర్లపై ఉందని విమర్శించారు.ఇటీవలే ఎర్రబెల్లి భూ కబ్జాలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని అన్నారని, కబ్జాలు చేయలేదని నిరూపించి రాజకీయ సన్యాసం చేసే దమ్ముందా అని ప్రశ్నించారు.?పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల పరిధిలో ఉన్న భూముల ల్యాండ్ టైటిల్ మార్చకుండా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఎందుకు చేపట్టారని నిలదీశారు. అప్పుడు అధికారంలో ఉన్న కలెక్టర్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని, ఇప్పుడు మాత్రం ఆ స్థలాలు అన్నీ తనవే అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అలాగే స్త్రీనిధి పథకానికి సంబంధించిన రూ. 5 కోట్ల ప్రజాధనాన్ని ఏం చేశారని ప్రశ్నిస్తూ, ఆ వివరాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.?ఈ అంశాలపై ఆధారాలతో సహా వచ్చే సోమవారం రాజీవ్ చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆయన సవాల్ విసిరారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవి, కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్, మామిండ్ల వెంకన్న, మచ్చ సునీల్, కాసోజు సమ్మయ్య చారీ, సునావత్ శంకర్ నాయక్, దేవసాని కృపాకర్, కృష్ణ రెడ్డి, రావుల, బొచ్చు సురేష్, అనిల్, చిక్కుడు అశోక్, మొగిలి వంశీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో వైభవంగా రేణుకా ఎల్లమ్మ --జమదగ్ని కల్యాణ మహోత్సవం!

- జై భగవాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

- బొమ్మిడి వినోద్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా వేడుకలు

- 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ.. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 13:



ఉప్పల్ భరత్‌నగర్‌లో జై భగవాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొమ్మిడి వినోద్ రెడ్డి నేతృత్వంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ--జమదగ్ని కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుకల్యాణ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తులంతా పాల్గొనాలి: బొమ్మిడి వినోద్ రెడ్డిఈ సందర్భంగా బొమ్మిడి వినోద్ రెడ్డి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కమిటీ సభ్యుడు చిలుగూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో బొమ్మిడి వినోద్ రెడ్డి, స్వాతి దంపతులతో పాటు నరేష్ బోనం, ఒగ్గు నాగరాజు, ప్రేమ్, అవినాష్, రాజిరెడ్డి, సంపత్, దప్పు రవి, బాబు, యశ్వంత్, నిఖిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ప్రధాన రహదారిపై నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

బతుకమ్మ బండ వరకు లైట్లు ఏర్పాటు చేస్తాం: సర్పంచ్ పోలు సంపత్

మహిళలకు చీకటి ఇబ్బందులు లేకుండా చర్యలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్: మండలంలోని గాంధీనగర్ గ్రామ ప్రధాన రహదారిపై నుంచి బతుకమ్మ బండ వరకు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు చీకటితో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ చర్యలు చేపట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి బతుకమ్మ పండుగ సమయంలో ప్రధాన రహదారిపై సరైన వెలుతురు లేక మహిళలు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ప్రధాన రహదారిపై నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. త్వరలోనే వాటికి విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేసి, ప్రధాన రహదారి నుంచి బతుకమ్మ బండ వరకు వెలుతురు అందుబాటులోకి తీసుకువస్తామని సర్పంచ్ పోలు సంపత్ తెలిపారు. బతుకమ్మ పండుగకు వచ్చే మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ పనులను సర్పంచ్ పోలు సంపత్, ఉపసర్పంచ్ శ్రీశైలం దగ్గరుండి పర్యవేక్షించారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, త్వరలో లైట్లు అమర్చేందుకు తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఒకే బంధు వర్గానికి...పదవులా

మున్నూరు కాపు సంఘం మూడు ముక్కలు కావడానికి కారణం మీరు కాదా

కలిసి పోవడానికి మేము సిద్ధమే - త్వరలో జిల్లా,నగర కమిటీలు వేస్తాం

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : మున్నూరు కాపు సంఘంలో ఒకే బంధు వర్గానికి పదవులా అని ఆ సంఘం నాయకులు ప్రశ్నించారు. ఖమ్మం లోని రాపర్తి శరత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్, సంఘం నగర అధ్యక్షులు రాపర్తి శరత్ మాట్లాడారు. సీనియర్ నాయకులు మేకల సంగయ్య ఫోటో లేకుండా ఫ్లెక్సీలు వేశారని, ఇది అవమానకరమని అన్నారు. అందరూ కలిసి ఉండాలని అనే ఉద్దేశ్యంతో ఏనాడూ సంఘంలో పని చెయ్యని శీలంశెట్టి వీరభద్రం ను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించినా తాము అంగీకరించామన్నారు. 11 ఏళ్ల నుండి సంఘాన్ని అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుకున్నదెవరో అందరికీ తెలుసునన్నారు. రాపర్తి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని నగర అధ్యక్షులు గా నియమించినందుకు కుట్ర చేశారన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి తమను ఎందుకు పిలువలేదో చెప్పాలన్నారు. కలిసిపోయే గుణముంటే తమను పిలిపించి మాట్లాడాలి కదా అన్నారు. కలిసిపోవడానికి తాము సిద్ధమేనన్నారు. లేకుంటే కుల పెద్దలను సంప్రదించి తమ పని తాము చేసుకపోతామన్నారు.త్వరలోనే జిల్లా, నగర కమిటీలు వేస్తామన్నారు. ఈ సమావేశం లో ట్రస్టు బోర్డు సెక్రటరీ కలిశెట్టి నర్సయ్య, గౌరవ సలహాదారులు మూలగుండ్ల శ్రీహరి, నగర కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, కోయచలక ఉప సర్పంచ్ మాధవశెట్టి హన్మంతరావు, కార్మిక విభాగం అధ్యక్షుడు విప్లవ కుమార్, మహిళా విభాగం నాయకురాలు బాసెట్టి శ్రావ్య, నాయకులు బైరిశెట్టి పవన్ కుమార్, పసుపు లేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరుబాట

- వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలి

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

నిర్మల్ అక్టోబర్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ జిల్లా పట్టణంలో నిరసన బాట పట్టారు. వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఆయుష్ విభాగాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఆరోగ్య సేవలు ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ తమ సమస్యల పరిష్కారంలో తగిన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సేవలను గుర్తించి తగిన వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ కుటుంబాల పోషణ, పిల్లల చదువులు, రోజువారీ ఖర్చుల నేపథ్యంలో వేతనాలు సరిపోవడం లేదని పేర్కొంటూ ప్రభుత్వం తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్‌హెచ్‌ఎం, వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు కోరారు. ఉద్యోగుల డిమాండ్లను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకొని త్వరితగతిన పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాడుతామని నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు స్పష్టం చేశారు.

మైనర్ మిస్సింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలి

సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి

జిల్లా వ్యాప్తంగా విజుబుల్ పోలిసింగ్.. నిరంతరం వాహనాల తనిఖీలతో నేరాలు కట్టడి

నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : మైనర్ బాలబాలికలు కనిపించకుండా పోయిన కేసులను పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ప్రతి కేసులో తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..మైనర్ మిస్సింగ్ ఫిర్యాదు అందిన వెంటనే కేసు తీవ్రతను గుర్తించి, ఆలస్యం చేయకుండా చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని సూచించారు. మిస్సింగ్ అయిన బాలబాలికల ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, మొబైల్ ఫోన్ సమాచారం, ఇతర అందుబాటులో ఉన్న ఆధారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.బాలబాలికలు ప్రమాదంలో ఉన్నారనే అనుమానం ఉన్నప్పుడు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని, మానవ అక్రమ రవాణా,కిడ్నాప్ వంటి కోణాల్లోనూ కేసు పరిస్థితులకు అనుగుణంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మైనర్ల ఆచూకీని త్వరితగతిన గుర్తించేందుకు కృషి చేయాలన్నారు.ప్రతి మైనర్ మిస్సింగ్ కేసు పురోగతిని ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, దర్యాప్తులో నిర్లక్ష్యం వహించే అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరిస్తూ సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు,దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు, వ్యాపారుల భాగస్వామ్యం తో సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రహదారులు, ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు స్పష్టంగా కనిపించేలా కెమెరాలను అమర్చుకోవాలని తెలిపారు.ప్రజలు తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగాలని, ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాల తనిఖీలు చేపడుతూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాల పత్రాలను పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచుతూ అక్రమ రవాణా, నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగాలని, ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాల తనిఖీలు చేపడుతూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాల పత్రాలను పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచుతూ అక్రమ రవాణా, నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.మహిళల భద్రత, స్వీయరక్షణపై ఉమెన్ సేఫ్టీ విభాగం, షీటీమ్ బృందాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ముందుకు సాగేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్,సర్వర్, సత్యనారాయణ,నర్సింహారావు,సాంబరాజు,సుశీల్ సింగ్, ఏవో కళావతి పాల్గొన్నారు.


భారత్--వెస్టిండీస్ టీ-20 మ్యాచ్ ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు!

-- మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 11:50 గంటల వరకు భారీ వాహనాల మళ్లింపు

-- సాధారణ ప్రేక్షకుల కోసం నాలుగు పార్కింగ్ ప్రాంతాలు.. వీఐపీలకు ప్రత్యేక పార్కింగ్

-- మెట్రో, ఆర్టీసీ బస్సుల్లో రావాలని మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 13 :



భారత్--వెస్టిండీస్ జట్ల మధ్య అక్టోబర్ 14, 2026 (బుధవారం) ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్న నాలుగో అంతర్జాతీయ టీ-20 క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మ్యాచ్‌ను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు పలు మార్గాల్లో భారీ వాహనాలను దారి మళ్లించడంతోపాటు ప్రేక్షకుల కోసం పార్కింగ్ ప్రాంతాలను గుర్తించారు.మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 11:50 వరకు ఆంక్షలుఅక్టోబర్ 14న మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 11:50 గంటల వరకు నాగోల్ నుంచి ఉప్పల్ జంక్షన్ మీదుగా హబ్సిగూడ వరకు, బోడుప్పల్ నుంచి ఉప్పల్ జంక్షన్, రామంతాపూర్ మీదుగా అంబర్‌పేట్ వరకు ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు వీలైనంత వరకు ఈ మార్గాలను నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.ఘట్‌కేసర్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే భారీ వాహనాలను మెహ్ఫిల్ హోటల్ సమీపంలోని హెచ్‌ఎండీఏ ఉప్పల్ భగాయత్ ప్రవేశద్వారం వద్ద నుంచి నాగోల్--ఎల్‌బీనగర్ వైపు మళ్లిస్తారు. ఎల్‌బీనగర్ నుంచి వచ్చే భారీ వాహనాలను నాగోల్ మెట్రో స్టేషన్ యూ-టర్న్, హెచ్‌ఎండీఏ భగాయత్, టయోటా యూ-టర్న్, బోడుప్పల్, చెంగిచెర్ల మీదుగా ఐఓసీఎల్ చెర్లపల్లి లేదా ఘట్‌కేసర్ వైపు పంపిస్తారు.తార్నాక నుంచి వచ్చే వాహనాలను హబ్సిగూడ ఎక్స్‌రోడ్స్ వద్ద నుంచి నాచారం, ఎన్‌ఎఫ్‌సీ రోటరీ, ఐఓసీఎల్ చెర్లపల్లి మీదుగా ఘట్‌కేసర్ వైపు మళ్లిస్తారు. రామంతాపూర్ నుంచి వచ్చే భారీ వాహనాలను స్ట్రీట్ నంబర్ 8 వద్ద నుంచి హబ్సిగూడ ఎక్స్‌రోడ్స్, నాచారం, ఎన్‌ఎఫ్‌సీ రోటరీ మీదుగా మళ్లిస్తారు.వరంగల్ నుంచి ఉప్పల్ మీదుగా హైదరాబాద్‌కు వచ్చే భారీ వాహనాలు ఘట్‌కేసర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ఎక్కి అబ్దుల్లాపూర్‌మెట్, ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు ఎల్‌బీనగర్, హయత్‌నగర్ మీదుగా అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఓఆర్ఆర్ ఎక్కి ప్రయాణించాలి.సాధారణ ప్రేక్షకులకు నాలుగు పార్కింగ్ ప్రాంతాలుమ్యాచ్‌కు వచ్చే సాధారణ ప్రేక్షకుల కోసం స్టేడియం వెలుపల సుమారు 500 మీటర్ల పరిధిలో నాలుగు పార్కింగ్ ప్రాంతాలను గుర్తించారు. ఉప్పల్ ఎక్స్‌రోడ్స్ నుంచి హబ్సిగూడ వైపు వెళ్లే మార్గంలో ఈకే మినార్ పక్కన ఉన్న టీజీ ఐఏఎల్ఏ పార్కింగ్ ప్రాంతాన్ని కేటాయించారు. ఉప్పల్ ఎక్స్‌రోడ్స్ నుంచి రామంతాపూర్ వైపు వెళ్లే మార్గంలో డీఎస్‌ఎల్ మాల్ పక్కన ఉన్న జైన్ ప్రాపర్టీస్ ఖాళీ స్థలం, మోడ్రన్ బేకరీ వద్ద పార్కింగ్ ప్రాంతం, ఎన్‌ఎస్‌ఎల్ భవనం ఎదురుగా ఉన్న డీఎస్‌ఎల్ ఖాళీ స్థలాన్ని వినియోగించుకోవచ్చు.ఎల్‌బీనగర్ నుంచి వచ్చే ప్రేక్షకులు రామంతాపూర్ వైపు వెళ్లే రహదారిలో ఎల్‌జీ గోడౌన్ జంక్షన్ నుంచి చెమ్వేద జంక్షన్ వరకు ఉన్న ఇండస్ట్రియల్ లేన్ పరిధిలోని జైన్ ప్రాపర్టీస్, మోడ్రన్ బేకర్స్, అగర్వాల్ ప్రాపర్టీస్ ఖాళీ స్థలాల్లో వాహనాలను పార్కింగ్ చేయాలి. హబ్సిగూడ నుంచి వచ్చే వారు సర్వే ఆఫ్ ఇండియా వద్ద యూ-టర్న్ తీసుకుని ఈకే మినార్ పక్కన ఉన్న టీజీ ఐఏఎల్ఏ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలి. రామంతాపూర్ నుంచి వచ్చే వారు డీఎస్‌ఎల్ మాల్ వద్ద యూ-టర్న్ తీసుకుని సూచించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలు నిలపాలి.ఐపీలకు ప్రత్యేక పార్కింగ్.. ప్రజా రవాణాకు ప్రాధాన్యంస్టేడియం లోపల ఉన్న ఏ గ్రౌండ్ పార్కింగ్‌ను వీవీఐపీలు, వీఐపీలు, ఇతర అధీకృత పాస్‌దారులకు మాత్రమే కేటాయించారు. ఈ పార్కింగ్‌కు వెళ్లే వాహనాలు గేట్ నంబర్ 1ఏ ద్వారా మాత్రమే ప్రవేశించాలి. చెల్లుబాటు అయ్యే పార్కింగ్ పాస్‌లు లేని వాహనాలను ఈకే మినార్, ఎల్‌జీ గోడౌన్ చెక్‌పోస్టుల అవతలికి అనుమతించరు.లారీలు, రాకెట్ లారీలు, డంపర్లు, ఎర్త్ మూవర్లు, ట్రక్కులు, టిప్పర్లు, వాటర్ ట్యాంకర్లు, రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) వాహనాలు, జేసీబీలు, ఐషర్ వ్యాన్లు, ప్రైవేట్ బస్సులు, ట్రాక్టర్లకు ఈ మళ్లింపులు వర్తిస్తాయని పోలీసులు స్పష్టం చేశారు. క్రికెట్ అభిమానులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించి ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లలో ప్రయాణించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించి తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి,పురావస్తు కట్టడాల పరిరక్షణ,పునరుద్ధరణ పనులకు

రూ. 4.26 కోట్లు మంజూరు

కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో

అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌పై చర్చలు

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : జిల్లాలోని నేలకొండపల్లిలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ,పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి,పురావస్తు కట్టడాల పరిరక్షణ,పునరుద్ధరణపై బౌద్ధ భిక్షువుల సలహాలు,సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నేలకొండపల్లి తెలంగాణలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని తెలిపారు. నేలకొండపల్లి లో గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు.పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయని, ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతోపాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు.కేవలం ఒక భవన నిర్మాణంలా కాకుండా, బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా, దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు. జీవనంలో మోహాలు, మాయలు వీడి, గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని, అటువంటి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని టాప్-3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు. రూ. 1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం,సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు అన్నారు. పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేపట్టనున్నట్లు హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ తెలిపారు.కంబోడియా,థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై ఆసక్తి వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై కార్యక్రమంలో ప్రత్యేక చర్చలు జరిగాయి. ఇట్టి చర్చల్లో హెరిటేజ్ తెలంగాణ శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు, పర్యాటక రంగ నిపుణులు, కన్సల్టెంట్లతోపాటు ఆంజనేయ రెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సలహాలు, సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశంపై చర్చించారు. ఈ ప్రణాళికలో మహాస్తూపం పరిరక్షణ, బౌద్ధ విహ.. విహారాల పునరుద్ధరణ, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, సందర్శకుల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, బౌద్ధ చరిత్రను వివరించే సమాచార వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ పివి. శ్రీనివాస రావు, హెరిటేజ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్లు డా. పి. నాగరాజు, ఎన్. నరసింగ్, సూపరింటెండెంట్ ఏ. రాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి రవి బాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, హైదరాబాద్ ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డా. ఇ. శివనాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, పురావస్తు పరిశోధకులు, పర్యాటక రంగ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

3.5 కిలోల బరువున్న రొమ్ము గడ్డ తొలగింపు

నారాయణపేట, అక్టోబర్ 13, మీడియా టుడే ప్రతినిధి:



నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన ఫిలోడ్స్ ట్యూమర్ ,ఫిల్లోడ్స్ తుమోర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు .గుడ్మిట్కల్ గ్రామానికి చెందిన శంకరమ్మ భర్త జగదీష్ గత ఎనిమిది సంవత్సరాలుగా కుడివైపు రొమ్ములో గడ్డతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఆమె నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించగా, వైద్యులు పరీక్షించి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చుకున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 13, 2026న ఉదయం జనరల్ సర్జరీ విభాగం వైద్య బృందం ఆమెకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించింది. ఈ శస్త్రచికిత్సలో 3.50 కిలోల బరువున్న గడ్డను తొలగించి, తదుపరి పరీక్షల నిమిత్తం బయాప్సీ పరీక్షకు పంపించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా గడ్డ స్వభావాన్ని నిర్ధారించనున్నారు. ఈ శస్త్రచికిత్సలో జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ఆదిత్య డాక్టర్ వినీల డాక్టర్ రత్న, డాక్టర్ రహీం, డాక్టర్ వివేక్ పాల్గొన్నారు. అనస్థీషియా విభాగం నుంచి డాక్టర్ నీలవర్ణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సాయికుమార్ సేవలందించారు. స్టాఫ్ నర్సులు ప్రవళిక, స్వప్న, కిరణ్, గోపి శస్త్రచికిత్సకు సహకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్య బృందం సమన్వయంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడం పట్ల వైద్య బృందాన్ని అభినందించారు.

రెండు మండలాలలో గ్రామ కమిటీలు వేసుకొని ఈరోజు మండలాల సర్వసభ్య సమావేశం



హుజూర్నగర్ నియోజకవర్గం ఇన్చార్జి గొట్టం సంజీవరావు అధ్యక్షతన, మరియు సూర్యాపేట జిల్లా కో - కన్వీనర్ మాసంపల్లి సైదులు గార్ల ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (౧=ఖూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం హాజరైనారు, అతిథులుగా సూర్యాపేట జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, కో కన్వీనర్ ఖమ్మంపాటి మధుసూదన్, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ చలిగంటి రామారావు, వృత్తి దారుల విభాగం కన్వీనర్ కాసుల లింగయ్య, నేరేడుచర్ల పట్టణం కౌన్సిలర్ శ్రీమతి సరికొప్పుల విజయలక్ష్మి భర్త నాగేశ్వరావు,నాయకులు నీలకంఠం జయరామకృష్ణ, నేలచర్ల మధు, నేరేడుచర్ల టౌన్ అధ్యక్షులు నిమ్మన గోటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోరంళ్ళ కృష్ణయ్య, గ్రామ కమిటీ లు, కులస్తులు పాల్గొని రెండు మండలాల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా సిరికొండ ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అల్వాల శ్రీధర్, పాలక వీడు మండలం అధ్యక్షులుగా టంగుటూరి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి రవీందర్, నేరేడుచర్ల మండలం యూత్ అధ్యక్షులుగా సిరికొండ సందీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిరికొండ నవీన్, నేడుచెర్లమండలం మహిళ అధ్యక్షురాలుగా శ్రీమతి నిడిగొండ సీత భర్త వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి మల్లి కంటి నాగలక్ష్మి భర్త అద్దంకి, రెండు మండలాల కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం గారు మాట్లాడుతూ, గ్రామ దేవతల వద్ద పూజారులుగా పనిచేస్తున్న కుమ్మరులకు పదివేల రూపాయలు జీతం ఇచ్చి ధూప దీప నైవేద్య వసతులు కల్పించి ప్రభుత్వం జీ.వో విడుదల చేయాలని కోరడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 300 కోట్ల బడ్జెట్ కేటాయించి, వృత్తి దారులను ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నడికుడ జయంత్ రావు గారి నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మన కుమ్మర్ల సమస్యల గురించి త్వరలో రాష్ట్ర బహిరంగ సభ ఉన్నది అందరమూ ఐక్యంగా హైదరా నగరానికి వచ్చి సభను దిగ్విజయం చేయగలరని కోరినారు, జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గ్రామ కమిటీలు మండల కమిటీలు వేసుకొని త్వరలో సూర్యాపేట జిల్లాలో జిల్లా సభ ఏర్పాటు చేస్తున్నాము కులస్తులందరూ సహకరించగలరని కోరినారు, హుజూర్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి గొట్టం సంజీవరావు గారు మాట్లాడుతూ, తరతరాల నుండి కుమ్మరులు మట్టి పాత్రలు తయారు చేస్తున్నారు గ్రామాలలో వాములు ఉన్నాయి అట్టివాములకు కుమ్మరులకు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి వారికి తగు రక్షణ కల్పించాలని, వృత్తి దారులని ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరిగింది, జిల్లా కోకన్వీనర్ మాసంపల్లి సైదులు గారు మాట్లాడుతూ, బిసి బి నుండి బీసీ ఏలోకి కుమ్మరులని మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది, సమావేశానికి ముందుగా, నేరేడుచర్ల మండలంలో, రాజీవ్ నగర్ కాలనీలో కుమ్మరుల వాము నుండి ప్రదర్శనగా బయలుదేరి, గంగమ్మ గుడి వద్ద పూజలు చేసుకుని, భారీ ర్యాలీగా టౌన్ లో ట్రాక్టర్ మీద కుమ్మర సారె ప్రదర్శన చేస్తూ, టౌన్ సెంటర్లో తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి పాదాభిషేకం నిర్వహించి, మరల ర్యాలీలో టౌన్ లో ఉన్న ఫంక్షన్ హాల్ యందు సమావేశం దిగ్విజయం చేసుకోవడం జరిగింది,

జై కుమ్మర జై జై కుమ్మర. ??

ఓటు చోరీ ఆరోపణలపై ప్రధాని స్పందించాలి

హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి

గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

చాడ వెంకటరెడ్డిమాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నేత



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్, అక్టోబర్ 13: దేశంలో ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటు చోరీ అంశంపై ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై వస్తున్న విమర్శల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ అంశంపై వివిధ వర్గాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొంటూ, సంబంధిత ఆరోపణలపై సమగ్రంగా స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలని చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో హుస్నాబాద్‌కు పాదయాత్రగా వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నిర్ణయం అమలులోకి రాలేదని పేర్కొన్నారు. సంబంధిత మండలాలను కరీంనగర్ జిల్లాలో కలిపే ప్రక్రియను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఈ అంశాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన నిర్ణయం వెలువడలేదని చాడ వెంకటరెడ్డి తెలిపారు.గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలిహుస్నాబాద్ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ప్రజలకు తాగునీరు అందించేందుకు గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గండిపల్లి ప్రాజెక్టు పనులు సుమారు 40 శాతం మాత్రమే పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటనలు చేయడంతో పాటు, అవసరమైన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలిఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌కు విజయం సాధించిన కార్మికులకు చాడ వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సీపీఐ తరఫున వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ప్రజా సమస్యలపై పోరాటంరాష్ట్రంలో ప్రజా పాలన, ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తున్నామని చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఐ త్వరలో కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని వెల్లడించారు.విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య, ఎనగందుల లక్ష్మినారాయణ, పిట్టల ప్రసాద్,అయి లేని మల్లారెడ్డి, పిట్టల బాలయ్య పిట్టల సుధాకర్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

సర్వారంలో దారుణం.. ఇళ్ల తాళాలు పగులగొట్టి నగదు, బంగారం చోరీ



గరిడేపల్లి, అక్టోబర్ 13 మీడియా టుడే: గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగింది. గ్రామస్థులు అమ్మవారి ఉత్సవాల్లో నిమగ్నమైన సమయంలో దుండగులు ఇళ్ల తాళాలు పగులగొట్టి బీభత్సం సృష్టించారు.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సర్వారం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సుశీల సోమవారం (తేదీ 12.10.2026) రాత్రి సుమారు 09:00 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి గ్రామంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలను తిలకించేందుకు వెళ్లారు. దీన్ని గమనించిన గుర్తుతెలియని దొంగలు ఆమె ఇంటి వెనుక తలుపును పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.?ఇంటి లోపల ఉన్న ఇనుప బీరువను ఎత్తుకెళ్లి గ్రామ శివారులోకి తీసుకెళ్లారు. అక్కడ నిర్మానుష్య ప్రాంతంలో బీరువ తాళాలు, లాకర్ పగలగొట్టి అందులో ఉన్న రూ. 70,000 నగదుతో పాటు అర తులం బంగారాన్ని అపహరించుకెళ్లారు.?ఉత్సవాలు ముగించుకుని తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి వెనుక తలుపులు పగులగొని ఉండటంతో బాధితురాలు కంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గరిడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు ప్రారంభించారు. గ్రామ శివారులోని ఆనవాళ్లను పరిశీలిస్తూ దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

వెట్టి చాకిరి పై అవగాహనకు ఈనెల 14 స్వేచ్ఛారతం ప్రారంభం

సహాయ కార్మిక అధికారి వి వినోద

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 13:

జిల్లాలో వెట్టిచాకిరి పై అవగాహన ప్రచారానికి స్వేచ్ఛా రథం ఈనెల 14న ఉదయం 10:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి వి వినోద తెలిపారు. వెట్ చాకిరీ పై అవగాహన కల్పించడం బాండెడ్ లేబర్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్080బి69434343ను ప్రజలను చెరువకు చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా ఈవాహనాన్నిప్రారంభించబడును. కార్మిక శాఖఆధ్వర్యంలో ఈ రథం గ్రామాలలో పెట్టి చాకిరీపై అవగాహన కల్పించబడునని సహాయ కార్మిక అధికారి వినోద తెలియజేశారు.

పానుగోడులో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

23వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు మహా అన్నదానం



గరిడేపల్లి: అక్టోబర్ 13: మీడియా టుడే:

గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గెల్లి లచ్చయ్య గేటు సమీపంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సాముల శ్రీనివాస్ రెడ్డి గారు రిటైర్డ్ ఉపాధ్యాయులు అందె సత్యనారాయణ, గారు ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ కటకం లక్ష్మీనారాయణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు, పొనుగోడు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

దీపావళి పండుగ వేళ బాణాసంచా దుకాణాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి: హుస్నాబాద్ ఏసిపి సదానందం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం



దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి మరియు లైసెన్స్ పొందాలని స్పష్టం చేశారు. తాత్కాలిక బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌లను అక్టోబర్ 20వ తేదీలోపు సిపి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులో దుకాణం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. బాణాసంచా విక్రేతలు నిర్దేశిత అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను దుకాణాల వద్ద అందుబాటులో ఉంచాలి.నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఏర్పాటు చేసే అనధికార బాణాసంచా దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం తెలియజేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రమాదాల నివారణకు ప్రజలు, వ్యాపారులు మరియు వేడుకల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఏసిపి సదానందం గారు కోరారు.ఎస్ ఐ హుస్నాబాద్

అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 13):

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. మంగళవారం పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో గణపతికి, శివునికి, అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి. హోమంలో పాల్గొన్నారు. శివునికి పంచామృతలతో అభిషేకం చేశారు. అమ్మవారికి అన్నంతో పూర్ణ కుంభాభిషేకం చేశారు. మహిళ సంఘం అధ్యక్షురాలు పులిజాల కల్యాణి ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయంలో మహిళలు కుంకుమార్చన చేశారు, బతుకమ్మలు, కోలాటాలు ఆడారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు దాసు నాగరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు మహిళ సంఘం అధ్యక్షురాలు పులిజాల కల్యాణి, చిలువేరు శ్రావణి, కోట ప్రశాంతి మరియు సభ్యులు పాల్గొన్నారు.

సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ రైలును అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆగ్రహం.



సూర్యాపేట, అక్టోబర్ 13. మీడియా టుడే :

బుల్లెట్ ట్రైన్ సాధన సమితి దీక్షల 61వ రోజుకు సంఘీభావం తెలిపిన బీజేపీ శ్రేణులు. శంషాబాద్ టు చెన్నై బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట స్టేషన్ మీదుగా అలైన్మెంట్ కొనసాగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం చేస్తే, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా సూర్యాపేట స్టేషన్ అలైన్మెంట్ మీదుగా డి పి ఆర్ అప్రూవల్ తీసుకువచ్చే బాధ్యతను నేను తీసుకుంటా

కాంగ్రెస్ పార్టీ తన వైఖరి వెంటనే స్పష్టం చేయాలి. లేకపోతే వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూర్యాపేటకు బుల్లెట్ రైలు స్టేషన్‌ను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ పంపిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని, మొదటి రెండు ప్రతిపాదనల ప్రకారమే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత 61 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్యమంలో బీజేపీ శ్రేణులు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. ఈరోజు దీక్షా కార్యక్రమంలో చివేముల మండల పార్టీ అధ్యక్షులు మాధవరపు అనిల్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దీక్షలో కూర్చున్న చివేముల మండల నాయకులకు ఆయన పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలంబిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కుట్ర బయటపడింది, కేంద్ర ప్రభుత్వం మొదట రూపొందించిన ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి నః 65 కి సమాంతరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటక కు స్టేషన్ కూడా మంజూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడానికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను ఫ్యూచర్ సిటీ, హాలియా, వాడపల్లి మీదుగా కేంద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసు కుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారుస్తున్నారు. కేంద్రం ఇస్తుంటే, రాష్ట్రం అడ్డుపడుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటకు ఇప్పటివరకు సరైన రైల్వే కనెక్టివిటీ లేదనే విషయాన్ని గుర్తించి, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తూ స్టేషన్ మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థంతో రూట్ మార్చి ప్రతిపాదనలు పంపి అడ్డుపడుతోంది. కేంద్రం రైలు ఇస్తానంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం నోటికాడికి వచ్చిన బువ్వను అందరినీ అందుకోనివ్వకుండా చేస్తోంది. వైఖరి స్పష్టం చేయాలి, లేదంటే మీజ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. ఈ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయం. ఇట్టి రిలే నిరాహార దీక్షలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు, జిల్లా నాయకులు జంపాల వెంకన్న, రమావత్ మంగత నాయక్, వీరన్న నాయక్, దారావత్ బాలు నాయక్, షేక్ జానీ బాషా, బిట్టు నాగరాజు, మండల నాయకులు దొంగరి అంజయ్య, పగిళ్ల జానయ్య, పెద్దపోలు వీరేందర్, పటాన్ పాషా, అశోక్, గన్నోజు భరత్ , రవి నాయక్, ఉపసర్పంచ్ పలస వెంకన్న, కరుణాకర్ , మరియు ముఖ్య నాయకులు ఉన్నారు. నిరసన దీక్షలో ఉన్న చివేముల మండలం నాయకులకు సంఘీభావం తెలియజేయడానికి మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్లపల్లి మధు, సర్పంచ్ సుందరి రామారావు, జిల్లా నాయకులు పగిళ్ల సుసింధర్ రెడ్డి, పోలగాని ధనుంజయ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, గట్ల ఉమేష్, శివరాత్రి రవి, సిరిపంగి ప్రసాద్, గిలకత్తుల కరుణాకర్, చేన్నబోయిన రాజేష్, ఎల్గూరి రామ్మూర్తి, ఆరూరి శివ, జోగం శ్రీనివాస్, గుండగాని జానీ గౌడ్, కుంచం సురేష్, అయితగాని జనార్ధన్, గుండగాని మల్లేష్, షేక్ సలీం పాషా , జోగం సాయి, రాపోలు ఉపేందర్, ధరావత్ లక్ష్మణ్, బొల్లం సాంబశివరావు, వలపట్ల మహేష్ మరియు ముఖ్య నాయకులు సంఘీభావం తెలియజేశారు.

వలువొజు సుదర్శన్ చారి ఆశాయాలను సాధిస్తాం

బాధిత కుటుంబాలకు ప్రాణాలర్పించిన సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

నిన్నత విలువలతో భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) గ్రామ కార్యకర్త స్తాయి నుండి మండల జిల్లా నాయకుడి హోదాలో పనిచేసిన వలువోజు సుదర్శన్ చారి మరణం సిపిఐ కి అత్యంత తీరని లోటని సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం నాడు హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని వలువోజు సుదర్శన్ చారి కుటుంబ సభ్యులైన వలువొజు భాగ్యలక్ష్మి,కుమారులు సర్వేశ్వరా చారి,పరమేశ్వరాచారి,సతీశ్వరా చారి, ప్రియాంక,తన్మయి ,కేశివిలను చాడ వెంకటరెడ్డి ఓదార్చారు.సుదర్శన్ చారి భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐలో నాయకుడిగా ఉండి అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని ఆనాటి జ్ఞాపకాలను చాడ వెంకటరెడ్డి గుర్తు చేశారు. సుదర్శన్ చారి కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండ దండగా వుంటుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.అనంతరం గ్రామంలో సిపిఐ సినీయర్ నేత బొనగిరి ఎల్లయ్య అనారోగ్యం బాధపడుతున్నాడని తెలిసి తన నివాసానికి వెళ్లి ఎల్లయ్యను పరమార్శించారు.హుస్నాబాద్ పట్టణం 7 వార్డుకు చెందిన బైరి వీరయ్య కుమారుడు నరిసింహ్మా రోడ్డు ప్రమాదంలో మరణించన బైరి వీరయ్య,లక్ష్మి కుటుంబాన్ని, వార్డుకు చెందిన చెన్నవేని బాలవ్వ చెన్నవేని మంజుల, అక్కన్నపెట మండలం తెనుగుపల్లికి చెందిన మాజీ సర్పంచ్ బోడిగె కొమురయ్య,బైరి లింగయ్య అనారోగ్యం బాధపడుతున్నారని తెలిసి చాడ వెంకటరెడ్డి ప్రాణాలర్పించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ సినీయర్ నాయకులు మాజీ సర్పంచ్ కొయడ కొమురయ్య, గౌరవెల్లి ఉప సర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, సిపిఐ నాయకులు గాంభీరపు మధు, కొమ్ముల పర్శరాం,మంద శ్రీనివాస్,బైరి శ్రీనివాస్,బొడిగె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి ఆశయమే ఊపిరిగా సేవే లక్ష్యంగా 'సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్'

సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు.. మహిళా సాధికారతకు, సాహిత్య వికాసానికి రాణి నల్లమోతు కృషి

మాతృమూర్తి సీతామహాలక్ష్మి పేరుతో సేవా ప్రస్థానం.. నిస్వార్థ సేవకు నిదర్శనంగా నిలుస్తున్న ట్రస్ట్




హైదరాబాద్ అక్టోబర్ 13 (మీడియా టుడే):

దానగుణం అనేది అభ్యాసం వలన అలవడేది కాదు, అది స్వభావసిద్ధంగా రావలసినదే అంటారు.స్వచ్ఛందంగా దానగుణంతో సేవారంగంలో దూసుకుపోతుంది మన సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్. చిన్నతనంలో తన తల్లి చెప్పిన మాటలు అనుకరించి, అడుగడుగునా వాటినే అనుసరిస్తూ నడిపిస్తున్నారు 'సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ 'ఛైర్ పర్సన్ రాణి నల్లమోతు. మనం తినే ఆహారంలో నాలుగు మెతుకులు ఎదుటి వారికి పెట్టాలి' అని తన తల్లి చెప్పిన మాటలను అనుకరిస్తూ పెరిగి, 'ఒకరికి సహాయం చేస్తే భగవంతుడు మనకు సహాయం చేస్తాడు' అని తన మాతృమూర్తి చెప్పిన మాటను అనుసరిస్తూ, దానిని ప్రయత్నపూర్వకంగా అమలు చేయడానికి ఏర్పాటు చేసిన సంస్థే సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ అని అంటారు .రాణి నల్లమోతు తన తల్లి సీతామహాలక్ష్మి శపేరు మీద సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.తన సోదరుడితో కలిసి ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ లో ప్రతి నెలా తమ సంపాదనలో కొంత భాగం ఈ ట్రస్ట్ కి కేటాయిస్తారు ఇరువురు.ధనమున్న ప్రతివారికీ దానగుణముండాలని ఏమీలేదు కదా? దయా గుణమున్న వారికి మాత్రం దాన గుణముంటుందని రుజువు చేశారు సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్ పర్సన్ రాణి నల్లమోతు ట్రస్ట్ పెట్టిన అనతి కాలంలోనే వివిధ రంగాలలో వారు చేసిన కృషికి గాను అనేక ప్రశంసలు, అవార్డులు, గౌరవ డాక్టరేట్ సంపాదించుకోవడం" సీతాస్" నిజాయితీకి అందిన గౌరవం అని కచ్చితంగా చెప్పవచ్చు.సామాజిక సేవే కాకుండా చిన్నతనం నుండే వారి తాత దగ్గర ఓనమాలు నేర్చుకుని సాహిత్యం మీద అభిమానం పెంచుకున్న రాణి నల్లమోతు సమాజ సమస్యలపై అక్షరాయుధాన్ని ఎక్కుపెట్టగల ధైర్యశాలి కూడాను. బంధాల అనుబంధాలు కొరవడుతున్న ఈ సమాజంలో తనవంతుగా సాహిత్య సేవ కూడా చేయాలనే సంకల్పంతో తన మాతృమూర్తి పేరు మీద ఏర్పాటు చేసిన ఈ "సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా 2024 సంవత్సరానికి గాను పొట్టి శ్రీరాములు (సురవరం ప్రతాపరెడ్డి) తెలుగు విశ్వవిద్యాలయం వారితో కలిసి షష్ఠి పూర్తి కలాలకు సన్మానం పేరుతో "మాతృ వందనం" కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. 70సంవత్సరాలు నిండిన 40 మంది రచయిత్రులకు మాతృవందనం పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణ లో సన్మానించి గౌరవించారు.ఈ కార్యక్రమం సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ కు గొప్ప పేరును తీసుకుని వచ్చిందని చెప్పవచ్చు. కొంతమంది నిస్సహాయులైన మహిళలు సీతాస్ ట్రస్టు ద్వారా సహాయం పొందారు. వారు పుట్టి పెరిగిన ఊరిలో పాఠశాల పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, ఆటవస్తువులను అందజేయటమే కాకుండా ఆ ఊరిలోనున్న గుడికి కావలసిన వస్తువులను అందజేసి స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. చిన్న తనం నుండే సేవా భావం అలవాటు చేసుకుని, తల్లి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి , ట్రస్ట్ ద్వారా పొందిన పేరుతో తమ తల్లిదండ్రుల ఆనందానికి బాటలు వేసిన సత్ కుమార్తె రాణినల్లమోతు.ఎవరి నుండి ఎలాంటి విరాళాలు తీసుకోకుండా తమకు ఉన్న పరిధిలో, ఉన్నంత వరకు మాత్రమే సహాయం చేయాలనే మంచే ఉద్దేశ్యంతో ఈ సంస్థను నడిపిస్తున్న రాణి నల్లమోతు నేటి మహిళలకు ఆదర్శమని చెప్పవచ్చు. అంతేకాకుండా అక్షరాంజలి జాతీయ మాస పత్రికలో రెండు కథానికలు రాస్తూ ఉభయ రాష్ట్రాల పాఠకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నో అవార్డులు, ప్రశంసలు అందుకున్నా ఎంతో ఒదిగి ఉండే స్వభావమవ్వడం వలన ఎందరో ఆదరాభిమానాలు సంపాదించుకుంటున్నారు రాణి నల్లమోతు. టెక్స్ టైల్స్ వ్యాపార రంగంలో ఉండి మహిళలకు పెద్దపీట వేసి వారి సాధికారతలో భాగంగా వారికి ఉపాధి కల్పించి, వ్యాపారంలోనూ తనదైన ముద్రను వేశారు రాణి నల్లమోతు.ఇటు వ్యాపారమే కాకుండా అటు సాహిత్య, సామాజిక సేవల్లో కూడా రాణిస్తున్నారు. రాణి నల్లమోతు అనే పేరు కంటే 'సీత' అనే పేరుతో ఎక్కువ మంది సంబోధిస్తున్నారు అంటే ట్రస్ట్ కార్యక్రమాల్లో మమేకమైన తీరు అర్థం అవుతుంది, ఆశ్చర్యం కలుగుతుంది. ఆ విధంగా అందరి మనసుల్లో సీతగా ముద్ర వేసుకున్నారు రాణి నల్లమోతు.మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి సమాజ శ్రేయస్సు కోసం ఆరాటపడుతూ సేవలు అందిస్తున్నారు.తల్లిదండ్రులను పట్టించుకోని ఈ కాలంలో తల్లి మాటలను శిరసా వహించి తల్లి పేరు మీద ట్రస్ట్ పెట్టి అనేకమందికి పలువిధాలుగా సహాయసహకారాలు అందిస్తున్న రాణి నల్లమోతు సర్వత్రా అభినందనలు అందుకుంటున్నారు. వెబ్బిక్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ట్రస్ట్ నిజాయితీని తెలియజేస్తుంది. మనం నిత్యం చూస్తూనే ఉన్నాము సమాజంలో అనేకరకాల మనుషులను. కొందరు పేరు కొరకు ప్రాకులాడేవారయితే, మరి కొందరు డబ్బు కొరకు, ఇంకొందరు స్వార్థంతో, అసూయతో అవతలివారిని అణగతొక్కేవారు ఉంటారు. ఎలాంటి సంకుచిత భావాలకు తావు లేని మేనుతనువుల మేళవింపు మన సోదరీమణి రాణి నల్లమోతు. ఆపదలో ఉంటే ఆదుకోవడమే తెలుసు, అభాగ్యులు కనిపిస్తే సాయం చేయడమే తెలుసు. స్వార్థపు ఆలోచన కాని కపటపు నడవడిక కాని ఎరుగరు. అంతేకాదు అందరూ మనవాళ్లేననే తత్వంతో మోసపోయిన సందర్భాలూ లేకపోలేదు. కష్టనష్టాల్లో కూడా మంచివారికి పరీక్షలు, చెడ్డవారికి శిక్షలు అని భావించి, కారకారకాలు అవతలివారి విజ్ఞతకే వదిలిసిన పరిస్థితులు నన్ను అడపడడపా ఆశ్చర్యపరుస్తాయి. చెడు తాత్కాలికంగా గెలిచినా అంతిమ విజయం మంచిదేనని నమ్ముతున్నారు కనుకనే ట్రస్టు పెట్టిన అతి తక్కువ కాలంలోనే తెలుగునేలలో విస్తరించడం ఆమె కృషికి తార్కాణం. అంతేకాదు సంస్థ పరంగా సాయం చేసే తీరు ఒక గొప్ప విషయమయితే, వ్యక్తిగతంగా కూడా ఇతరులకు పుస్తక ప్రచురణ, అనారోగ్య పరిస్థితులు మొ,, సమస్యల్లో పెద్దమనసుతో ఆదుకోవడం కూడా ఆమె ఎడమ చేతికి కూడా తెలియని కుడి చేతి రహస్యం నేను పసిగట్టాను. అందుకేనేమో ఆమెయినా, ఆమె సంస్థ యినా ఎల్లప్పుడూ సంతృప్తి సుధలతో వికసిస్తూ ఉండటం పరిచయస్తులకు విదితమే. ఒక స్త్రీ మరొక స్త్రీకి శత్రువు అంటారు. కాని ఇక్కడ రాణి గారి లాంటివారు సమాజ సంక్షేమానికి దోహదపడటం మహిళా సాధికారతకే కాదు జాతి అభ్యున్నతికీ సోపానం. నేను, నా కుటుంబం అని ఆనాడు మన నాయకులు అనుకొని ఉంటే ఈనాడు మనకు స్వేచ్ఛ ఉండేది కాదు. నేను, నా కుటుంబంతో పాటు నా సమాజం అని ఆలోచించడమే విశాల భావం. అది ప్రతి పౌరునికి ఉన్నట్లయితే కష్టనష్టాల ఊసు కూడా ఉండదు. ధనం మూలం జగత్" అన్నట్లు అందరూ డబ్బు కొరకు పడరానిపాట్లు పడటం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది. స్వాతంత్ర్యముకు ముందు భూమి లేని రైతులకు భూమి లభిస్తే పంటలు పండించి, వారు తింటూ నలుగురికి తిండి పెట్టగలరని భావించిన వినోభాబావే భూదానోద్యమం చేసినట్లు, తన గూడెం ప్రజల మనుగడకై పోరాడి తన ప్రాణత్యాగం చేసిన కొమురం భీం వంటి వ్యక్తులు సల్పిన కార్యాలు ఎంతో శక్తివంతమైనవి. ఏ ప్రభుత్వము లోనైనా మంచి చెడులుంటాయి. పౌరుల మనుగడకై కేవలం ప్రభుత్వాలే నడుం బిగిస్తే కోట్లాది జనమున్న ఈ భారతదేశంలో సమస్యలు ఎప్పటికి పరిష్కారం కావాలి?అందుకే స్వచ్ఛందసంస్థలు, పౌర సంఘాలు మొదలైన వారు ముందుకు రావాలి. ఈ క్రమంలోనే మన సీతాస్ ఛారిటబుల్ ట్రస్టు నడుం బిగించడం ప్రశంసనీయం. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన రాణి నేర్చుకున్న పరిసరపాఠాలు ఈరోజు ఆమెను ఒక వ్యక్తిగా గాక శక్తిగా నిలబెట్టాయి. కనుక ఇలాంటి మహిళా శక్తుల నిస్వార్థ సేవలను మనం మనసా వాచా కర్మణా అభినందిస్తూ... వారికి తగిన తోడ్పాటునందిద్దాం.

అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి. సిపిఎం పార్టీ డిమాండ్.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 13):



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అమ్రాబాద్ మండలంలోని కల్మలోని పల్లి గ్రామంలో ఎండిపోయిన పత్తి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ సిఐటియు జిల్లా నాయకులు, జి.పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావం వలన వర్షాలు పడక పత్తి పంటలు ఎండిపోయి పెట్టినటువంటి పెట్టుబడి రాక రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని,ఈ కరువులో ప్రభుత్వము రైతులను ఆదుకొని ఒక్క ఎకరాకు 25వేల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలు బాగా పడితే ఒక్క ఎకరాకు 10 కింటలు వచ్చే పత్తి ప్రస్తుతము రెండు కింటాలు మూడు క్వింటాళ్లు వస్తుందని, కాబట్టి ప్రభుత్వము రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున అమ్రాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ చెన్న కిష్టయ్య, పి.బాలకృష్ణయ్య, ఎన్.పర్వతాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిహెచ్. బాలయ్య,ఏ.మధు, ఎం. పృథ్వి రాజు, దాసరి బాలస్వామి, ఎన్. శంకరయ్య, కే.జనార్ధన్, కే. కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టి.యు.ఎఫ్. రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు!

- సీనియర్ పాత్రికేయుడు కిరణ్ కుమార్‌కు ఘనంగా సన్మానం
- తెలంగాణ ఉద్యమంలో ఆయన సేవలను గుర్తుచేసుకున్న ఉద్యమకారులు
- స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 13:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి.యు.ఎఫ్.) రాష్ట్ర మీడియా కన్వీనర్, సీనియర్ పాత్రికేయుడు దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు కిరణ్ కుమార్ రావును ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, వంటావార్పు వంటి ఆందోళన కార్యక్రమాల్లో ఆయన కీలకంగా పాల్గొన్నారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై వివిధ నిరసన కార్యక్రమాల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలను గుర్తుచేసుకుంటూ, కిరణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీర్తి శ్రీనివాస్, దాసారం శ్రీనివాస్, వెంకటాపురం రవి, సురేష్ ఇడపాక, సింగం రాజు, జగన్ యాదవ్, దయానంద్, నర్రా శ్రీనివాస్ రెడ్డి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ముదిమాణిక్యంలో విషాదం: గుండెపోటుతో యువకుడి అకాల మరణం

- ఇద్దరు పసిపిల్లలను వదిలి అనంతలోకాలకు..
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలఅంటున్న గ్రామస్తులు.



చిగురు మామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 13 :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జెరిపోతుల కుమార్ (34), బతుకుదెరువు నిమిత్తం కరీంనగర్ లో ఎలక్ట్రిషన్ కూలీగా జీవనం సాగిస్తున్న యువకుడు గుండెపోటుతో అకాల మరణం చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ హఠాత్తుగా తీవ్రమైన గుండెనొప్పికి గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే సోమవారం రాత్రి, చికిత్స నిమిత్తం హాస్పిటల్లో చేర్చగా, మంగళవారం 1:30 ఉదయం హాస్పిటల్ డాక్టర్స్, ప్రయత్నం చేసినప్పటికీ, ఆస్పత్రిలో నే ఆయన కన్నుమూశారు. ఎల్లప్పుడూ అందరితో కలుపుగోలుగా ఉండే కుమార్ మరణాన్ని ఆయన స్నేహితులు, గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.దిక్కుతోచని స్థితిలో పసిపిల్లలు:కుమార్ అకాల మరణంతో ఆయన కుటుంబం పూర్తిగా వీధిన పడింది. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. ఒక కుమార్తె (వయసు 4 సంవత్సరాలు), ఒక కుమారుడు (వయసు 2 సంవత్సరాలు) ఉన్నారు. నాన్న అంటే ఏమిటో కూడా తెలియని వయసులోనే తండ్రిని కోల్పోయి ఆ పిల్లలు అనాథలయ్యారు. కుటుంబానికి ఏకైక ఆధారమైన కుమార్ మరణించడంతో, ఆ పసిపిల్లల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. భర్త శవంపై పడి భార్య, పిల్లలు ఏడుస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి:కుటుంబాన్ని సాకే వ్యక్తిని కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సదరు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే ఆ పసిపిల్లల చదువుకు, కుటుంబానికి అన్ని విధాలా తోడ్పాటు అందించాలని గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి. ఏర్పాట్లను సందర్శించిన ఎమ్మెల్యే.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 13):

నేడు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం అమ్రాబాద్ మండలం మనవరాలు గ్రామంలో 220/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం భూమి పూజ శంకుస్థాపన అనంతరం పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న నున్న సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగేలా గుమస్తాల సంఘం సహకరించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్,అక్టోబర్ 13

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు పంటలు విక్రయించేందుకు వచ్చే రైతులకు న్యాయమైన ధర లభించేలా గుమస్తాల సంఘం సహకరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ కోరారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గుమస్తాల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి వంగరి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.అనంతరం సోమిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పంటల సాగు కోసం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకువస్తారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడటంతో పాటు,పంటల తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టీలు పెట్టే సమయంలో మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఖర్చులు రైతులపై మోపకుండా చూడాలన్నారు.రైతుల ప్రయోజనాలను కాపాడటంలో గుమస్తాల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తనవంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఊరటి హంసహాల్ రెడ్డి, కమిటీ సభ్యులు బొల్లు ఎల్లయ్య, సిరుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై శిక్షణ.

అటవీ అగ్ని ప్రమాదాల నివారణ, నియంత్రణపై శిక్షణ కార్యక్రమం.



జన సూర్య శ్రీ అచ్చంపేట (అక్టోబర్ 13)

తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ -- చేఫనారం దూలపల్లి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అకాడమీ కోర్సు డైరెక్టర్ కే. శ్రీనివాసులుహాజరైన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి సీహెచ్. గంగారెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి. రవికాంత్,అమ్రాబాద్ ఎఫ్‌డీవో యశ్ చంద్ర ప్రకాష్ సింఘాల్, అచ్చంపేట ఏసీఎఫ్ చంద్రశేఖర్, పాల్గొని ఏటీఆర్ సర్కిల్ పరిధిలోని అటవీ శాఖ క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చారు.ఫారెస్ట్ రేంజ్, డిప్యూటీ రేంజ్, సెక్షన్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది, యానిమల్ ట్రాకర్ల కు .అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మంటలు వ్యాపించకుండా నియంత్రించే పద్ధతులపై శిక్షణఅగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో అగ్ని నియంత్రణ ప్రాధాన్యతపై వివరణ క్షేత్రస్థాయి సిబ్బంది నైపుణ్యాల పెంపునకు శిక్షణ కార్యక్రమంఅటవీ అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా నివారించడం, నియంత్రించడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



మహబూబ్ నగర్, అక్టోబర్ 13(మీడియా టుడే):-

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది పువ్వు పువ్వు పోగేసి బతుకమ్మకు పూలతో అలంకరించి ఆటపాటలతో దాండియా ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చెరువుకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, . పుష్ప, దుర్గా, మల్లేశ్వరి,. రేణుక,. జ్యోతి, పద్మజ, అరుణ, సుగుణ,. అలవేలు,. యాదమ్మ, బాలమ్మ. ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ రాజేష్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,చెన్నారావుపేట,అక్టోబర్ 13



చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పని చేసిన గంద్రాతి రాజేష్ రెడ్డి బదిలీపై వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన సందర్భంగా వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ మన్యం వీరేందర్ రెడ్డి,దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్, చెన్నారావుపేట ప్రధాన కార్యదర్శి చెలుకల పెళ్లి రాజు,రమేష్, కొయ్యల భాస్కర్,నూనె తిలక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దొంగతనాల కేసును ఛేదించిన మర్కుక్ పోలీసులు ఇద్దరు అరెస్ట్

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్ట్ - విగ్రహం, వెండి కిరీటం స్వాధీనం

మర్కుక్ అక్టోబర్ 13మీడియా టూ డే



మర్కుక్ మండల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న వరుస ఆలయ దొంగతనాల కేసులను మర్కుక్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.పట్టుబడిన నిందితుల వివరాలు:1. నర్సాగల్ల నాగరాజు 31 సంవత్సరాలు, తండ్రి శంకరయ్య, వృత్తి కూలి, నివాసం తునికి ఖల్స, వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా.2. మొగుల్ల మల్లేశం (38 సం), తండ్రి వీరయ్య, వృత్తి కూలి, నివాసం తునికి ఖల్స, వర్గల్ మండలం.నిందితులు అంగీకరించిన నేరాలు:నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాలను అంగీకరించినట్లు గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు తెలిపారు.-తేదీ 03-10-2026న పాములపర్తి గ్రామంలోని ఎల్లమ్మ పోచమ్మ ఆలయాల్లో దొంగతన తేదీ 06-10-2026న గజ్వేల్ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో దొంగతనం- తేదీ 09-10-2026న పాములపర్తి గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో దొంగతనంవిచారణలో నిందితులు గతంలో కూడా పలు ఆలయాలు ఏటీఎంలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది.నిందితుల వద్ద నుండి శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహం, వెండి కిరీటం, రోల్ గోల్డ్ పుస్తెలతాడు, 5 లీటర్ల ఆయిల్ టిన్, దొంగతనానికి ఉపయోగించిన గడ్డపార మరియు స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం టి ఎస్ -08జి ఎం -7447 స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు, మర్కుక్ ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీ లను సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు.

తోటి ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా నిలిచిన టీపీటీఎఫ్.. రూ.30 వేల ఆర్థిక సాయం

గజ్వేల్ అక్టోబర్ 13మీడియా టూ డే



అనారోగ్యంతో మృతి చెందిన ఉపాధ్యాయుడు మోతే వెంకటేష్ కుటుంబానికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) గజ్వేల్ శాఖ ఆర్థిక సహాయం అందజేసింది. గజ్వేల్ మండలం కోమటిబండ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటేష్ 20 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్యతో పాటు ఆరేళ్లలోపు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో టీపీటీఎఫ్ గజ్వేల్ శాఖ ఉపాధ్యాయులు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. బీఆర్ఎస్ నాయకుడు బూరుగుపల్లి ప్రతాపరెడ్డి మరో రూ.5 వేల సహాయం అందించడంతో మొత్తం రూ.30 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.గజ్వేల్‌లోని టీపీటీఎఫ్ జోన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మోతే వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఉపాధ్యాయులు తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫెడరేషన్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా, సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

ఓటు చోరీ ఆరోపణలపై ప్రధాని స్పందించాలి

హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి

చాడ వెంకటరెడ్డిమాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నేత



చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 13:
దేశంలో ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటు చోరీ అంశంపై ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై వస్తున్న విమర్శల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ అంశంపై వివిధ వర్గాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొంటూ, సంబంధిత ఆరోపణలపై సమగ్రంగా స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలిహుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలని చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో హుస్నాబాద్‌కు పాదయాత్రగా వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నిర్ణయం అమలులోకి రాలేదని పేర్కొన్నారు. సంబంధిత మండలాలను కరీంనగర్ జిల్లాలో కలిపే ప్రక్రియను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఈ అంశాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన నిర్ణయం వెలువడలేదని చాడ వెంకటరెడ్డి తెలిపారు.గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలిహుస్నాబాద్ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ప్రజలకు తాగునీరు అందించేందుకు గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గండిపల్లి ప్రాజెక్టు పనులు సుమారు 40 శాతం మాత్రమే పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటనలు చేయడంతో పాటు, అవసరమైన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలిఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌కు విజయం సాధించిన కార్మికులకు చాడ వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సీపీఐ తరఫున వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ప్రజా సమస్యలపై పోరాటంరాష్ట్రంలో ప్రజా పాలన, ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తున్నామని చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఐ త్వరలో కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని వెల్లడించారు.విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య, ఎనగందుల లక్ష్మినారాయణ, పిట్టల ప్రసాద్,అయిలేని మల్లారెడ్డి, పిట్టల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న సీఐ రవికుమార్

ప్రజ్ఞాపూర్ శివ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

గజ్వేల్, అక్టోబర్ 13 మీడియా టుడే:




దుర్గామాత మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ రూరల్ సీఐ రవికుమార్ సూచించారు.మంగళవారం ప్రజ్ఞాపూర్ లో శివ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం శివ శక్తి యూత్ కమిటీ సభ్యులు ఎల్ల శ్రీకాంత్ మాదగారి శివకుమార్ ల ఆధ్వర్యంలో సీఐ రవికుమార్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం సీఐ మాట్లాడుతూభక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు చేయడం మనసుకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని చేకూరుస్తుందన్నారు. మండపాల నిర్వాహకులు పూజలు తీర్థప్రసాదాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాలతో నిమజ్జనం చేయాలని, అధిక సౌండ్ తో కూడిన డీజేలకు అనుమతి లేదని ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చెక్కల రమేష్, అరుణోజు వెంకట్ చారి మర్రి స్వామి, వినయ్, సాయి, హర్షవర్ధన్, బన్నీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్టంలో రైతాంగం అల్లాడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులకు విలాస యాత్రలా?

ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, అక్టోబర్ 13 (మీడియా టుడే)-:
వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణ పరిధిలోని తన నివాసంలో కోదాడ మండల మరియు పట్టణ నాయకులతో ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రుల తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ పంటలు ఎండిపోయి, సాగునీరు, కరెంటు లేక రైతులు అప్పుల పాలై గుండెలు పగిలి రోదిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గాలి మోటార్లలో విలాసవంతంగా తిరుగుతున్నారని మండిపడ్డారు. మోతే మండలంలో కనీసం నీళ్లు లేక, కరెంటు రాక రైతులు బిందెలతో, ట్యాంకర్లతో పంటలను తడుపుకుంటున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ నాయకులు కేవలం శంకుస్థాపనలు, శిలాఫలకాలకే పరిమితమయ్యారని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అన్నంలో పురుగులు వస్తున్నాయని, కనీసం సరైన దుస్తులు, బూట్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కోదాడ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ఱ) పనుల పేరుతో వేసిన రోడ్లను పగలగొట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కోదాడ చెరువు సుందరీకరణ పేరుతో మట్టిని అక్కడే తీసి కట్టలు పోస్తూ, నిధులను కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు దోచుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ పనులను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు దక్కాల్సిన నీటిని పక్క జిల్లాలకు (పాలేరు, ఖమ్మం) తరలిస్తున్నారని, ఈ ప్రాంతానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ రైతాంగం పట్ల ఏమాత్రం మమకారం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. కానీ, కేవలం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ దున్నపోతు లాంటి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పాలంటే, విద్యావంతులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు అందరూ ఏకమై రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

కోదాడ నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి రూ.52.50 కోట్లు మంజూరు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల కృషితో నాలుగు ప్రధాన రహదారులకు నిధులు

రహదారుల విస్తరణ, పటిష్టీకరణకు పరిపాలనా అనుమతులు

ఈ రహదారులను పంచాయతీ రాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

జీవో ఆర్టీ నంబర్ 533 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం





కోదాడ, అక్టోబర్ 13 (మీడియా టుడే)-:
కోదాడ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.52.50 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డిల ప్రత్యేక చొరవ, కృషితో నియోజకవర్గంలోని నాలుగు ప్రధాన రహదారుల విస్తరణ, పటిష్టీకరణ పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.ఈ మేరకు రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంగళవారం జీవో ఆర్టీ నంబర్ 533ను జారీ చేసింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్లాన్ ఎండీఆర్ నిధుల కింద మొత్తం రూ.52.50 కోట్లతో నాలుగు రహదారుల అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మంజూరైన రహదారుల వివరాలుపాత జాతీయ రహదారి--9 నుంచి కొండాపురం వరకు 12.2 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ, పటిష్టీకరణకు రూ.27 కోట్లు, బేతవోలు నుంచి ఆచార్యులగూడెం వరకు 5.6 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి రూ.13.50 కోట్లు మంజూరయ్యాయి.అదేవిధంగా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కిష్టాపురం రోడ్డు వరకు 2 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.4.50 కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి రామలక్ష్మీపురం వరకు 3.1 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి రూ.7.50 కోట్లు మంజూరు చేశారు.ఈ నాలుగు రహదారుల అభివృద్ధి పనులతో ఆయా గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, ప్రజలు వైద్య, ఇతర అవసరాల కోసం ప్రయాణించేందుకు సౌకర్యవంతంగా మారనున్నాయి.నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రభుత్వ స్థాయిలో కృషి చేశారు .మంజూరైన రహదారి పనులకు సంబంధించి తదుపరి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.రూ.52.50 కోట్ల నిధుల మంజూరుపై హర్షంకోదాడ నియోజకవర్గంలోని నాలుగు ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.52.50 కోట్ల నిధులు మంజూరు కావడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఓట్ చోర్ అనే నినాదంతో ఎవరిని అవమానిస్తున్నారు

ప్రశ్నించే హక్కు ఇలాగే ఉంటుందా? -సమాదానం ఎవరు చెప్తారు?

తప్పుడు ఆలోచనలతో ప్రజలను తప్పు దారి పట్టించటమే ప్రజాస్వామ్యమా?

తప్పును ప్రశ్నించటం అంటే ఇదేనా!

ఆలేరు ఆర్సీ, అక్టోబరు13/మీడియా టుడే:
"ఓట్ చోర్" అనే నినాదంతో ఎవరిని అవమానిస్తున్నారు?ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేసే ముందు, మన దేశంలో ఎన్నికలు ఎలా నిర్వహించబడుతున్నాయో తెలుసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలను, రాజకీయ పార్టీల ఏజెంట్ల పాత్రను కూడా గుర్తించాలి. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు ఎవరో ఒకసారి ఆలోచించండి!జిల్లా ఎన్నికల అధికారి:జిల్లా కలెక్టర్.రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్వో), అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు (ఏఆర్వో): ఎన్నికల విధులకు నియమితులైన సంబంధిత అధికారులు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు.సెక్టార్ ఆఫీసర్లు, రూట్ అధికారులు: పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ, ఎన్నికల సామగ్రి తరలింపు, ఇతర ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు.ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపీఓ): సాధారణంగా ఎస్ఏలు, సీనియర్ ఎస్జీటీ ఉపాధ్యాయులు,ఇతర అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు ఈ విధులకు నియమితులవుతారు.ఇతర పోలింగ్ ఆఫీసర్లు (ఓపీఓ): ఎస్జీటీ ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారు.వీళ్లంతా ఎవరు? మన రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులే కదా! వీరిలో చాలామంది ఉపాధ్యాయులే కదా! వాళ్ళంతా ఒకే మతానికి చెందినవారో, ఒకే కులానికి చెందిన వారో, ఒకే పార్టీకి ఓటు వేసేవారో కాదు కదా!! అసలు పోలింగ్ కేంద్రంలో ఏం జరుగుతుంది? 1. మాక్ పోల్ (మాకు పోల్): వాస్తవ పోలింగ్ ప్రారంభానికి ముందు ఈవీఎం సక్రమంగా పనిచేస్తుందో లేదో పరీక్షించడానికి మాక్ పోల్ నిర్వహిస్తారు. అభ్యర్థుల తరఫున నియమితులైన పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియ జరుగుతుంది. మాక్ పోల్ ఫలితాలను పరిశీలించి, వాటిని క్లియర్ చేసిన తర్వాతే వాస్తవ పోలింగ్ ప్రారంభిస్తారు. 2.ఈవీఎంల సీలింగ్:వాస్తవ పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం ఈవీఎంలు, వీవీపీఏటీలను సీల్ చేస్తారు. అందుబాటులో ఉన్న పోలింగ్ ఏజెంట్లు సీల్స్‌పై సంతకాలు చేసే అవకాశం ఉంటుంది. పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఓట్ల వివరాలను ఫారం 17సీ లో నమోదు చేసి, దాని ప్రతులను ఏజెంట్లకు అందిస్తారు. 3.ఈవీఎంల తరలింపు: పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలు,వీవీపీఏటీ లను భద్రతా ఏర్పాట్ల మధ్య రిసెప్షన్ కేంద్రానికి తరలిస్తారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఈ తరలింపు ప్రక్రియను అనుసరించే అవకాశం ఉంటుంది.4. స్ట్రాంగ్ రూమ్ భద్రత: పోలైన ఈవీఎంలను అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరుస్తారు. నిబంధనల ప్రకారం సీలింగ్, భద్రతా ఏర్పాట్లు చేస్తారు. అభ్యర్థుల ప్రతినిధులు స్ట్రాంగ్ రూమ్ భద్రతను పర్యవేక్షించే అవకాశం కూడా ఉంటుంది.5. కౌంటింగ్ రోజు: కౌంటింగ్ రోజున అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు, రిటర్నింగ్ ఆఫీసర్, ఎన్నికల పరిశీలకుడి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను తెరుస్తారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు సీల్స్, ఈవీఎంల వివరాలను పరిశీలిస్తారు. అనంతరం అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది.ఈ విధానాల వివరాలను భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఈవీఎంలపై ఎన్నికల సంఘం వివరణ:ఫ్ట్జూం://ఙఙఙ.వఎఱ.స్త్రశీఙ.ఱఅ/వజఎ-ఖునం/ మరి నా ప్రశ్నలు ఇవే!1. "ఓట్ చోర్" అని నినాదాలు చేస్తున్నప్పుడు, అసలు ఎవరిని ఉద్దేశిస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే కలెక్టర్ నుంచి పోలింగ్ సిబ్బంది వరకు అందరినీ అనుమానిస్తున్నారా? లేక నిర్దిష్టమైన వ్యక్తులు, అధికారులు లేదా ఒక నిర్దిష్ట ప్రక్రియపై ఆరోపణలు చేస్తున్నారా? 2. ఈ ఆరోపణలకు ఆధారాలు ఏమిటి?ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఎవరైనా చెబితే, ఏ నియోజకవర్గంలో, ఏ పోలింగ్ కేంద్రంలో, ఏ విధంగా అక్రమం జరిగిందో స్పష్టమైన వివరాలు, ఆధారాలు చూపించాలి కదా!3. రాజకీయ పార్టీల ఏజెంట్ల పాత్రను ఎలా విస్మరిస్తారు? మాక్ పోల్ నుంచి ఈవీఎంల సీలింగ్ వరకు, స్ట్రాంగ్ రూమ్ భద్రత నుంచి కౌంటింగ్ వరకు నిబంధనల ప్రకారం అభ్యర్థుల ఏజెంట్లకు పరిశీలించే అవకాశాలు ఉంటాయి. మరి ఈ మొత్తం ప్రక్రియలో వారు గుర్తించిన నిర్దిష్టమైన లోపాలు ఉంటే వాటిని ఆధారాలతో బయటపెట్టాలి కదా! 4.ఈవీఎంలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటుందా? భారత ఎన్నికల సంఘం వివరణ ప్రకారం, సాధారణంగా ఉపయోగించే ఈవీఎంలు స్వతంత్రంగా పనిచేసే పరికరాలు; అవి ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయి ఓట్లు స్వీకరించే విధంగా రూపొందించబడలేదు. కాబట్టి ఇంటర్నెట్ ద్వారా ఓట్లను మార్చారని ఆరోపిస్తే, ఆ ఆరోపణకు సాంకేతిక ఆధారాలు ఏమిటో వివరించాలి. అయితే, ఈవీఎంలకు ఇంటర్నెట్ కనెక్షన్ లేదనే ఒక్క కారణంతోనే అన్ని రకాల అక్రమాలకు అవకాశం లేదని తేల్చలేం. ఏదైనా నిర్దిష్టమైన ఆరోపణ ఉంటే దాన్ని సాంకేతిక ఆధారాలతో, సంబంధిత రికార్డులతో పరిశీలించాలి. చివరిగా ఒక్క మాట! ఎన్నికల్లో అక్రమాలు జరిగితే వాటిపై విచారణ జరగాలి. తప్పు చేసిన వారు ఎవరైనా సరే, ఆధారాలతో నిరూపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు. అదే సమయంలో, ఎలాంటి ఆధారాలు లేకుండా మొత్తం ఎన్నికల వ్యవస్థను, ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను, ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందిని అనుమానించడం కూడా సరైన పద్ధతి కాదు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులు కూడా మన సమాజంలో భాగమే. వారు నిర్వహించే విధులపై ఆరోపణలు చేస్తే, ఆ ఆరోపణలకు బాధ్యతాయుతమైన ఆధారాలు ఉండాలి. ప్రశ్నించండి. ఆధారాలు అడగండి. తప్పులు ఉంటే బయటపెట్టండి. కానీ ఆరోపణలు చేసేటప్పుడు నిజానిజాలను నిర్ధారించండి. "ఓట్ చోర్" అని ఎవరినైనా పిలిచే ముందు, అసలు దొంగతనం ఎక్కడ జరిగింది? ఎవరు చేశారు? దానికి ఆధారాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పారదర్శకత ఎంత ముఖ్యమో, బాధ్యతాయుతమైన విమర్శ కూడా అంతే ముఖ్యం!


ఐలమ్మ విగ్రహ ధ్వంసం చేసినవారిని కఠిన చర్య తీసుకోవాలి

- దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.


-మెట్టుకాడి ప్రభాకర్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 13 (మీడియా టుడే ప్రతినిధి):-
మెదక్ జిల్లా కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు.బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బహుజనుల ఆత్మగౌరవంపై దాడి చేయడమేనని అన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిని చెరిపేయడం ఎవరి తరమూ కాదని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు.00

శ్రీ అయోధ్య వాసవీ ట్రస్ట్ కు అండగా ఉంటాం అయోధ్య ఎమ్మెల్యే వేద్ ప్రకాష్ గుప్త



హైదరాబాద్ : అయోధ్య పర్యటనలో భాగంగా ఈరోజు అయోధ్య ఎమ్మెల్యే , ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ శాసనమండలి పక్ష విప్ శ్రీ వేద్ ప్రకాష్ గుప్త గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అయోధ్య వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె, గౌరవ అధ్యక్షులు జక్కా నాగభూషణం గారు, ఐ ఆర్ ఎస్ రిటైర్డ్ నాలం పూర్ణచంద్రావు గారు. ఈ సందర్భంగా అయోధ్య ఎమ్మెల్యే వేద్ ప్రకాష్ గుప్త మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అయోధ్యలో నిత్యాన్న సత్రం నడుపుతున్న ట్రస్ట్ చైర్మన్ హరినాథ్ గుప్త ను అభినందించారు. శ్రీ అయోధ్య వాసవీ ట్రస్ట్ కు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఏ అవసరమున్నా తనను కలవాలనీ, పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



అయోధ్య పర్యటనలో భాగంగా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీ శ్రీ మహంత్ నృత్య గోపాల్ దాస్ మహారాజ్ గారిని కలిసిన శ్రీ అయోధ్య వాసవి ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె బృందం

కాంగ్రెస్‌లో అంతర్గత కల్లోలం!

నిజామాబాద్‌లో పదవుల పంచాయితీ.. ఆధిపత్య పోరు

రూరల్‌లో త్రిముఖ సమరం.. డీసీసీబీ పీఠంపై అగ్రనేతల గురి

అర్బన్‌లోనూ గ్రూపుల గోల.. అయోమయంలో శ్రేణులు

(బైస సంగీత ,సీనియర్ జర్నలిస్ట్)



నిజామాబాదు అక్టోబర్ 13 (మీడియా టుడే ప్రతినిధి):
అధికార కాంగ్రెస్‌లో నిజామాబాద్ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పార్టీ పదవుల పంపకం, నామినేటెడ్ పోస్టుల కేటాయింపు, నియోజకవర్గాలపై పట్టు సాధించే ప్రయత్నాలు నేతల మధ్య విభేదాలకు కారణమవుతున్నాయనే చర్చ సాగుతోంది. నిజామాబాద్ రూరల్‌లో ముగ్గురు నేతల మధ్య ఆధిపత్య పోరు, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ పదవిపై పోటీ, అర్బన్‌లో గ్రూపుల రాజకీయాలు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి.

రూరల్‌లో త్రిముఖ పోరు

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు మానాల నాగేశ్‌రెడ్డి మధ్య రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యవహారాల్లో తన ప్రమేయం లేకుండా ఇతర నేతలు జోక్యం చేసుకుంటున్నారనే అసంతృప్తి ఎమ్మెల్యే వర్గంలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు నాగేశ్‌రెడ్డి రూరల్‌లో పర్యటనలు పెంచడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. భవిష్యత్తు రాజకీయ అవకాశాల కోసమే ఈ ప్రయత్నాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఆకుల లలితకు సంబంధించిన పార్టీ బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకోవడం కూడా అంతర్గత రాజకీయ చర్చకు కారణమైంది. ఈ పరిణామాలు రూరల్ కాంగ్రెస్‌లో వర్గాల మధ్య దూరాన్ని పెంచుతున్నాయనే ప్రచారం జరుగుతోంది.డీసీసీబీ పీఠంపై పోటీఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ పదవి కాంగ్రెస్ నేతల మధ్య మరో కీలక పోటీకి కేంద్రంగా మారింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తనకు సన్నిహితుడైన పూరన్‌రెడ్డికి ఈ పదవి దక్కేలా ప్రయత్నిస్తున్నారనే ప్రచారం ఉంది. మరోవైపు ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి తన బంధువు, డీసీసీబీ వైస్ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డికి చైర్మన్ పదవి దక్కేలా ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఈ పదవిపై అగ్రనేతల ఆసక్తి నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. పదవి ఎవరికి దక్కుతుందన్న అంశం జిల్లా కాంగ్రెస్‌లో భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపైనా ప్రభావం చూపవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి.అర్బన్‌లోనూ వర్గ విభేదాలు?నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోనూ నేతల మధ్య సమన్వయంపై చర్చ జరుగుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పి. సుదర్శన్‌రెడ్డిల మధ్య రాజకీయంగా వేర్వేరు సమీకరణాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. ఇటీవల షబ్బీర్ అలీ నిజామాబాద్‌లో ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయడం ఈ చర్చకు మరింత ఊతమిచ్చింది.క్యాడర్‌లో అయోమయంఅధికారంలోకి వచ్చిన తర్వాత కీలక పదవులు, నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెరగడంతో కాంగ్రెస్‌లో పోటీ తీవ్రతరమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నేతల మధ్య సమన్వయం కుదరకపోతే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉందని శ్రేణులు భావిస్తున్నాయి. అంతర్గత విభేదాలను అధిష్ఠానం ఎలా చక్కదిద్దుతుంది? కీలక పదవుల పంపకంలో ఎలాంటి సమతూకం పాటిస్తుంది? అన్నది ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.